ఓం గణేశాయ నమః

ఐతరేయోపనిషత్

: ప్రార్ధన :

ఓమ్. వాఙ్మే మనసి ప్రతిష్ఠితా మనో మే వాచి ప్రతిష్ఠతమావిరావీర్మ ఏధి వేదస్య మ అణీస్థశ్రుతం మే మా ప్రహాసీరనేనాధీతేనాహోరాత్రాన్ సందధామ్యృతం వదిష్యామి సత్యం వదిష్యామి తన్మామవతు తద్వక్తారమవతు. అవతు మామవతు వక్తారమ్. అవతు వక్తారమ్.

.. ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ..

ఓం. నా వాక్కు మనసునందు ప్రతిష్ఠితమై యున్నది. నా మనసు వాక్కునందు ప్రతిష్ఠితమై యున్నది. ఓ చైతన్య ప్రకాశమా! నాయందు ప్రకాశించు. వేదజ్ఞానమును నాకందించుటకు (నా వాక్కు మరియు మనస్సు) సమర్థములగుగాక. నాచే శ్రవణం చేయబడినదంతా నన్ను వీడకుండుగాక. నా ఈ అధ్యయనంతో రాత్రింబవళ్ళు ఏకమైపోవుగాక. యదార్ధత్వాన్నే పలుకుదునుగాక. సత్యమునే పలుకుదునుగాక. అది (ఆ పరబ్రహ్మము) నన్ను కాపాడుగాక. బోధకుడిని (ఆచార్యుడిని) కాపాడుగాక. నన్ను కాపాడుగాక, ఆచార్యుడిని కాపాడుగాక, ఆచార్యుడిని కాపాడుగాక.

ఆధ్యాత్మిక, ఆధి భౌతిక, ఆధి దైవిక తాపములు ఉపశమించుగాక.

ఐతరేయోపనిషత్

ప్రథమః అధ్యాయః

ప్రథమః ఖండః

శంకరుల ఉపక్రమ భాష్యం

పరిసమాప్తం కర్మ సహాపరబ్రహ్మవిషయవిజ్ఞానేన . సైషా కర్మణో జ్ఞానసహితస్య పరా గతిరుక్థవిజ్ఞానద్వారేణోపసంహృతా . ఏతత్సత్యం బ్రహ్మ ప్రాణాఖ్యం . ఏష ఏకో దేవః . ఏతస్యైవ ప్రాణస్య సర్వే దేవా విభూతయః . ఏతస్య ప్రాణస్యాత్మభావం గచ్ఛన్ దేవతా అప్యేతి ఇత్యుక్తం . సోఽయం దేవతాప్యయలక్షణః పరః పురుషార్థః . ఏష మోక్షః . స చాయం యథోక్తేన జ్ఞానకర్మసముచ్చయేన సాధనేన ప్రాప్తవ్యో నాతః పరమస్తీత్యేకే ప్రతిపన్నాః . తాన్నిరాచికీర్షురుత్తరం కేవలాత్మజ్ఞానవిధానార్థం 'ఆత్మా వా ఇదం' ఇత్యాద్యాహ . కథం పునరకర్మసంబంధికేవలాత్మవిజ్ఞానవిధానార్థ ఉత్తరో గ్రంథ ఇతి గమ్యతే ? అన్యార్థానవగమాత్ . తథా చ పూర్వోక్తానాం దేవతానామగ్న్యాదీనాం సంసారిత్వం దర్శయిష్యత్యశనాయాదిదోషవత్త్వేన 'తమశనాయాపిపాసాభ్యామన్వవార్జత్' (ఐ. ఉ. 1 . 2 . 1) ఇత్యాదినా . అశనాయాదిమత్సర్వం సంసార ఏవ పరస్య తు బ్రహ్మణోఽశనాయాద్యత్యయశ్రుతేః . భవత్వేవం కేవలాత్మజ్ఞానం మోక్షసాధనం , న త్వత్రాకర్మ్యేవాధిక్రియతే ; విశేషాశ్రవణాత్ . అకర్మిణ ఆశ్రమ్యంతరస్యేహాశ్రవణాత్ . కర్మ చ బృహతీసహస్రలక్షణం ప్రస్తుత్య అనంతరమేవాత్మజ్ఞానం ప్రారభ్యతే . తస్మాత్కర్మ్యేవాధిక్రియతే . న చ కర్మాసంబంధ్యాత్మవిజ్ఞానం , పూర్వవదంతే ఉపసంహారాత్ . యథా కర్మసంబంధినః పురుషస్య సూర్యాత్మనః స్థావరజంగమాదిసర్వప్రాణ్యాత్మత్వముక్తం బ్రాహ్మణేన మంత్రేణ చ 'సూర్య ఆత్మా' (ఋ. సం. 1 . 115 . 1) ఇత్యాదినా, తథైవ 'ఏష బ్రహ్మైష ఇంద్రః' (బృ. ఉ. 3 . 1 . 3) ఇత్యాద్యుపక్రమ్య సర్వప్రాణ్యాత్మత్వం . 'యచ్చ స్థావరం , సర్వం తత్ప్రజ్ఞానేత్రం' (బృ. ఉ. 3 . 1 . 3) ఇత్యుపసంహరిష్యతి . తథా చ సంహితోపనిషత్ — 'ఏతం హ్యేవ బహ్వృచా మహత్యుక్థే మీమాంసంతే' (ఐ. ఆ. 3 . 2 . 3 . 12) ఇత్యాదినా కర్మసంబంధిత్వముక్త్వా 'సర్వేషు భూతేష్వేతమేవ బ్రహ్మేత్యాచక్షతే' ఇత్యుపసంహరతి . తథా తస్యైవ 'యోఽయమశరీరః ప్రజ్ఞాత్మా' ఇత్యుక్తస్య 'యశ్చాసావాదిత్య ఏకమేవ తదితి విద్యాత్' ఇత్యేకత్వముక్తం . ఇహాపి 'కోఽయమాత్మా' (ఐ. ఉ. 3 . 1 . 1) ఇత్యుపక్రమ్య ప్రజ్ఞాత్మత్వమేవ 'ప్రజ్ఞానం బ్రహ్మ' (ఐ. ఉ. 3 . 1 . 3) ఇతి దర్శయిష్యతి . తస్మాన్నాకర్మసంబంధ్యాత్మజ్ఞానం . పునరుక్త్యానర్థక్యమితి చేత్ — 'ప్రాణో వా అహమస్మ్యృషే' ఇత్యాదిబ్రాహ్మణేన 'సూర్య ఆత్మా' ఇతి చ మంత్రేణ నిర్ధారితస్యాత్మనః 'ఆత్మా వా ఇదం' ఇత్యాదిబ్రాహ్మణేన 'కోఽయమాత్మా' (ఐ. ఉ. 3 . 1 . 1) ఇతి ప్రశ్నపూర్వకం పునర్నిర్ధారణం పునరుక్తమనర్థకమితి చేత్ , న ; తస్యైవ ధర్మాంతరవిశేషనిర్ధారణార్థత్వాన్న పునరుక్తతాదోషః . కథం ? తస్యైవ కర్మసంబంధినో జగత్సృష్టిస్థితిసంహారాది ధర్మవిశేషనిర్ధారణార్థత్వాత్ కేవలోపాస్త్యర్థత్వాద్వా ; అథవా, ఆత్మేత్యాదిః పరో గ్రంథసందర్భః ఆత్మనః కర్మిణః కర్మణోఽన్యత్రోపాసనాప్రాప్తౌ కర్మప్రస్తావేఽవిహితత్వాద్వా కేవలోఽప్యాత్మోపాస్య ఇత్యేవమర్థః . భేదాభేదోపాస్యత్వాచ్చ 'ఏక ఏవాత్మా' కర్మవిషయే భేదదృష్టిభాక్ . స ఏవాకర్మకాలే అభేదేనాప్యుపాస్య ఇత్యేవమపునరుక్తతా ..

'విద్యాం చావిద్యాం చ యస్తద్వేదోభయం సహ . అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయామృతమశ్నుతే' (ఈ. ఉ. 11) ఇతి 'కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతం సమాః' (ఈ. ఉ. 2) ఇతి చ వాజినాం . న చ వర్షశతాత్పరమాయుర్మర్త్యానాం , యేన కర్మపరిత్యాగేన ఆత్మానముపాసీత . దర్శితం చ 'తావంతి పురుషాయుషోఽహ్నాం సహస్రాణి భవంతి' ఇతి . వర్షశతం చాయుః కర్మణైవ వ్యాప్తం . దర్శితశ్చ మంత్రః 'కుర్వన్నేవేహ కర్మాణి' ఇత్యాదిః ; తథా 'యావజ్జీవమగ్నిహోత్రం జుహోతి' 'యావజ్జీవం

దర్శపూర్ణమాసాభ్యాం యజేత' ఇత్యాద్యాశ్చ ; 'తం యజ్ఞపాత్రైర్దహంతి' ఇతి చ . ఋణత్రయశ్రుతేశ్చ . తత్ర హి పారివ్రాజ్యాదిశాస్త్రం 'వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి' (బృ. ఉ. 3 . 5 . 1)(బృ. ఉ. 4 . 4 . 22) ఇత్యాత్మజ్ఞానస్తుతి - పరోఽర్థవాదోఽనధికృతార్థో వా . న, పరమార్థాత్మవిజ్ఞానే ఫలాదర్శనే క్రియానుపపత్తేః — యదుక్తం కర్మిణ ఏవ చాత్మజ్ఞానం కర్మసంబంధి చేత్యాది, తన్న ; పరం హ్యాప్తకామం సర్వసంసారదోషవర్జితం బ్రహ్మాహమస్మీత్యాత్మత్వేన విజ్ఞానే, కృతేన కర్తవ్యేన వా ప్రయోజనమాత్మనోఽపశ్యతః ఫలాదర్శనే క్రియా నోపపద్యతే . ఫలాదర్శనేఽపి నియుక్తత్వాత్కరోతీతి చేత్ , న ; నియోగావిషయాత్మదర్శనాత్ . ఇష్టయోగమనిష్టవియోగం వాత్మనః ప్రయోజనం పశ్యంస్తదుపాయార్థీ యో భవతి, స నియోగస్య విషయో దృష్టో లోకే, న తు తద్విపరీతనియోగావిషయబ్రహ్మాత్మత్వదర్శీ . బ్రహ్మాత్మత్వదర్శ్యపి సంశ్చేన్నియుజ్యేత, నియోగావిషయోఽపి సన్న కశ్చిన్న నియుక్త ఇతి సర్వం కర్మ సర్వేణ సర్వదా కర్తవ్యం ప్రాప్నోతి . తచ్చానిష్టం . న చ స నియోక్తుం శక్యతే కేనచిత్ . ఆమ్నాయస్యాపి తత్ప్రభవత్వాత్ . న హి స్వవిజ్ఞానోత్థేన వచసా స్వయం నియుజ్యతే . నాపి బహువిత్స్వామీ అవివేకినా భృత్యేన . ఆమ్నాయస్య నిత్యత్వే సతి స్వాతంత్ర్యాత్సర్వాన్ప్రతి నియోక్తృత్వసామర్థ్యమితి చేత్ , న ; ఉక్తదోషాత్ . తథాపి సర్వేణ సర్వదా సర్వమవిశిష్టం కర్మ కర్తవ్యమిత్యుక్తో దోషోఽప్యపరిహార్య ఏవ . తదపి శాస్త్రేణైవ విధీయత ఇతి చేత్ — యథా కర్మకర్తవ్యతా శాస్త్రేణ కృతా, తథా తదప్యాత్మజ్ఞానం తస్యైవ కర్మిణః శాస్త్రేణ విధీయత ఇతి చేత్ , న ; విరుద్ధార్థబోధకత్వానుపపత్తేః . న హ్యేకస్మిన్కృతాకృతసంబంధిత్వం తద్విపరీతత్వం చ బోధయితుం శక్యం . శీతోష్ణత్వమివాగ్నేః . న చేష్టయోగచికీర్షా ఆత్మనోఽనిష్టవియోగచికీర్షా చ శాస్త్రకృతా, సర్వప్రాణినాం తద్దర్శనాత్ . శాస్త్రకృతం చేత్ , తదుభయం గోపాలాదీనాం న దృశ్యేత, అశాస్త్రజ్ఞత్వాత్తేషాం . యద్ధి స్వతోఽప్రాప్తం , తచ్ఛాస్త్రేణ బోధయితవ్యం . తచ్చేత్కృతకర్తవ్యతావిరోధ్యాత్మజ్ఞానం శాస్త్రేణ కృతం , కథం తద్విరుద్ధాం కర్తవ్యతాం పునరుత్పాదయేత్ శీతతామివాగ్నౌ, తమ ఇవ చ భానౌ ? న బోధయత్యేవేతి చేత్ , న ; 'స మ ఆత్మేతి విద్యాత్' (కౌ. ఉ. 3 . 9) 'ప్రజ్ఞానం బ్రహ్మ' (ఐ. ఉ. 3 . 1 . 3) ఇతి చోపసంహారాత్ . 'తదాత్మానమేవావేత్' (బృ. ఉ. 1 . 4 . 9) 'తత్త్వమసి' (ఛా. ఉ. 6 . 8 . 7) ఇత్యేవమాదివాక్యానాం తత్పరత్వాత్ . ఉత్పన్నస్య చ బ్రహ్మాత్మవిజ్ఞానస్యాబాధ్యమానత్వాన్నానుత్పన్నం భ్రాంతం వా ఇతి శక్యం వక్తుం . త్యాగేఽపి ప్రయోజనాభావస్య తుల్యత్వమితి చేత్ 'నాకృతేనేహ కశ్చన' (భ. గీ. 3 . 18) ఇతి స్మృతేః — య ఆహుర్వ్యుదిత్వా బ్రహ్మ వ్యుత్థానమేవ కుర్యాదితి, తేషామప్యేష సమానో దోషః ప్రయోజనాభావ ఇతి చేత్ , న ; అక్రియామాత్రత్వాద్వ్యుత్థానస్య . అవిద్యానిమిత్తో హి ప్రయోజనస్య భావః, న వస్తుధర్మః, సర్వప్రాణినాం తద్దర్శనాత్ , ప్రయోజనతృష్ణయా చ ప్రేర్యమాణస్య వాఙ్మనఃకాయైః ప్రవృత్తిదర్శనాత్ , 'సోఽకామయత జాయా మే స్యాత్' (బృ. ఉ. 1 . 4 . 17) ఇత్యాదినా పుత్రవిత్తాది పాంక్తలక్షణం కామ్యమేవేతి 'ఉభే హ్యేతే సాధ్యసాధనలక్షణే ఏషణే ఏవ' (బృ. ఉ. 3 . 5 . 1) ఇతి వాజసనేయిబ్రాహ్మణేఽవధారణాత్ . అవిద్యాకామదోషనిమిత్తాయా వాఙ్మనఃకాయప్రవృత్తేః పాంక్తలక్షణాయా విదుషోఽవిద్యాదిదోషాభావాదనుపపత్తేః క్రియాభావమాత్రం వ్యుత్థానం , న తు యాగాదివదనుష్ఠేయరూపం భావాత్మకం . తచ్చ విద్యావత్పురుషధర్మ ఇతి న ప్రయోజనమన్వేష్టవ్యం . న హి తమసి ప్రవృత్తస్య ఉదిత ఆలోకే యద్గర్తపంకకంటకాద్యపతనం , తత్కింప్రయోజనమితి ప్రశ్నార్హం . వ్యుత్థానం తర్హ్యర్థప్రాప్తత్వాన్న చోదనార్థ ఇతి . గార్హస్థ్యే చేత్పరం బ్రహ్మవిజ్ఞానం జాతం , తత్రైవాస్త్వకుర్వత ఆసనం న తతోఽన్యత్ర గమనమితి చేత్ , న ; కామప్రయుక్తత్వాద్గార్హస్థ్యస్య . 'ఏతావాన్వై కామః' (బృ. ఉ. 1 . 4 . 17) 'ఉభే హ్యేతే ఏషణే ఏవ' (బృ. ఉ. 3 . 5 . 1)(బృ. ఉ. 4 . 4 . 22) ఇత్యవధారణాత్ కామనిమిత్తపుత్రవిత్తాదిసంబంధనియమాభావమాత్రం ; న హి తతోఽన్యత్ర గమనం వ్యుత్థానముచ్యతే . అతో న గార్హస్థ్య ఏవాకుర్వత ఆసనముత్పన్నవిద్యస్య . ఏతేన గురుశుశ్రూషాతపసోరప్యప్రతిపత్తిర్విదుషః సిద్ధా . అత్ర కేచిద్గృహస్థా భిక్షాటనాదిభయాత్పరిభవాచ్చ త్రస్యమానాః సూక్ష్మదృష్టితాం దర్శయంత ఉత్తరమాహుః . భిక్షోరపి భిక్షాటనాదినియమదర్శనాద్దేహధారణమాత్రార్థినో గృహస్థస్యాపి సాధ్యసాధనైషణోభయవినిర్ముక్తస్య దేహమాత్రధారణార్థమశనాచ్ఛాదన మాత్రముపజీవతో గృహ ఏవాస్త్వాసనమితి ; న, స్వగృహవిశేషపరిగ్రహనియమస్య

కామప్రయుక్తత్వాదిత్యుక్తోత్తరమేతత్ . స్వగృహవిశేషపరిగ్రహాభావే చ శరీరధారణమాత్ర ప్రయుక్తాశనాచ్ఛాదనార్థినః స్వపరిగ్రహవిశేషభావేఽర్థాద్భిక్షుకత్వమేవ . శరీరధారణార్థాయాం భిక్షాటనాదిప్రవృత్తౌ యథా నియమో భిక్షోః శౌచాదౌ చ, తథా గృహిణోఽపి విదుషోఽకామినోఽస్తు నిత్యకర్మసు నియమేన ప్రవృత్తిర్యావజ్జీవాదిశ్రుతినియుక్తత్వాత్ప్రత్యవాయపరిహారాయేతి . ఏతన్నియోగావిషయత్వేన విదుషః ప్రత్యుక్తమశక్యనియోజ్యత్వాచ్చేతి . యావజ్జీవాదినిత్యచోదనానర్థక్యమితి చేత్ , న ; అవిద్వద్విషయత్వేనార్థవత్త్వాత్ . యత్తు భిక్షోః శరీరధారణమాత్రప్రవృత్తస్య ప్రవృత్తేర్నియతత్వం , తత్ప్రవృత్తేర్న ప్రయోజకం . ఆచమనప్రవృత్తస్య పిపాసాపగమవన్నాన్య ప్రయోజనార్థత్వమవగమ్యతే . న చాగ్నిహోత్రాదీనాం తద్వదర్థప్రాప్తప్రవృత్తినియతత్వోపపత్తిః . అర్థప్రాప్తప్రవృత్తినియమోఽపి ప్రయోజనాభావేఽనుపపన్న ఏవేతి చేత్ , న ; తన్నియమస్య పూర్వప్రవృత్తిసిద్ధత్వాత్తదతిక్రమే యత్నగౌరవాదర్థప్రాప్తస్య వ్యుత్థానస్య పునర్వచనాద్విదుషో ముముక్షోః కర్తవ్యత్వోపపత్తిః . అవిదుషాపి ముముక్షుణా పారివ్రాజ్యం కర్తవ్యమేవ ; తథా చ 'శాంతో దాంతః' (బృ. ఉ. 4 . 4 . 23) ఇత్యాదివచనం ప్రమాణం . శమదమాదీనాం చాత్మదర్శనసాధనానామన్యాశ్రమేష్వనుపపత్తేః . 'అత్యాశ్రమిభ్యః పరమం పవిత్రం ప్రోవాచ సమ్యగృషిసంఘజుష్టం' (శ్వే. ఉ. 6 . 21) ఇతి చ శ్వేతాశ్వతరే విజ్ఞాయతే . 'న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానశుః' (కైవల్య 2) ఇతి చ కైవల్యశ్రుతిః . 'జ్ఞాత్వా నైష్కర్మ్యమాచరేత్' ఇతి చ స్మృతేః . 'బ్రహ్మాశ్రమపదే వసేత్' ఇతి చ బ్రహ్మచర్యాదివిద్యాసాధనానాం చ సాకల్యేనాత్యాశ్రమిషూపపత్తేర్గార్హస్థ్యే ఽసంభవాత్ . న చ అసంపన్నం సాధనం కస్యచిదర్థస్య సాధనాయాలం . యద్విజ్ఞానోపయోగీని చ గార్హస్థ్యాశ్రమకర్మాణి, తేషాం పరమఫలముపసంహృతం దేవతాప్యయలక్షణం సంసారవిషయమేవ . యది కర్మిణ ఏవ పరమాత్మవిజ్ఞానమభవిష్యత్ , సంసారవిషయస్యైవ ఫలస్యోపసంహారో నోపాపత్స్యత . అంగఫలం తదితి చేత్ ; న, తద్విరోధ్యాత్మవస్తువిషయత్వాదాత్మవిద్యాయాః . నిరాకృతసర్వనామరూపకర్మపరమార్థాత్మవస్తువిషయమాత్మజ్ఞానమమృతత్వసాధనం . గుణఫలసంబంధే హి నిరాకృతసర్వవిశేషాత్మ వస్తువిషయత్వం జ్ఞానస్య న ప్రాప్నోతి ; తచ్చానిష్టం , 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్' (బృ. ఉ. 2 . 4 . 14) ఇత్యధికృత్య క్రియాకారకఫలాదిసర్వవ్యవహారనిరాకరణాద్విదుషః ; తద్విపరీతస్యావిదుషః 'యత్ర హి ద్వైతమివ భవతి' (బృ. ఉ. 2 . 4 . 14) ఇత్యుక్త్వా క్రియాకారకఫలరూపస్య సంసారస్య దర్శితత్వాచ్చ వాజసనేయిబ్రాహ్మణే . తథేహాపి దేవతాప్యయం సంసారవిషయం యత్ఫలమశనాయాదిమద్వస్త్వాత్మకం తదుపసంహృత్య కేవలం సర్వాత్మకవస్తువిషయం జ్ఞానమమృతత్వాయ వక్ష్యామీతి ప్రవర్తతే . ఋణప్రతిబంధశ్చావిదుష ఏవ మనుష్యపితృదేవలోకప్రాప్తిం ప్రతి, న విదుషః ; 'సోఽయం మనుష్యలోకః పుత్రేణైవ' (బృ. ఉ. 1 . 5 . 16) ఇత్యాదిలోకత్రయసాధననియమశ్రుతేః . విదుషశ్చ ఋణప్రతిబంధాభావో దర్శిత ఆత్మలోకార్థినః 'కిం ప్రజయా కరిష్యామః' (బృ. ఉ. 4 . 4 . 22) ఇత్యాదినా . తథా 'ఏతద్ధ స్మ వై తద్విద్వాంస ఆహుఋషయః కావషేయాః' ఇత్యాది 'ఏతద్ధ స్మ వై తత్పూర్వే విద్వాంసోఽగ్నిహోత్రం న జుహవాంచక్రుః' (కౌ. ఉ. 2 . 5) ఇతి చ కౌషీతకినాం . అవిదుషస్తర్హి ఋణానపాకరణే పారివ్రాజ్యానుపపత్తిరితి చేత్ ; న, ప్రాగ్గార్హస్థ్యప్రతిపత్తేర్ఋణిత్వాసంభవాదధికారానారూఢోఽపి ఋణీ చేత్స్యాత్ , సర్వస్య ఋణిత్వమిత్యనిష్టం ప్రసజ్యేత . ప్రతిపన్నగార్హస్థ్యస్యాపి 'గృహాద్వనీ భూత్వా ప్రవ్రజేద్యది వేతరథా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేద్గృహాద్వా వనాద్వా' (జా. ఉ. 4) ఇత్యాత్మదర్శనసాధనోపాయత్వేనేష్యత ఏవ పారివ్రాజ్యం . యావజ్జీవాదిశ్రుతీనామవిద్వదముముక్షువిషయే కృతార్థతా . ఛాందోగ్యే చ కేషాంచిద్ద్వాదశరాత్రమగ్నిహోత్రం హుత్వా తత ఊర్ధ్వం పరిత్యాగః శ్రూయతే . యత్త్వనధికృతానాం పారివ్రాజ్యమితి, తన్న ; తేషాం పృథగేవ 'ఉత్సన్నాగ్నిరనగ్నికో వా' ఇత్యాదిశ్రవణాత్ ; సర్వస్మృతిషు చ అవిశేషేణ ఆశ్రమవికల్పః ప్రసిద్ధః, సముచ్చయశ్చ . యత్తు విదుషోఽర్థప్రాప్తం వ్యుత్థానమిత్యశాస్త్రార్థత్వే, గృహే వనే వా తిష్ఠతో న విశేష ఇతి, తదసత్ . వ్యుత్థానస్యైవార్థప్రాప్తత్వాన్నాన్యత్రావస్థానం స్యాత్ . అన్యత్రావస్థానస్య కామకర్మప్రయుక్తత్వం హ్యవోచామ ; తదభావమాత్రం వ్యుత్థానమితి చ . యథాకామిత్వం తు విదుషోఽత్యంతమప్రాప్తం , అత్యంతమూఢవిషయత్వేనావగమాత్ . తథా శాస్త్రచోదితమపి కర్మాత్మవిదోఽప్రాప్తం గురుభారతయావగమ్యతే ; కిముత

అత్యంతావివేకనిమిత్తం యథాకామిత్వం ? న హ్యున్మాదతిమిరదృష్ట్యుపలబ్ధం వస్తు తదపగమేఽపి తథైవ స్యాత్ , ఉన్మాదతిమిరదృష్టినిమిత్తత్వాదేవ తస్య . తస్మాదాత్మవిదో వ్యుత్థానవ్యతిరేకేణ న యథాకామిత్వం , న చాన్యత్కర్తవ్యమిత్యేతత్సిద్ధం . యత్తు 'విద్యాం చావిద్యాం చ యస్తద్వేదోభయం సహ' (ఈ. ఉ. 11) ఇతి న విద్యావతో విద్యయా సహావిద్యాపి వర్తత ఇత్యయమర్థః ; కస్తర్హి ? ఏకస్మిన్పురుషే ఏతే న సహ సంబధ్యేయాతామిత్యర్థః ; యథా శుక్తికాయాం రజతశుక్తికాజ్ఞానే ఏకస్య పురుషస్య . 'దూరమేతే విపరీతే విషూచీ అవిద్యా యా చ విద్యేతి జ్ఞాతా' (క. ఉ. 1 . 2 . 4) ఇతి హి కాఠకే . తస్మాన్న విద్యాయాం సత్యామవిద్యాయాః సంభవోఽస్తి . 'తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ' (తై. ఉ. 3 . 2 . 2) ఇత్యాదిశ్రుతేః . తపఆది విద్యోత్పత్తిసాధనం గురూపాసనాది చ కర్మ అవిద్యాత్మకత్వాదవిద్యోచ్యతే . తేన విద్యాముత్పాద్య మృత్యుం కామమతితరతి . తతో నిష్కామస్త్యక్తైషణో బ్రహ్మవిద్యయా అమృతత్వమశ్నుత ఇత్యేతమర్థం దర్శయన్నాహ — 'అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయామృతమశ్నుతే' (ఈ. ఉ. 11) ఇతి . యత్తు పురుషాయుః సర్వం కర్మణైవ వ్యాప్తం , 'కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతం సమాః' (ఈ. ఉ. 2) ఇతి, తదవిద్వద్విషయత్వేన పరిహృతం , ఇతరథా అసంభవాత్ . యత్తు వక్ష్యమాణమపి పూర్వోక్తతుల్యత్వాత్కర్మణా అవిరుద్ధమాత్మజ్ఞానమితి, తత్సవిశేషనిర్విశేషాత్మవిషయతయా ప్రత్యుక్తం ; ఉత్తరత్ర వ్యాఖ్యానే చ దర్శయిష్యామః . అతః కేవలనిష్క్రియబ్రహ్మాత్మైకత్వ విద్యాప్రదర్శనార్థముత్తరో గ్రంథ ఆరభ్యతే ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఇంతకు ముందు (అంటే ఈ ఐతరేయోపనిషత్తు ప్రారంభం కావడానికి ముందు ఐతరేయ అరణ్యకంలో) కర్మలతో పాటుగా అపరబ్రహ్మ గురించిన (అంటే హిరణ్యగర్భుని గురించిన) విజ్ఞానాన్ని (అంటే ఉపాసనను గురించిన విద్యను) బోధించడాన్ని పూర్తిచేశారు. ఈ ఉపాసనతో కూడిన కర్మల ద్వారా కలిగే అత్యున్నత ఫలితమైన 'ఉక్థ'ను గురించిన విచారణతో ముగించారు. {ఈ ఐతరేయోపనిషత్తు ఐతరేయ బ్రాహ్మణంలోని రెండవ అరణ్యకంలోని 4వ, 5వ మరియు 6వ అధ్యాయాలలోనిది. ఈ ఉపనిషత్తు కేవలం ఆత్మజ్ఞానానికి సంబంధించినది. దీనికి ముందలి అధ్యాయాలలో ఉపాసనతో కూడిన కర్మల గురించి ప్రస్తావించారు. ఇక, ఉక్థ అంటే ప్రాణం. అంటే జ్ఞానశక్తి-క్రియాశక్తుల సమ్మేళనమైన హిరణ్యగర్భతత్త్వం. దానిని ధ్యానించడం అంటే 'నేను ఆ ఉక్థను లేదా ప్రాణాన్ని' అని విచారణ చేయుటయే. అటువంటి ఏకాగ్రతతో కూడిన విచారణ, ఆ ప్రాణంతో ఐక్యత్వాన్ని కలిగిస్తుంది. – స్వామి గంభీరానంద}. 'ఈ సత్యమే, ప్రాణం అని అనబడే బ్రహ్మ' ['ఏతత్సత్యం బ్రహ్మ ప్రాణాఖ్యం' (ఐ.అ. 2-1-4)] . 'ఇది ఒక్కటే దైవం' ['ఏష ఏకో దేవః' (ఐ.అ. 2-1-7)]. 'సకల దేవతలు ఈ ప్రాణం యొక్క విభూతులే' ['ఏతస్యైవ ప్రాణస్య సర్వే దేవా విభూతయః' (ఐ.అ. 2-1-7)]. 'ఈ ప్రాణమే ఆత్మ, అనే భావాన్ని పొందినవాడు దేవతలను పొందుతాడు' ['ఏతస్య ప్రాణస్యాత్మభావం గచ్ఛన్ దేవతా అప్యేతి' (ఐ.అ. 2-2-4)] అని ఐతరేయ అరణ్యకంలో చెప్పబడింది. ఈ దేవతలను పొందుటయే పరమ పురుషార్థం అనీ, అదే మోక్షమనీ, పైన చెప్పినట్లు జ్ఞానాన్ని కర్మలతో కలిపి ఆచరించడం ద్వారా దీనిని పొందవచ్చనీ, ఇంతకు మించినది మరేదీ లేదనీ కొందరు భావిస్తారు. దానిని నిరాకరించడానికి మరియు కేవలం ఆత్మజ్ఞానాన్ని తెలియజేయడానికి 'ఆత్మా వా ఇదమ్' (ఐ.ఉ. 1-1-1) అనే పాఠంతో మొదలుపెట్టి (ఐతరేయ ఉపనిషత్తు గ్రంథాన్ని) చెప్తున్నారు.

<u>సందేహం</u> :- మరి, చెప్పబోయే గ్రంథపాఠం కర్మతో సంబంధం లేని కేవలం ఆత్మజ్ఞాన విధిని తెలియచెప్పడానికేనని ఎలా తెలుస్తుంది?

<u>సమాధానం</u> :- అలాకాక మరొక అర్థాన్ని చెప్పలేం. మరేమంటే, 'అతడు వానిని ఆకలి దప్పికలకు గురిచేశాడు' ['తమశనాయాపిపాసాభ్యామన్వవార్జత్' (ఐ.ఉ. 1-2-1)] వంటి శ్రుతివాక్యాలను బట్టి అగ్ని మొదలైన దేవతలయందు కూడా ఆకలిదప్పులనే దోషాలతో కూడిన సంసారం కనిపిస్తోంది కూడా. ఆకలిదప్పులున్నదంతా సంసారమే. దానికి భిన్నంగా పరబ్రహ్మ అయితే ఆకలిదప్పులకు అతీతమైనదని శ్రుతి చెప్తోంది. (బృహదారణ్యకోపనిషత్తులోని 3-5-1వ మంత్రంలో ఇందుకు సంబంధించిన ప్రస్తావన ఉంది).

<u>సందేహం</u> :- ఈ విధంగా కేవలం ఆత్మజ్ఞానమే మోక్షానికి సాధనమైనప్పటికినీ, కర్మలు చేయనట్టి అకర్మి (అంటే సంన్యాసి) మాత్రమే ఇందుకు అర్హుడని ఇక్కడ ప్రత్యేకించి వినబడటం లేదు (ఈ ఉపనిషత్తులో చెప్పడంలేదు). ఎందుకంటే ఇక్కడ (ఈ ఉపనిషత్తులో) ఇతర ఆశ్రమాలకు చెందిన అకర్మి (కర్మలు చేయనివాని) గురించి వినబడటం లేదు (చెప్పడం లేదు). బృహతీసహస్రమనే లక్షణం కలిగిన కర్మను ప్రస్తావించిన తరువాత ఆత్మజ్ఞానం ప్రారంభించబడుతోంది. అందువలన కర్మియే (కర్మను చేసేవాడే ఆత్మజ్ఞానం పొందటానికి) అర్హుడు. మరియు ఆత్మ విజ్ఞానానికి కర్మతో సంబంధంలేదనడం కూడదు. (ఐతరేయ బ్రాహ్మణానికి చివరలో) పూర్వం చెప్పినట్లుగానే (ఈ ఉపనిషత్తు యొక్క అంత్యమందు) చివరలో కూడా (సర్వమూ ఆ పరమాత్మయే అనే భావనతోనే) ముగింపుచేశారు. 'సూర్య ఆత్మా' (ఋ.సం. 1-115-1) మొదలైన బ్రాహ్మణ మంత్రాలలో కదలని-కదిలే సకల ప్రాణుల యొక్క ఆత్మతత్త్వమై, సూర్యునితో ఐక్యత కలిగిన, కర్మలతో సంబంధం కలిగిన పురుషుని గురించి చెప్పారు. అదేవిధంగా (ఈ ఐతరేయ ఉపనిషత్తులో) 'అతడే బ్రహ్మ అతడే ఇంద్రుడు' ['ఏష బ్రహ్మైష ఇంద్రః' (ఐ.ఉ. 3-1-3)] అంటూ మొదలుపెట్టి సకల ప్రాణుల ఆత్మతత్త్వాన్ని ప్రస్తావించి 'కదలనివాటితో సహా సకల ప్రాణులు ఆ చైతన్య ఘనంతో నిండి ఉన్నాయి' ['యచ్చ స్థావరం, సర్వం తత్ప్రజ్ఞానేత్రం' (ఐ.ఉ. 3-1-3)] అని పూర్తిచేశారు. అలాగే ఉపనిషత్తుయొక్క సంహితా భాగంలో కూడా 'ఏతం హ్యేవ బహ్వృచా మహత్యుక్థే మీమాంసంతే' (ఐ.ఆ. 3-2-3-12) అంటూ ఋగ్వేదీయులు ఆత్మకు కర్మతో సంబంధాన్ని చెప్పి, 'సర్వేషు భూతేష్వేతమేవ బ్రహ్మేత్యాచక్షతే' అని ముగించారు. అలాగే ఈ చైతన్యఘనమైన ఆత్మకు శరీరం లేదని 'యోఽయమశరీరః ప్రజ్ఞాత్మా' అని చెప్పి, సూర్యునిలో ఉన్నది ఆత్మయేనని తెలుసుకొమ్మంటూ 'యశ్చాసావాదిత్య ఏకమేవ తదితి విద్యాత్' ఏకత్వాన్ని చెప్పారు. ఇక్కడ కూడా (ఈ ఐతరేయ ఉపనిషత్తునందు కూడా) ఈ ఆత్మ అనేది ఏమిటి ['కోఽయమాత్మా' (ఐ. ఉ. 3 . 1 . 1)] అని ఉపక్రమించి 'చైతన్యఘనం బ్రహ్మ' ['ప్రజ్ఞానం బ్రహ్మ' (ఐ. ఉ. 3 . 1 . 3)] అని చూపించారు. కాబట్టి, ఆత్మజ్ఞానం అకర్మకు సంబంధించినది కాదు (కర్మలతో సంబంధం లేనిది కాదు).

<u>పై సందేహానికి ప్రతివాదం</u> :- చెప్పినదానినే తిరిగి చెప్పడం అవుతోంది కదా – అంటే 'ప్రాణో వా అహమస్మ్యృషే' అంటూ ప్రారంభించిన బ్రాహ్మణం ద్వారా 'సూర్య ఆత్మా' అని ఒకసారి నిర్ధారణచేసి చెప్పిన ఆత్మను, తిరిగి 'ఆత్మా వా ఇదం' అంటూ ప్రారంభమయ్యే బ్రాహ్మణంలో 'కోఽయమాత్మా' (ఐ. ఉ. 3 . 1 . 1) అంటూ ప్రశ్నాపూర్వకంగా (ఇంకొకమారు) నిర్ధారించడం నిరర్ధకమే కదా (అని పైన చెప్పిన వాదానికి అభ్యంతరం తెలియపరిస్తే).

<u>పై ప్రతివాదానికి సందేహి సమాధానం</u> :- కాదు. ఆత్మయొక్క ఇతర ధర్మాలను నిర్ధారిస్తున్న సందర్భం కాబట్టి, పునరుక్తి దోషం లేదు.

<u>సందేహికి ప్రతివాదం</u> :- ఎలా?

ప్రతివాదానికి సందేహి సమాధానం :- కర్మలతో సంబంధం కలిగిన జగత్తును సృష్టించడం, పాలించడం, సంహరించడం లాంటి ప్రత్యేకమైన ధర్మాలను నిర్ధారించే సందర్భాలలోగాని లేదా (కర్మతో సంబంధం లేని) కేవలం ఉపాసనా ధర్మాన్ని నిర్ధారించే సందర్భంలోగాని (ఆత్మను గురించి చెప్తున్నప్పుడు పునరుక్తి దోషం ఉండదు). లేదా, ఇక 'ఆత్మా వా' అంటూ ఇకముందు చెప్పబోయే ఈ ఉపనిషత్తు పాఠం సందర్భంలో, ఆత్మయందు కర్మత్వాన్ని ఆపాదించడమంటే, కేవలం ఆత్మను మాత్రమే ఉపాసించడం అని అభిప్రాయం. కర్మకు వేరుగా (ఆత్మ యొక్క) ఉపాసన అనేది ప్రాప్తించదు మరియు కర్మ గురించిన ప్రస్తావనలో (ఆత్మయొక్క) ఉపాసన విధించబడలేదు. భేద దృష్టితోనూ మరియు అభేద దృష్టితో కూడా (ఆత్మ) ఉపాసించ తగినదే కావడం వల్ల, ఒక్కటే అయినట్టి ఆత్మ కర్మవిషయంలో భేద దృష్టి కలది అవుతుంది. అదియే (ఆత్మ) అకర్మ కాలంలో (కర్మలతో సంబంధం లేని సందర్భాలలో) అభేదం కలదానిగా ఉపాసించ తగినదే. ఈ విధంగా (ఒకే ఆత్మ విషయంలో) రెండు రకాలుగా చెప్పడం జరుగుతోంది. {ఆత్మను ఒకసారి ఒకవిధంగా, మరోసారి మరొక విధంగా నిర్ధారించి చెప్పడాన్ని పునరుక్తి అంటారు. ఏదైన విషయాన్ని గురించి అలా రెండు రకాలుగా చెప్పడం సాధరణంగా దోషం అవుతుంది. అంటే, మామూలుగా అలా రెండు రకాలుగా చెప్పకూడదు. అందుచేత, ఆత్మ విషయంలో ఒక సందర్భంలో ఆత్మ సూర్యునిలో నిండి ఉన్నదని చెప్పి, ఇంకొకసారి ప్రజ్ఞానం బ్రహ్మ అని చెప్తున్నారు. 'ఇలా చెప్పడంలో పునరుక్తి దోషం లేదా?' అన్నది ప్రతివాది లేవనెత్తిన ప్రశ్న. దీనికి సమాధానంగా, ఆత్మయొక్క వేర్వేరు ధర్మాలను గురించి చెప్పేటప్పుడు గాని, ఉపాసనల గురించి చెప్పేటప్పుడుగాని ఈ పునరుక్తి దోషం ఉండదు అని సందేహి అంటున్నారు. అంటే ఆత్మ సృష్టిస్తుంది అన్నప్పుడు ఆ సృష్టించడం అనే కర్మ సంబంధమైన ధర్మం, ఆత్మ పాలిస్తుంది అన్నప్పుడు పాలించడమనే కర్మ సంబంధమైన ధర్మం, ఒకదానితో ఒకటి విభేదించవు. అంటే పునరుక్తి దోషం అలాంటి సందర్భాలలో కలగదు. ఇక ఆత్మ విషయంలో ఉపాసన అంటే, ఆత్మను ఉపాసించడమే కాని మరొకటి కాదు. సాధరణ ఉపాసనలో ఉపాస్యమైన విషయంతో ఉపాసకునికి భేదం ఉంటుంది. కాని, ఆత్మోపాసన సందర్భంలో ఉపాస్యమైన ఆత్మతో భేదాన్ని కర్మ సందర్భంలో కలిగి ఉండటం మరియు కర్మకానట్టి సందర్భంలో భేదం లేకుండా ఉపాసించడం తగిందే. కాబట్టి, ఒకచోట భేద దృష్టిని మరొక చోట అభేద దృష్టిని చెప్పడం పునరుక్తి దోషం కాదు అని సందేహి ప్రతివాదికి సమాధానం ఇస్తున్నాడు}.

(తర్వాత, సందేహి తన వాదనను ఇలా కొనసాగిస్తున్నాడు). 'ఎవడైతే విద్యను (జ్ఞానాన్ని) మరియు అవిద్యను (కర్మలనూ) రెండింటినీ కలిపి తెలుసుకొంటాడో, అతడు అవిద్యచేత (కర్మల చేత) మృత్యువును అధిగమించి, విద్యచేత (జ్ఞానంచేత) అమృతత్వాన్ని పొందుతాడు' ['విద్యాం చావిద్యాం చ యస్తద్వేదోభయం సహ . అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయామృతమశ్నుతే' (ఈ.ఉ. 11)] అనీ మరియు 'కర్మలనే ఆచరిస్తూ ఇక్కడే శత సంవత్సరాలు జీవించాలని కోరుకోవాలి' ['కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతం సమాః' (ఈ.ఉ. 2)] అనీ శుక్ల యజుర్వేదానికి చెందిన వాజసనేయ శాఖను అధ్యయనం చేసిన వారు (అంటే ఈశావాస్యోపనిషత్తు నందు) చెప్తున్నారు. అంటే వంద సంవత్సరాలపాటు కర్మలు చేసిన తర్వాత ఆపై కర్మలను త్యాగంచేసి ఆత్మను ఉపాసించేందుకు మానవులకు పూర్ణాయుర్దాయం వంద సంవత్సరాలకు మించి ఉండదని అభిప్రాయం. 'మానవుని ఆయుర్దాయం అన్నివేల దినాలు' ['తావంతి పురుషాయుషోఽహ్నాం సహస్రాణి భవంతి' (ఐ.ఆ. 2-3-8)] అని ఐతరేయ ఆరణ్యకంలో ప్రస్తావించారు. {బృహతీ ఛందస్సులో పంక్తికి 36 అక్షరాలుంటాయి. ఐతరేయ అరణ్యకంలో ప్రస్తావించిన 'శాస్త్ర'లో 36000

అక్షరాలున్నాయి కాబట్టి దానిని 'బృహతీసహస్రం' అని అన్నారు. బృహతీసహస్రంలో చెప్పినన్ని వేల దినాలు అంటే 36000 దినాలు మానవుని ఆయుర్దాయం. ఆ విధంగా, సంవత్సరానికి 360 దినాల చొప్పున, మానవుని పూర్ణాయుర్దాయం 100 సంవత్సరాలు}. 100 సంవత్సరాల ఆయుర్దాయం అంతా కర్మలచే వ్యాపించబడుతుంది అని 'కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతం సమాః' (ఈ.ఉ. 2) అన్న ఈశావాస్యోపనిషత్తు మంత్రంలో చూశాం. ఇదే విషయాన్ని, 'జీవించినంతకాలం అగ్నిహోత్రాన్ని నిర్వహించాలి' ['యావజ్జీవమగ్నిహోత్రం జుహోతి']; 'జీవించినంతకాలం దర్శ-పూర్ణమాసలనే యజ్ఞాలను చేయాలి' ['యావజ్జీవం దర్శపూర్ణమాసాభ్యాం యజేత']; మరియు 'వానిని యజ్ఞపాత్రలతో దహనం చేయాలి' ['తం యజ్ఞపాత్రైర్దహంతి'] అని కూడా శ్రుతివాక్యాలు చెప్తున్నాయి. వీటితోపాటు ఋణత్రయాన్ని (దేవ-ఋషి-పితృ ఋణాలను గురించి వాటి నిమిత్తం చేయవలసిన కర్మల గురించి) తైత్తిరీయ సంహిత (6-3-10-5) చెప్పింది. (అయితే) 'ఇక లేచి, బిక్షాటనకు వెడతాడు' ['వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరంతి' (బృ. ఉ. 3 . 5 . 1)(బృ. ఉ. 4 . 4 . 22)] అని అక్కడ సంన్యాస నియమాన్ని ప్రస్తావించడం ఆత్మజ్ఞానాన్ని శ్లాఘించే కేవల అర్థవాదం మాత్రమే కాని (కర్మలను త్యజించడం అనే అర్థాన్ని ఇవ్వడం లేదు), లేదా అది కర్మలయందు అధికారం లేనివారి కొరకు గాని ఉద్దేశించినది కావచ్చు.

<u>సిద్ధాంతి సమాధానం</u> :- కాదు. ఆత్మయొక్క యదార్థతత్త్వం తెలియడం అనేది ఒక ఫలితంగా చూడబడనందువల్ల అందులో క్రియకు తావు లేదని నిరూపణ అవుతోంది. కాబట్టి, కర్మలు చేసేవానికే ఆత్మజ్ఞానం అనీ, ఆత్మజ్ఞానం అనేది కర్మతో సంబంధం కలదనీ చెప్పడం సరికాదు. సకల సంసారదోషములు లేనిదీ, కోరికలన్నింటికీ అతీతమైనది అంటే కోరికలన్నీ తీరినట్టిదీ అయిన బ్రహ్మమే తానై ఉన్నాననే ఆత్మజ్ఞానంలో, చేయబడిన కర్తవ్యాలు కానీ లేదా పొందదగిన ఫలితాలు కానీ ఆత్మయందు అనుభవానికి రానందుచేత, ఫలితమనేదే లేనందుచేత, అందులో క్రియకు ప్రమేయమనేది ఉండదు. (కర్మ ఉంటే దాని ఫలితం తప్పనిసరిగా ఉండి తీరాలి. అలాంటి ఫలితమనేదే లేనప్పుడు కర్మ ప్రమేయం ఉన్నదని చెప్పడం కుదరదు. కాబట్టి, కర్మలు చేసినవానికే ఆత్మజ్ఞానం అనేది కలుగుతుందని, పై వాదనలో సందేహి వెలిబుచ్చిన అభిప్రాయాన్ని శంకరులు తిరస్కరిస్తున్నారు. సంసారమనే దోషం లేనిది పరబ్రహ్మ. అది కోరికలకు అతీతమైనట్టిది. అంటే కోరికలనేవి ఉత్పన్నమే కానటువంటి స్థితి అది. అటువంటి బ్రహ్మ తానే అనే అనుభవ జ్ఞానంలో, కోరిక-ఆ కోరికతీరేందుకు చేయబడే కర్మ-ఆ కర్మవల్ల కలిగే ఫలితం, అనే వాటికి తావేలేదు. కాబట్టి, బ్రహ్మజ్ఞానానికి క్రియతో సంబంధం ఉన్నదని చెప్పడం హేతుబద్ధమైన విషయం కాదు అని శంకరులు సిద్ధాంతీకరిస్తున్నారు).

<u>సందేహం</u> :- ఫలితం కనిపించకపోయినప్పటికీ, వేదం చెప్పింది కాబట్టి, కర్మ చేయబడుతోంది కదా !

<u>సమాధానం</u> :- కాదు. ఎందుకంటే, ఆత్మజ్ఞానం వేదం విధించిన కర్మలకు అతీతమైనది కాబట్టి. ప్రీతి కలవాటిని పొందాలి లేదా ప్రీతిలేని వాటిని విడిచిపెట్టాలి అనే ప్రయోజనాన్ని సాధించాలనుకొనేవాడు వేద విహిత కర్మలలో నియోగం కావడం లోకంలో చూస్తున్నాం. అయితే, దీనికి విరుద్ధంగా బ్రహ్మమే తాననే దర్శనం కలవాడు అలా (కర్మలలో) నియోగం కావడం లేదు. బ్రహ్మమే ఆత్మయనే జ్ఞానం కలవానిని కూడా, కర్మకు విషయంకాని వాడైనప్పటికినీ, (కర్మలయందు) నియోగిస్తే, ఇక కర్మలయందు నిమగ్నం కానివాడంటూ ఎవ్వడూ ఉండదు. కాబట్టి, అందరూ ఎల్లప్పుడూ కర్మలను చేస్తూనే ఉండాలని ప్రాప్తిస్తోంది. అయితే అది (అందరూ ఎల్లకాలం కర్మలు చేస్తూనే

ఉండాలనేది) అంగీకారం కాదు. మరియు, ఎవరూ అతనిని (జ్ఞానిని కర్మలయందు) నియోగించ లేరు. ఎందుకంటే, వేదం కూడా అతనినుండే (జ్ఞాని నుండే) ఉత్పన్నమైంది కాబట్టి. తనకు తానే తన నుండి ఉత్పన్నమైన విజ్ఞానం వల్ల కలిగే వాక్కు ద్వారా కూడా తనను తాను (కర్మలయందు) నియోగించుకోలేడు. బాగా తెలిసిన ప్రభువు కూడా, అవివేకియైన సేవకునిచే (ఎలాగైతే నియంత్రించబడడో) అలాగా (జ్ఞాని అజ్ఞానానికి లోబడి ప్రవర్తించడు).

<u>**సందేహం**</u> :- వేదాలు శాశ్వతమైనవి, వేటిపైననూ ఆధారపడనట్టి స్వాతంత్ర్యం కలవైనందు చేత, (జ్ఞానిని కర్మలయందు) నియంత్రించే సామర్థ్యం వేదాలకు ఉన్నదని అనేటట్లైతే?

<u>**సమాధానం**</u> :- కాదు. ఎందుకంటే, (ఈ వాదనలోని) దోషాన్ని ముందే చెప్పాం కాబట్టి. (ఒకవేళ) అలా అనుకున్నప్పటికీ, అందరిచే ఎల్లప్పుడూ ఏ తేడాలు లేకుండా కర్మలు చేస్తూనే ఉండాలని చెప్పడంలోగల దోషం తొలగడం లేదు.

<u>**సందేహం**</u> :- అది (ఆత్మజ్ఞానం) కూడా శాస్త్రాలచేత విధించబడింది అని అంటే? ఎలాగైతే శాస్త్రాలు కర్మలను నిర్వహించాలని చెప్పాయో, అలాగే ఆ ఆత్మజ్ఞానం కూడా కర్మిష్ఠులకు శాస్త్రం విధించింది అని అనుకొనేటట్లైతే?

<u>**సమాధానం**</u> :- కాదు. ఎందుకంటే, శాస్త్రం అలా విరుద్ధంగా చెప్పదు కాబట్టి. అగ్నికి చల్లదనాన్ని మరియు వేడిదనాన్ని ఒకేసారి ఎలాగైతే చెప్పలేమో అలాగే, (శాస్త్రాలు) ఒకే వ్యక్తికి గతంలో చేయబడిన మరియు చేయబడని కర్మలతో సంబంధాన్ని చెప్పి, అందుకు విరుద్ధంగా (కర్మ సంబంధం లేని ఆత్మజ్ఞాన విషయాన్ని) బోధించలేవు. ప్రీతికరమైనదాన్ని పొందాలనే కోరిక మరియు అప్రియమైనదాన్ని విడిచిపెట్టాలనే కోరిక, ఈ రెండు కోరికలూ (కోరమని), శాస్త్రం చెప్పదు. ఈ రెండు కోరికలూ, సకల ప్రాణులలో (సహజంగానే) కనబడుతున్నాయి. ఒకవేళ శాస్త్రమే కనుక అలా చెప్పి ఉంటే, ఈ రెండు కోరికలూ, శాస్త్రజ్ఞానం లేని పశుపాలకుల వంటి వారిలో కనబడేందుకు అవకాశమే లేదు. ఏది స్వతహాగా లభించకుండా ఉంటుందో, అది శాస్త్రంచేత బోధింపబడాలి. చేయబడిన కర్మలకు విరుద్ధమైన ఆత్మజ్ఞానాన్ని వేదం కలుగచేసేటట్లైతే, తిరిగి దానికి (ఆ ఆత్మజ్ఞానానికి) విరుద్ధమైన కర్మలను చేయమని, అగ్నికి చల్లదనాన్ని చెప్పినట్లుగా మరియు సూర్యునికి చీకటిని ఆపాదించినట్లుగా, ఎలా నిర్దేశిస్తుంది?

<u>**సందేహం**</u> :- వేదాలు అలా బోధించడం లేదు అని అంటే?

<u>**సమాధానం**</u> :- కాదు. ఎందుకంటే, 'ఆ పురుషుడే నా ఆత్మ అని తెలియాలి' ['స మ ఆత్మేతి విద్యాత్' (ఐ.ఆ. 3-2-4); (కౌ.ఉ. 3-9)], 'ప్రకృష్టమైన జ్ఞానమే బ్రహ్మ' ['ప్రజ్ఞానం బ్రహ్మ' (ఐ.ఉ. 3-1-3)] అని అంటూ ముగిస్తున్నారు కాబట్టి. 'అది నా ఆత్మయే అని తెలుసుకొన్నాడు' ['తదాత్మానమేవావేత్' (బృ.ఉ. 1-4-9)] మరియు 'అది నీవే అయి ఉన్నావు' 'తత్త్వమసి' [(ఛా.ఉ. 6-8-7)] అనే ఇతర శ్రుతివాక్యాలు కూడా ఈ అభిప్రాయాన్నే సమర్థిస్తున్నాయి. బ్రహ్మమే ఆత్మయనే జ్ఞానం ఉదయించిన తర్వాత తొలగిపోవటమనేది ఉండనందుచేత, అది ఉత్పన్నం కాలేదని లేదా ఆ జ్ఞానానుభవం కేవలం భ్రాంతి మాత్రమేనని అనడానికి వీలులేదు.

<u>**సందేహం**</u> :- (కర్మలను) త్యజించడం వల్ల కూడా కలిగే ప్రయోజనం ఏదీ లేదంటూ, 'నాకృతేనేహ కశ్చన' (భ. గీ. 3-18) అని చెప్పడం వల్ల, కర్మలు చేసినా విడిచినా ప్రయోజనం లేకపోవడం అనేది సమానమే కదా! అలాంటప్పుడు, ఎవరైతే బ్రహ్మమును తెలుసుకొని వ్యుత్థానం పొందాలని అంటున్నారో (అంటే సమస్తమైన కోరికలను కర్మలను విడిచిపెట్టాలని చెప్తున్నారో) వారిలో కూడా ప్రయోజనం లేకపోవడమనే దోషం సమానమే కదా అంటే?

<u>సమాధానం</u> :- కాదు. ఎందుకంటే, వ్యుత్థానం అనగా క్రియా రాహిత్యమే కాబట్టి. ప్రయోజనం అన్నది అజ్ఞానం వల్ల కలుగుతుందే కాని, అది వస్తువు యొక్క ధర్మం కాదు. దీనిని సకల ప్రాణులలోనూ చూస్తున్నాం. (ఒక వస్తువు వల్ల సుఖం కలుగుతుందా లేక దుఃఖం కలుగుతుందా అన్నది వస్తువు యొక్క ధర్మం కాదు. అంటే వస్తువుమీద ఆధారపడదు. ఒకడు సుఖాన్ని కోరి ఒక వస్తువును కర్మచేసి పొందితే, దాని వల్ల వానికి అది దుఃఖంగా పరిణమించవచ్చు. కాబట్టి, ప్రయోజనం అన్నది వస్తుధర్మం కాదు). ప్రయోజనం మీది కోరికచే ప్రేరేపించబడిన వాడు మనసుతో సంకల్పించి, వాక్కుతో పలికి, శరీరంతో పనిచేయడం కనబడుతూనే ఉంది. 'నాకు భార్య కావాలి అని అతడు కోరుకొన్నాడు' ['సోఽకామయత జాయా మే స్యాత్' (బృ.ఉ. 1-4-17)] అంటూ పాంక్త లక్షణాలు గల కర్మ కామ్యకర్మ అని శ్రుతి చెప్తోంది. (యజమాని, భార్య, పుత్రుడు, దైవవిత్తం, మానుషవిత్తం అన్న అయిదింటినీ పాంక్తం అంటారు. ఇవి కర్మలు చేయటానికి అవసరమైన సాధనాలు). 'సాధ్యము సాధన అనే రెండు లక్షణాలు కలవి (ఏవైనా సరే) అవి కామ్యములే (కోరికలే)' ['ఉభే హ్యేతే సాధ్యసాధనలక్షణే ఏషణే ఏవ' (బృ.ఉ. 3-5-1)] అని వాజసనేయ బ్రాహ్మణం నిర్ధారిస్తోంది. అజ్ఞానంవల్ల కలిగే కోరికలనే దోషాల కారణంగా పాంక్తలక్షణమైన కర్మలలో మనసు-వాక్కు-శరీరం ప్రవర్తిస్తునాయి. జ్ఞానికి అజ్ఞానాది దోషాలు ఉండనందువల్ల కేవలం క్రియాశూన్యత్వం అనే వ్యుత్థానం కలుగుతుంది. అంతే కాని యజ్ఞయాగాదుల లాగా (వ్యుత్థానాన్ని అంటే క్రియారాహిత్యాన్ని) అనుష్ఠించడం అనేది ఉండదు. అది జ్ఞాని యొక్క సహజ స్వభావమే కాని, ప్రయత్నించి పొందేది కానే కాదు. చీకటి వల్ల గుంట-బురద-ముళ్ళలో మనిషి పడే ప్రమాదం ఉంది. వెలుగులో అలా ఎందుకు పడడం లేదు అని ప్రశ్నించడంలో అర్థంలేదు.

<u>సందేహం</u> :- అలా అయినట్లైతే, వ్యుత్థానం అనే క్రియారాహిత్యం తనంత తానుగా ప్రాప్తించేదే కాని, వేదం చేత విధించబడేది కాదని తేలుతోంది. ఆవిధంగా గృహస్థునకే కనుక పరమమైన బ్రహ్మజ్ఞానం కలిగితే, అప్పుడు కూడా కర్మలేవీ చేయకుండా, తాను ఉన్నచోటనుండి కదలకుండా (గృహస్థాశ్రమంలోనే) ఉంటాడా ?

<u>సమాధానం</u> :- కాదు. ఎందుకంటే గృహస్థుడు కోరికలచేత ప్రేరేపితుడై ఉంటాడు కాబట్టి. 'నిశ్చయంగా కోరిక ఇంత మాత్రమే' ['ఏతావాన్వై కామః' (బృ.ఉ. 1-4-17)]; 'ఈ రెండూ నిశ్చయంగా కోరికలే' ['ఉభే హ్యేతే ఏషణే ఏవ' (బృ.ఉ. 3-5-1); (బృ.ఉ. 4-4-22)] అని చెప్పిన శ్రుతి వాక్యాలను అర్థం చేసుకొంటే, వ్యుత్థానం అంటే కోరిక కారణంగా పుత్రుడు, ధనం మొదలైనవాటితో సంబంధం కలిగి ఉండాలనే నియమం లేకపోవడమే అనీ, వేరొక చోటికి (లేదా వేరే ఆశ్రమానికి) వెళ్లడం వ్యుత్థానం కాదనీ తేలుతోంది. అందుచేత ఆత్మజ్ఞానియైన గృహస్థుడు కర్మలేవీ చేయకుండా అలా గృహస్థాశ్రమంలోనే ఉండిపోవాలనే నియమం ఏమీ లేదు. ఇందుచేత, గురుశుశ్రూష మరియు తపస్సు కూడా జ్ఞానికి వర్తించవని నిరూపితమవుతోంది.

<u>సందేహం</u> :- ఇక్కడ కొంతమంది గృహస్థులు భిక్షాటనం మొదలైన చర్యలకు, వాటి వల్ల కలిగే అవమానాలకు భయపడినవారై, తెలివిని ప్రదర్శిస్తూ ఇలా అంటున్నారు. సంన్యాసులకు కూడా దేహాన్ని నిలుపుకోవడం కోసం భిక్షాటనం మొదలైన నియమాలు ఉన్నాయి కదా! అలాంటప్పుడు, జ్ఞానులు గృహస్థులైనప్పటికినీ, సాధ్యము-సాధనాలు రెండింటి మీద కోరిక నశించిన వారు కనుక, కేవలం శరీరాన్ని నిలుపుకోవడం కోసం ఆహారం-వస్త్రం మాత్రమే కలిగి గృహంలోనే ఉండవచ్చు కదా అని అంటే?

సమాధానం :- కాదు. ఎందుకంటే, తన గృహమనే ప్రత్యేకమైన సంబంధం కోరికచే ప్రేరేపించబడినది కాబట్టి. దీనికి సమాధానాన్ని పూర్వమే చెప్పాము కూడా. తన గృహమనే ప్రత్యేకమైన భావం లేనప్పుడు, దేనియందూ తనది అనే ప్రత్యేక భావన లేకపోగా, కేవలం దేహాన్ని నిలుపుకోవడం కోసం ఆహార-వస్త్రాలను కోరడమనేది, భిక్షుకత్వమే అవుతుంది.

సందేహం :- దేహాన్ని నిలుపుకోవడం కోసం భిక్షాటనాదులు చేయడం, మౌనాన్ని, శౌచాన్ని పాటించడం ఎలాగైతే భిక్షువులకు నియమమో, అలాగే గృహస్థుడై, కోరికలు లేని జ్ఞానికి వేదం విధించిన, ప్రత్యవాయమనే దోషాన్ని నివారించే, నిత్యకర్మలను జీవించినంత కాలం నిర్వహించడం నియమం కాదా!

సమాధానం :- జ్ఞానిని కర్మలయందు నియోగించలేము అని పూర్వం చెప్పి, దానికి ప్రతిగా కర్మలు నిర్వహించడం నియమమని చెప్పలేం.

సందేహం :- అలాంటప్పుడు, జీవితాంతం నిత్యకర్మలు నిర్వహిస్తూనే ఉండాలి అని చెప్పిన శ్రుతి వాక్యాలు అర్థరహితాలు అవుతాయి కదా !

సమాధానం :- కాదు. ఎందుకంటే, అజ్ఞానుల విషయంలో నిత్యకర్మలు అర్థవంతాలే అవుతాయి కాబట్టి. అయితే సంన్యాసి విషయంలో, దేహాన్ని నిలుపుకొనేందుకై ఏ భిక్షాటనాది కర్మ ప్రవృత్తిని నియమంగా చెప్పారో, ఆ ప్రవృత్తి వల్ల సంన్యాసికి ఒకగూరే ఇతర ప్రయోజనం ఏమీలేదు. ఆచమించడం వల్ల దాహం మాత్రం తీరినట్లుగా, (దేహాన్ని నిలుపుకొనేందుకు ఉద్దేశింపబడిన జ్ఞానియొక్క ప్రవృత్తి) మరొక ప్రయోజనాన్ని కలిగించదని గమనించాలి. కాని, అదేవిధమైన అభిప్రాయాన్ని అగ్నిహోత్రాది కర్మల విషయంలో చెప్పలేం. (ఆకలి దప్పికలను మాత్రం తీర్చుకోవడానికి జ్ఞాని నీటిని తాగడం, ఆహారాన్ని స్వీకరించడం కూడా కర్మే అవుతుంది కదా! అలాంటప్పుడు జ్ఞానికి నిత్యకర్మలు ఎందుకు ఉండవు అనే సందేహానికి సమాధానం ఇక్కడ చెప్తున్నారు. నీరు తాగడం వల్ల, ఆహారం స్వీకరించడం వల్ల శరీరం నిలబడుతుంది. అంతే తప్ప, ఇతర ప్రయోజనాలేమీ జ్ఞానికి కలుగవు. కాని, అగ్నిహోత్రాది నిత్యకర్మల విషయంలో అలా కాదు. నిత్యకర్మలు ఇతర ప్రయోజనాలు కలిగిస్తాయి. ఆ ఇతర ప్రయోజనాల పట్ల జ్ఞానికి ఆసక్తి ఉండదు. ఆకలి దప్పికలు దేహావసరాలే కాని, కోరికలు కావు. అందుచేత, జ్ఞాని దేహధారణకు అవసరమైన కర్మలను మాత్రమే చేస్తాడు అని తీర్మానిస్తున్నారు).

సందేహం :- ఆకలిదప్పులు కలిగినప్పుడు భిక్షాటన చేయాలనే అర్థప్రాప్తప్రవృత్తి నియమం కూడా ప్రయోజనాన్ని కలిగించేది కానందువల్ల, అలాంటి ప్రవృత్తి నియమం కూడా అర్థంలేనిదే అవుతుంది కదా!

సమాధానం :- కాదు. (ఆకలిదప్పులవంటి) దేహావసరాల నిమిత్తమైన బిక్షాటనాది ప్రవృత్తి, పూర్వం నుండి అలవాటుగా వస్తున్నది కాబట్టి జ్ఞాని ఆ ప్రవృత్తిని ప్రయత్నంచేసి పోగొట్టుకోవాలి. జ్ఞాని విషయంలో కర్మనిష్క్రియత్వం అనేది సహజంగా సిద్ధించినప్పటికీ, మరొక మారు వ్యుత్థానాన్ని శ్రుతి చెప్పింది కాబట్టి, జ్ఞానియైన ముముక్షువునకు అది కర్తవ్యమని నిరూపణ అవుతోంది. జ్ఞానికాని ముముక్షువుకు కూడా పరివ్రాజ్యం (అంటే భిక్షాటనాదులతో కూడిన సంన్యాసం) కర్తవ్యమే. ఇందుకు 'బాహ్యేంద్రియ అంతరింద్రియ నిగ్రహం కలిగి ఆత్మవిచారణ చేయాలి' ['శాంతో దాంతః' (బృ.ఉ. 4-4-23)] అన్న శ్రుతి వాక్యం ప్రమాణం. ఆత్మదర్శనానికి సాధనాలైన అంతరింద్రియ, బాహ్యేంద్రియ నిగ్రహాదులు ఇతర ఆశ్రమాలలో సంభవించవు. 'ఆశ్రమాలకు అతీతంగా చరించే సాధకులచే సేవించబడిన పరమ

పవిత్రమైన ఋషి సముదాయాలు ఆత్మతత్త్వాన్ని బోధించాయి' ['అత్యాశ్రమిభ్యః పరమం పవిత్రం ప్రోవాచ సమ్యగృషిసంఘజుష్టం' (శ్వే.ఉ. 6-21)] అని శ్వేతాశ్వతరోపనిషత్తు తెలియచెప్తోంది. 'ఏ కొందరో అమృతత్త్వాన్ని త్యాగముచే మాత్రమే పొందారు కాని, కర్మల వల్ల సంతానం వల్ల ధనం వల్ల పొందలేదు' ['న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానశుః' (కై.ఉ 2)] అని కైవల్యోపనిషత్తు ప్రస్తావించింది. 'తెలుసుకొన్నవాడై, నిష్క్రియత్వాన్ని ఆచరిస్తాడు' ['జ్ఞాత్వా నైష్కర్మ్యమాచరేత్'] అని మరియు 'బ్రాహ్మీస్థితియందే ఉంటాడు' ['బ్రహ్మాశ్రమపదే వసేత్'] అని స్మృతులు కూడా చెప్పాయి. బ్రహ్మచర్యం, శమం, దమం వంటి జ్ఞాన సాధనాలు ఆశ్రమాలకు అతీతంగా చరించే పరివ్రాజకులకే సంభవమౌతాయి కాని, గృహస్థులయందు సంభవంకావు. అసంపూర్ణమైన సాధన ఏదీ ప్రయోజనాన్ని పూర్తిగా సాధించలేదు. మరియు, ఆత్మజ్ఞానానికి ఉపయోగపడే గృహస్థాశ్రమంలోని కర్మలవల్ల కలిగే అత్యున్నతమైన ఫలితం దేవతలను పొందటమనే లక్షణం కలిగినదని చెప్తూ ఉపాసనాకాండను ముగించారు. అలా కలిగే ఫలితం సంసారానికి సంబంధించిన విషయమే. కర్మల వల్ల పరమాత్మ జ్ఞానమే కలిగేటట్లైతే, సంసారానికి సంబంధించిన ఫలితంతో ఉపాసనాకాండను ముగించరు. (ఐతరేయ ఆరణ్యకంలో ఉపాసనా భాగాన్ని కర్మల వల్ల కలిగే దేవతా ప్రాప్తితో ముగించారు. కర్మల వల్ల ఆత్మజ్ఞానమే కలిగే పక్షంలో, అలా దేవతా ప్రాప్తి అనే సంసారానికి సంబంధించిన విషయంతో ముగించి ఉండేవారు కాదు అని అభిప్రాయం).

<u>సందేహం</u> :- ఇది అంగఫలం అనేటట్లైతే? (ఈ దేవతా ప్రాప్తి అనేది ఆత్మజ్ఞాన ప్రాప్తి అనే అసలైన ఫలితంలో ఒక భాగం కావచ్చేమో, అని సందేహి అనుమానాన్ని వెలిబుచ్చుతున్నాడు)

<u>సమాధానం</u> :- కాదు. ఎందుకంటే, ఆత్మవస్తువును గురించి చెప్పే ఆత్మవిద్యతో దీనికి (పైన చెప్పిన దేవతా ప్రాప్తి అనే ఉపసనా ఫలితానికి) విరోధం ఉన్నది కాబట్టి. సకల నామ రూప కర్మలను నిరాకరించే ఆత్మజ్ఞానం పరమార్థమైన ఆత్మవస్తు విషయానికి సంబంధించినదై అమృతత్వాన్ని సాధిస్తుంది. సకల విశేషాలను నిరాకరించే ఆత్మవస్తువు యొక్క విషయం గురించిన జ్ఞానంవల్ల గుణాలతో కూడిన ఫలితం కలగడమనేది నిశ్చయంగా ఉండదు. అది అంగీకారం కూడా కాదు. (గుణాలతో సంబంధం లేని జ్ఞానంలో, గుణాలతో కూడిన దేవతాప్రాప్తి అనే ఫలం, భాగం కావడానికి అవకాశం లేదు. ఆ విధంగా పై సందేహానికి సమాధానం చెప్తున్నారు). ఎందుకంటే 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్' (బృ.ఉ. 4-5-15) అని సకలమైన క్రియలు-కారకాలు-ఫలాలను-వ్యవహారాలను జ్ఞాని నిరాకరిస్తాడు అని ప్రారంభించి, జ్ఞాని కానివాడు దానికి విరుద్ధంగా క్రియ-కారకం-ఫలం రూపంగా గల సంసారాన్ని దర్శిస్తాడని 'యత్ర హి ద్వైతమివ భవతి' (బృ.ఉ. 4-5-15) అనీ వాజసనేయ బ్రాహ్మణం చెప్తోంది. అలాగే ఇక్కడ కూడా, 'దేవతా ప్రాప్తి అనేది సంసారానికి సంబంధించిన ఫలితమనీ, ఆకలిదప్పులతో కూడిన వస్తువిషయమే అనీ చెప్పి ముగించి, కేవలం సకలానికి ఆత్మవస్తు విషయమై, అమృతత్వానికి దారితీసే జ్ఞానాన్ని చెప్తాను' అని ఉపనిషత్తు అంటోంది. 'అతడు ఈ మానవలోకాన్ని పుత్రుని వల్లనే సాధిస్తాడు' ['సోఽయం మనుష్యలోకః పుత్రేణైవ' (బృ.ఉ. 1-5-16)] అంటూ మూడులోకాలను సాధించే నియమాలగురించి ప్రస్తావించే శ్రుతి, జ్ఞాని కాని వానికే మనుష్య-పితృ-దేవ లోకాల ప్రాప్తికి ఋణాలు ప్రతిబంధకాలని చెప్తోంది కాని, జ్ఞానికి కాదు. జ్ఞానికైతే ఏ ఋణ ప్రతిబంధకాలు లేనందుచేత, ఆత్మలోకాన్ని కోరేవాడు 'సంతానంతో ఏమి చేస్తాము' ['కిం ప్రజయా కరిష్యామః' (బృ.ఉ. 4-4-22)] అని అంటున్నాడు. అదేవిధంగా జ్ఞానులైన కావషేయ ఋషులు మేము దేనికోసం అధ్యయనాన్ని చేయాలని అన్నారట ['ఏతద్ధ స్మ వై తద్విద్వాంస

ఆహుర్‌ఋషయః కావషేయాః' (ఐ.ఆ. 3-2-6)] అనీ, 'జ్ఞానులైన ఆ పూర్వమహర్షులు అగ్నిహోత్రంలో హవిస్సులను సమర్పించలేదట' ['ఏతద్ధ స్మ వై తత్పూర్వే విద్వాంసోఽగ్నిహోత్రం న జుహవాంచక్రుః' (కౌ.ఉ. 2-5)] అనీ శ్రుతులు చెప్తున్నాయి. (ఇక్కడ అభిప్రాయం ఏమంటే, ఋషి ఋణం తీర్చుకోవడం కోసం శాస్త్రాధ్యయనం చేయాలనీ, దేవ ఋణం తీర్చుకోవడం కోసం అగ్నిహోత్రాది కర్మలు నిర్వహించాలనీ నియమం. కాని, జ్ఞానులకు ఈ ఋణాలు లేనందుచేత వారు శాస్త్రాధ్యయనాన్ని, అగ్నిహోత్రకర్మలను చేయలేదని వేదమే చెప్తోంది).

సందేహం :- అజ్ఞానికైతే ఋణాలు తొలగిపోకుండా సంన్యాసత్వం కుదరదని నిరూపితమౌతోంది కదా అని అంటే? (అయితే ఋణ త్రయం తీరిపోకుండా, అజ్ఞాని సంన్యాసం స్వీకరించరాదని తేలుతోంది కదా అన్నది సందేహి అనుమానం).

సమాధానం :- కాదు. ఎందుకంటే, గృహస్థాశ్రమ స్వీకారానికి ముందే ఋణాలు సంక్రమించవు కాబట్టి. అధికారం లేకుండానే (గృహస్థుడు కాకుండానే) ఋషి-దేవ-పితృ ఋణాలు కలిగేటట్లైతే, అధికారంతో ప్రమేయమేమీ లేకుండానే అందరికీ ఆ ఋణాలు సంక్రమిస్తాయనే అసమ్మతమైన విషయం ఏర్పడుతుంది. గృహస్థుడైనప్పటికినీ ఆత్మదర్శనాన్ని పొందటానికి సాధనోపాయంగా సంన్యాసాన్ని స్వీకరించితీరాలని 'గృహస్థాశ్రమం నుండి వానప్రస్థాశ్రమాన్ని స్వీకరించి ఆ తర్వాత సంన్యసించాలి లేదా వేరేవిధంగా బ్రహ్మచర్యంనుండి లేదా గృహస్థాశ్రమంనుండి లేదా వానప్రస్థాశ్రమం నుండి నేరుగా సంన్యసించాలి' ['గృహీద్వనీ భూత్వా ప్రవ్రజేద్యది వేతరథా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేద్గృహాద్వా వనాద్వా' (జా.ఉ. 4)] అని జాబాలోపనిషత్తు నిర్దేశించింది. జీవితాంతం కర్మలు చేయాలనే శ్రుతులు, విద్వాంసులు కాని వారు, మోక్షాన్ని కోరని వారు కృతార్థులు కావడానికి చెప్పినవి (మోక్షం కాకుండా మిగిలిన ఇతర కోరికలు తీర్చుకోవాలని అనుకొనేవారి కొరకు చెప్పినవి). ఛాందోగ్యంలో కూడా కొన్నిశాఖలలో 12 రాత్రులు అగ్నిహోత్రాన్ని నిర్వహించి ఆపై పరిత్యాగం చేయాలని వినబడుతోంది. అంతేకాని, కర్మలయందు అధికారం లేనివారి కొరకు (అంటే కుంటి, గుడ్డి, మూగ వారు కర్మలు చేయడాని అనర్హులు కాబట్టి వారి కొరకు) సంన్యాసం విధించబడింది అనడం సరికాదు. ఎందుకంటే, వారి కొరకు 'ఎవని అగ్ని ఆర్పివేయబడినదో లేదా వెలిగింపబడలేదో' ['ఉత్సన్నాగ్నిరనగ్నికో వా' (జా.ఉ. 4) (నా.ప.ఉ. 3-77)] అని శ్రుతి ప్రత్యేకంగా ప్రస్తావించింది. అన్ని స్మృతులలోనూ ఆశ్రమాలను ఎంచుకోవడం మరియు ఒకదాని తర్వాత మరొకటిగా స్వీకరించడాన్ని ప్రసిద్ధమైన సర్వసాధారణమైన విషయంగా చెప్పారు. అయితే, జ్ఞాని విషయంలో జ్ఞానప్రాప్తి మరియు నైష్కర్మ్యం ఉన్నట్టుండి తనంత తానుగా కలగడం అనేది శ్రుతుల పరిధిలో లేనందువల్ల, గృహంలో ఉన్నా వనంలో ఉన్నా తేడా ఏమీ లేదు అనే వాదన సమంజసం కాదు. ఎందుకంటే, నైష్కర్మ్యం కాని, జ్ఞానప్రాప్తి కాని (సంన్యాసాశ్రమంలో తప్ప) వేరే ఇతర ఆశ్రమాలలో కొనసాగడం కుదరదు కాబట్టి. ఇతర ఆశ్రమాలన్నీ నిశ్చయంగా కామ్యకర్మల పర్యవసానాలేననీ, అలాంటివి ఏవీ లేకపోవడమే వ్యుత్థానం లేదా నైష్కర్మ్యం అని కూడా చెప్పాము. కోరినట్లుగా జీవించడం అన్నది అత్యంత మూఢమైన విషయం అని తెలుసుకొన్న జ్ఞానివిషయంలో ఆవిధమైన ప్రవర్తన ఏమాత్రం ఉండనే ఉండదు. అదేవిధంగా ఆత్మజ్ఞానికి ఒకవేళ కర్మ అనేది శాస్త్రం విధించినా కూడా, అతడు దానిని మహా భారంగా భావించడం చేత, ప్రాప్తించదు. ఇక అత్యంత అవివేకం కారణంగా కలిగే కోరినట్లు ప్రవర్తించడం గురించి చెప్పేదేముంది? ఉన్మాదం, తిమిర దృష్టి (దృష్టి దోషం) కలిగిన వానికి కనిపించే ఏవేవో వస్తువులు ఆ దోషాలు తొలగిపోగానే కనిపించకుండా పోతాయి. ఎందుకంటే, ఉన్మాదం-దృష్టిలోపం వల్లనే ఆయా వస్తువులు

గోచరమౌతున్నాయే కాని నిజానికి లేవు కాబట్టి. అందుచేత, కోరినట్లుగా ప్రవర్తించడం అనే నిష్క్రియత్వానికి వ్యతిరేకమైన స్థితి ఆత్మజ్ఞానికి ఉండదు. అలా ఇతర కర్తవ్యమనేది ఏదీ కూడా అతనికి ఉండదని నిరూపణ అయింది.

సందేహం :- అయితే, 'ఎవడైతే విద్యను మరియు అవిద్యను రెండింటినీ కలిపి తెలుసుకొంటాడో' ['విద్యాం చావిద్యాం చ యస్తద్వేదోభయం సహ' (ఈ.ఉ. 11)] అని (శ్రుతి వాక్యం ఉంది కదా !)

సమాధానం :- దీని అర్థం జ్ఞాని విద్యను అవిద్యతో కలిపి ఆచరిస్తాడని కాదు.

సందేహం :- అది ఎలా ?

సమాధానం :- ఒకే మనిషిలో ఈ రెండూ ఒకేసారి సంభవించవని అర్థం. ఎలాగైతే ముత్యపుచిప్పలో వెండి మరియు ముత్యపుచిప్ప అనే రెండు జ్ఞానాలు ఒకే మనిషికి ఒకేసారి కలగవో ఆవిధంగా. 'విద్య మరియు అవిద్య అనే ఈ రెండూ విరుద్ధధర్మాలు కలవి కాబట్టి వేర్వేరని ఎవడు తెలుసుకొంటాడో' ['దూరమేతే విపరీతే విషూచీ అవిద్యా యా చ విద్యేతి జ్ఞాతా' (క.ఉ. 1-2-4)] అని కఠోపనిషత్తు నిర్ధారించి చెప్పింది. అందుచేత, విద్య ఉంటూఉండగా అవిద్య సంభవించదు. 'తపస్సుచేత బ్రహ్మమును తెలుసుకోవాలని కోరుకో' ['తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ' (తై.ఉ. 3-2-2)] అన్నది శ్రుతి వాక్యం. తపస్సు, దానం మొదలైన జ్ఞానోత్పత్తి సాధనలూ, గురు శుశ్రూష మొదలైన కర్మలూ, అన్నీ అజ్ఞానాత్మకాలే కాబట్టి వాటిని అవిద్య అని అంటారు. వాటితో జ్ఞానాన్ని కలిగించుకొని మృత్యువును, కోరికలను అధిగమిస్తారు. తరువాత కోరికలన్నింటినీ త్యజించి నిష్కామంగా బ్రహ్మజ్ఞానంతో అమృతత్వాన్ని పొందుతారనే అభిప్రాయాన్ని తెలియచేస్తూ ['అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయామృతమశ్నుతే' (ఈ.ఉ. 11)] అని అన్నారు. 'కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతం సమాః' (ఈ. ఉ. 2) అన్న శ్రుతి వాక్యం ఎవడైతే ఆయువును మొత్తాన్ని కర్మలయందే వినియోగిస్తాడో అట్టి అజ్ఞానికి సంబంధించిన విషయమని చెప్పి (జ్ఞానికి ఈ విధివాక్యంతో సంబంధం లేదని చెప్పి) నిరాకరిస్తున్నారు. మరొక విధంగా కూడా (జ్ఞానికి కర్మతో సంబంధాన్ని ఏవిధంగా కూడా) చెప్పడం కుదరదు. అయితే, చెప్పబోయేది కూడా (అంటే ఐతరేయ అరణ్యకం లోని ఈ ఉపనిషత్తు భాగంలో చెప్పబోయే ఆత్మజ్ఞానం కూడా) అంతకు ముందు చెప్పిన కర్మ-ఉపాసనలకు సమానమైనదే కాబట్టి (కర్మ-ఉపాసనలకు కొనసాగింపు కాబట్టి) ఆత్మజ్ఞానానికి కర్మ-ఉపాసనలతో వైరుధ్యమేమీ లేదని అనేటట్లైతే, అవి (ఆ కర్మ-ఉపాసనలు) ప్రత్యేక గుణాలు కలిగిన అపరబ్రహ్మానికి సంబంధించినవనీ, ఆత్మజ్ఞానమైతే విశేషరహితమైన పరబ్రహ్మకు సంబంధించినదనీ సమాధానం ఇస్తున్నారు. ముందు ముందు చేయబోయే వ్యాఖ్యానంలో కూడా దీనిని చూడవచ్చు. అందుచేత, కేవలం క్రియారహితమైన బహ్మ-ఆత్మల ఏకత్వ జ్ఞానాన్ని తెలియచెప్పేందుకు (ఐతరేయ అరణ్యకంలో కర్మ-ఉపాసనల తర్వాత) ఈ ఐతరేయ ఉపనిషత్తు గ్రంథం ప్రారంభించబడుతోంది.

ఓమ్ |

ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ |

నాన్యత్కిఞ్చన మిషత్ |

స ఈక్షత లోకాన్ను సృజా ఇతి | **|| 1.1.1 ||**

దీనికి ముందు (అంటే ఈ జగత్తునకు పూర్వం) ఆత్మయొక్కటే (పరబ్రహ్మమొక్కటే) నిశ్చయంగా ఉన్నది. ఇతరమైనది ఏదీ లేకుండెను. అది (ఆ పరబ్రహ్మ) లోకములను సృజించాలని అనుకొన్నది.

శంకరుల భాష్యం

ఆత్మేతి . ఆత్మా ఆప్నోతేరత్తేరతతేర్వా పరః సర్వజ్ఞః సర్వశక్తిరశనాయాదిసర్వసంసారధర్మవర్జితో నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావోఽజోఽజరోఽమరోఽమృతోఽభయోఽద్వయో వై . ఇదం యదుక్తం నామరూపకర్మభేదభిన్నం జగత్ ఆత్మైవ ఏకః అగ్రే జగతః సృష్టేః ప్రాక్ ఆసీత్ . కిం నేదానీం స ఏవైకః ? న . కథం తర్హి ఆసీదిత్యుచ్యతే ? యద్యపీదానీం స ఏవైకః, తథాప్యస్తి విశేషః . ప్రాగుత్పత్తేః అవ్యాకృతనామరూప భేదమాత్మభూతమాత్మైకశబ్దప్రత్యయగోచరం జగత్ ఇదానీం వ్యాకృతనామరూపభేదత్వాదనేకశబ్దప్రత్యయ గోచరమాత్మైకశబ్దప్రత్యయగోచరం చేతి విశేషః . యథా సలిలాత్పృథక్ ఫేననామరూప వ్యాకరణాత్ప్రాక్సలిలైకశబ్దప్రత్యయగోచరమేవ ఫేనం , యదా సలిలాత్పృథఙ్ నామరూపభేదేన వ్యాకృతం భవతి, తదా సలిలం ఫేనం చేతి అనేకశబ్దప్రత్యయభాక్ సలిలమేవేతి చైకశబ్దప్రత్యయభాక్చ ఫేనం భవతి, తద్వత్ . న అన్యత్కించన న కించిదపి మిషత్ నిమిషద్వ్యాపారవదితరద్వా . యథా సాంఖ్యానామనాత్మపక్షపాతి స్వతంత్రం ప్రధానం , యథా చ కాణాదానామణవః, న తద్వదిహాన్యదాత్మనః కించిదపి వస్తు విద్యతే . కిం తర్హి ? ఆత్మైవైక ఆసీదిత్యభిప్రాయః . సః సర్వజ్ఞస్వాభావ్యాత్ ఆత్మా ఏక ఏవ సన్ ఈక్షత . నను ప్రాగుత్పత్తేరకార్యకరణత్వాత్కథమీక్షితవాన్ ? నాయం దోషః, సర్వజ్ఞస్వాభావ్యాత్ . తథా చ మంత్రవర్ణః — 'అపాణిపాదో జవనో గ్రహీతా' (శ్వే. ఉ. 3 . 19) ఇత్యాదిః . కేనాభిప్రాయేణేత్యాహ — లోకాన్ అంభఃప్రభృతీన్ప్రాణికర్మఫలోపభోగస్థానభూతాన్ ను సృజై సృజేఽహం ఇతి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఆత్మా అనగా పొందబడేది, లీనం చేసుకొనేది లేదా వ్యాపించేది అని అర్థం. అది అన్నింటికన్నా మిన్నయైనది, సకలాన్ని గురించిన ఎఱుక గలది, సకల శక్తి రూపాలకు నిలయమైనది, ఆకలిదప్పుల వంటి సంసారధర్మాలేవీ లేనటువంటిది, శాశ్వతమైన, శుద్ధమైన, చైతన్యవంతమైన, సంబంధమనేది లేని స్వభావం కలది, జన్మ-మరణ-పరిణామ-క్షయ-భయ రహితమై రెండవదంటూ ఏదీ లేనట్టిది. **ఇదమ్** ఈ చెప్పబడిన నామ-రూప-కర్మ భేధాలు కలిగి వేర్వేరుగా భాసిల్లే ఈ జగత్తు అంతయూ, **ఏకః ఏవ** ఆత్మ మాత్రమే. **వై** అదియే, అది ఒక్కటియే, **అగ్రే** జగత్తుయొక్క సృష్టికి పూర్వం **ఆసీత్** ఉండెను.

సందేహం :- అంటే, ఇప్పుడు (జగత్తును సృజించిన తర్వాత) ఆ ఆత్మయొక్క ఏకత్వం లేకుండాపోయిందా ?

సమాధానం :- కాదు.

సందేహం :- మరైతే, ఆసీత్ (ఉండెను) అని ఎందుకు అన్నారు ?

సమాధానం :- ఇప్పటికి కూడా అది (ఆ ఆత్మ) ఒక్కటే అయినప్పటికీ, ఒక ప్రత్యేకత ఉన్నది. ఆ ప్రత్యేకత ఏమిటంటే, సృష్టికి పూర్వం నామ-రూప భేధాలుగా పరిణమించకుండా ఏదైతే ఉన్నదో అది ఆత్మ అనే ఒకే ఒక శబ్దంతో సూచించబడేది, ఇప్పుడు అనేకే నామ-రూప భేధాలుగా పరిణమించడం చేత అనేక శబ్దాలతో

సూచించబడుతున్నప్పటికీ ఆత్మ అనే ఒక్క శబ్దంతో కూడా సూచించబడుతోంది. నురగ అనే నామ-రూపం నీటినుండి వేరుగా పరిణమించక పూర్వం నీరు అనే శబ్దంతోనే సూచించబడుతుంది. ఎప్పుడైతే నీటికి వేరుగా నామ-రూప భేధాలుగా పరిణమిస్తుందో అప్పుడు నురగ, నీరు అని అనేక శబ్దాలతో భాసించేది నీరు అనే ఒకే ఒక శబ్దంతో సూచించబడుతున్నా కూడా, నురగ అని కూడా అంటున్నాం. అదేవిధంగా ఇక్కడ కూడా (జగత్తుగా పరిణమించక పూర్వం ఆత్మ అనే ఒకే ఒక శబ్దంతో సూచించబడే ఏ తత్వం ఉన్నదో, అది జగత్తుగా పరిణామం చెందిన తర్వాత అనేక నామ-రూపాలను పొందినందున అనేక శబ్దాలతో సూచించబడుతున్నా కూడా, ఆత్మ అనే శబ్దంతో కూడా సూచితమవుతోంది అని అభిప్రాయం).

న అన్యత్ కిఞ్చన మిషత్ (జగత్తు ఉత్పన్నం కావడానికి పూర్వం ఆత్మ కాకుండా) ఎటువంటి చర్యలూ లేదా వ్యాపారాలూ మరి ఏ ఇతరాలు ఏ మాత్రమూ లేవు. (ఈ ఆత్మ అనేది) సాంఖ్యులు చెప్పే అనాత్మ పక్షానికి చెందిన స్వతంత్రత కలిగిన ప్రధానం వంటిది కాదు మరియు కణాదులు చెప్పిన అణువుల వంటిది కూడా కాదు. ఎందుకంటే, ఆ విధంగా ఆత్మకాకుండా మరొక వస్తువు ఉన్నట్లుగా తెలియడం లేదు. మరి ఏముంది ? ఆత్మ ఒక్కటే ఉన్నదని అభిప్రాయం.

సః ఆ ఆత్మ, తన స్వభావంరీత్యా సర్వజ్ఞం కాబట్టి, ఒక్కటే అయినప్పటికీ **ఈక్షత** ఆలోచించింది.

సందేహం :- కార్య కరణాలు లేనిది కదా మరి సృష్టికి పూర్వం ఎలా ఆలోచించింది ? (అంటే సృష్టికి పూర్వం ఆత్మ తప్ప మరేమీ లేదని చెప్పారు కదా. మరి ఆలోచించాలి అని అంటే అందుకు మనసు వంటి సాధనాలు ఉండాలి. అలాంటప్పుడు ఆలోచించింది అని ఎలా చెప్తారు? అన్నది ఇక్కడ సందేహం).

సమాధానం :- సర్వజ్ఞత్వమే స్వభావంగా కలది ఆత్మ కాబట్టి, ఇందులో దోషమేమీ లేదు. ఆ విషయాన్నే 'చేయి లేనిదే అయినా పట్టుకుంటుంది, కాలు లేనిదే అయినా పరుగిడుతుంది' ['అపాణిపాదో జవనో గ్రహీతా' (శ్వే.ఉ. 3-19)] అని మంత్రవర్ణం ప్రకటిస్తోంది.

ఏమని ఆలోచించిందో చెప్తున్నారు. **లోకాన్** ప్రాణులను మరియు వాటి కర్మఫలాలను అనుభవించే స్థాన రూపాలైన జలాదులను **ను సృజై** సృజిస్తాను **ఇతి** అని (ఆలోచించింది).

స ఇమాంల్లోకానసృజత . అంభో మరీచీర్మరమాపోఽదోఽమ్భః పరేణ దివం ద్యౌః ప్రతిష్ఠాఽన్తరిక్షం మరీచయః | పృథివీ మరో యా అధస్తాత్తా ఆపః || || 1.1.2 ||

అది (ఆ ఆత్మ) ఈ అంభస్సు, మరీచి, మర, ఆపః లోకాలను సృజించింది. స్వర్గలోకానికి ఆవలనున్నది అంభస్సు. ద్యులోకం దానికి ఆధారం. మరీచి అనగా అంతరిక్షం. మర అనగా పృథివి. దానికి క్రిందనున్నది ఆపః.

శంకరుల భాష్యం

ఏవమీక్షిత్వా ఆలోచ్య సః ఆత్మా ఇమాన్ లోకాన్ అసృజత సృష్టవాన్ . యథేహ బుద్ధిమాంస్తక్షాదిః ఏవంప్రకారాన్ప్రాసాదాదీన్సృజే ఇతీక్షిత్వా ఈక్షానంతరం ప్రాసాదాదీన్సృజతి, తద్వత్ . నను సోపాదానస్తక్షాదిః ప్రాసాదాదీన్సృజతీతి యుక్తం ; నిరుపాదానస్త్వాత్మా కథం లోకాన్సృజతీతి ? నైష దోషః . సలిలఫేనస్థానీయే ఆత్మభూతే నామరూపే అవ్యాకృతే ఆత్మైకశబ్దవాచ్యే వ్యాకృతఫేనస్థానీయస్య జగతః ఉపాదానభూతే సంభవతః . తస్మాదాత్మభూతనామరూపోపాదానభూతః సన్ సర్వజ్ఞో జగన్నిర్మిమీతే ఇత్యవిరుద్ధం . అథవా, విజ్ఞానవాన్యథా మాయావీ నిరుపాదానః ఆత్మానమేవ ఆత్మాంతరత్వేన ఆకాశేన గచ్ఛంతమివ నిర్మిమీతే, తథా సర్వజ్ఞో దేవః సర్వశక్తిర్మహామాయః ఆత్మానమేవ ఆత్మాంతరత్వేన జగద్రూపేణ నిర్మిమీతే ఇతి యుక్తతరం . ఏవం చ సతి కార్యకారణోభయాసద్వాద్యాదిపక్షాశ్చ న ప్రసజ్జంతే, సునిరాకృతాశ్చ భవంతి . కాన్ లోకానసృజతేత్యాహ — అంభో మరీచీర్మరమాపః ఇతి . ఆకాశాదిక్రమేణ అండముత్పాద్య అంభఃప్రభృతీన్ లోకానసృజత . తత్ర అంభఃప్రభృతీన్స్వయమేవ వ్యాచష్టే శ్రుతిః . అదః తత్ అంభఃశబ్దవాచ్యో లోకః, పరేణ దివం ద్యులోకాత్పరేణ పరస్తాత్ , సోఽమ్భఃశబ్దవాచ్యః, అంభోభరణాత్ . ద్యౌః ప్రతిష్ఠా ఆశ్రయః తస్యాంభసో లోకస్య . ద్యులోకాదధస్తాత్ అంతరిక్షం యత్ , తత్ మరీచయః . ఏకోఽపి అనేకస్థానభేదత్వాద్బహువచనభాక్ — మరీచయ ఇతి ; మరీచిభిర్వా రశ్మిభిః సంబంధాత్ . పృథివీ మరః — మ్రియంతే అస్మిన్ భూతానీతి . యాః అధస్తాత్ పృథివ్యాః, తాః ఆపః ఉచ్యంతే, ఆప్నోతేః, లోకాః . యద్యపి పంచభూతాత్మకత్వం లోకానాం , తథాపి అబ్బాహుల్యాత్ అబ్నామభిరేవ అంభో మరీచీర్మరమాపః ఇత్యుచ్యంతే ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఈ విధంగా ఆలోచించిన **సః** ఆ ఆత్మ, **ఇమాన్ లోకాన్ అసృజత** ఈ లోకాలను సృష్టి చేసింది. ఎలాగైతే, లోకంలో తెలివిగల ఇంజనీర్లు మొదలైన వారు ఒక పద్ధతిలో భవంతులను నిర్మించాలని ఆలోచనచేసి నిర్ణయించి, ఆ ఆలోచన తర్వాత భవంతులను నిర్మిస్తారో ఆ విధంగా.

సందేహం :- ఇంజనీర్లు భవంతులను, అందుకు అవసరమైన వస్తువులతో, నిర్మించడం హేతుబద్ధం. కాని, వస్తువులేమీ లేకుండా ఆత్మ లోకాలను ఎలా సృష్టించింది ?

సమాధానం :- అది దోషం కాదు. నామ-రూపాలు వాటి అవ్యాకృత స్థితిలో (పరిమాణం చెందని పూర్వస్థితిలో) ఆత్మ శబ్దంతోనే గుర్తింపబడుతున్నాయి అని నురగ-నీరు అనే ఉదాహరణలో పూర్వం చూశాం. అలాగే, జగత్తు కూడా (జగత్తుగా సృజింపక పూర్వం) ఆత్మగానే గుర్తింపబడుతోంది. అందువలన, నీరు దాని పరిణామరూపమైన నురగకు ఎలాగైతే ఉపాదాన కారణమైందో అదేవిధంగా, ఆత్మ దాని పరిణామ రూపమైన జగత్తునకు ఉపాదానకారణం. కాబట్టి, సర్వజ్ఞత్వమే స్వభావంగా కలిగిన ఆత్మతో అవ్యాకృతస్థితిలో ఐక్యత్వం కలిగిన నామ-రూపాదులనే వస్తుసముదాయం నుండి జగత్తు నిర్మించబడింది అనడంలో వైరుధ్యం ఏమీ లేదు. లేదా, తెలివిగల మాంత్రికుడు ఎలాగైతే వస్తువులేవీ లేకుండా, తననుండి తనలాంటి మరొకడిని ఆకాశంలో తిరుగుతున్నట్లుగా చూపిస్తాడో, అదేవిధంగా సర్వజ్ఞుడైన పరమాత్మ, సర్వశక్తిమంతమైన మహామాయతో తనయందే తనవంటి మరొక దాన్ని జగత్తు రూపంలో సృజించాడని చెప్పడం కూడా సహేతుకమైన వాదం. ఇది ఇలా యదార్థమై ఉండగా, (ఇందుకు విరుద్ధంగా) కార్యకారణాలు రెండూ అసత్తే అని చెప్పే వాదనలు నిలబడలేవు కాబట్టి పూర్తిగా నిర్మూలించబడుతాయి.

ఇక, ఏ లోకాలు సృజించ బడినవో చెప్తున్నారు. అవి **అంభస్, మరీచి, మరమ్, ఆపః** ఆకాశంతో మొదలుపెట్టి క్రమంగా బ్రహ్మాండాన్ని సృజించిన తర్వాత అంభస్-మరీచి-మరమ్-ఆపః అనబడే లోకాలను సృజించెను. వీటి గురించి ఉపనిషత్తు స్వయంగా వివరిస్తోంది. **అదః అమ్భః** అది, అంటే అంభస్ అన్న శబ్దంతో గుర్తించబడే లోకం, **పరేణ దివమ్** స్వర్గలోకానికి ఆవలయున్నది. అంభస్ అంటే నీరు. నీటిని (మేఘం రూపంలో) కలిగి ఉంటుంది కాబట్టి అది అంభస్ అన్న శబ్దంతో సూచించబడింది. **ద్యౌ ప్రతిష్ఠా** ఆ అంభోలోకానికి ద్యులోకం (స్వర్గలోకం) ఆధారం. ద్యులోకానికి క్రింద ఏ **అంతరిక్షమ్** కలదో అది **మరీచయః**. ఈ మరీచి అనబడే లోకం యావత్తూ ఒక్కటే అయినప్పటికీ, అనేక స్థాన భేదాలుండటం చేత 'మరీచీః' (లేదా 'మరీచయః') అని బహువచనంలో చెప్పారు. లేదా మరీచయః అంటే (సూర్య)రశ్మిలు కాబట్టి ఆ సంబంధం వలన అలా చెప్పినట్లు భావించవచ్చు. **పృథివీ మరః** భూమిమీద ప్రాణులు మృతినొందుతాయి కాబట్టి 'మరః'. **యాః అధస్తాత్** పృథివికి క్రింద ఏవైతే ఉన్నాయో, **తాః ఆపః** అవి ఆపః (అంటే నీరు) అని అనబడుతున్నాయి. ఆపః అన్నది పొందుట అనే అర్థాన్నిచ్చే 'ఆప్' ధాతువు యొక్క రూపం. (అంటే భూమికి క్రింద ఉండే లోకాలలోని వారు పొందేది నీరు కాబట్టి, ఆ లోకాలను ఆపః అని అంటున్నారని అభిప్రాయం). లోకాలన్నీ పంచభూతాలతో నిండియున్నప్పటికినీ, అన్నింటికన్నా జలం ఎక్కువగా ఉండటం చేత జలం యొక్క వివిధ నామాలైన అంభస్, మరీచి, మరమ్, ఆపః అనే పదాలతో లోకాలు చెప్పబడుతున్నాయి.

స ఈక్షతేమే ను లోకా లోకపాలాన్ను సృజా ఇతి |
సోఽద్భ్య ఏవ పురుషం సముద్ధృత్యా మూర్ఛయత్ || **|| 1.1.3 ||**

"ఇవి లోకాలు. ఇక లోకపాలకులను సృజించాలి" అని అది (ఆ ఆత్మ) ఆలోచించింది. అది జలంనుండియే పురుషుడిని పైకితీసి ఆకృతిని నిర్మించింది.

శంకరుల భాష్యం

సర్వప్రాణికర్మఫలోపాదానాధిష్ఠానభూతాంశ్చతురో లోకాన్సృష్ట్వా సః ఈశ్వరః పునరేవ ఈక్షత — ఇమే ను తు అంభఃప్రభృతయః మయా సృష్టా లోకాః పరిపాలయితృవర్జితా వినశ్యేయుః ; తస్మాదేషాం రక్షణార్థం లోకపాలాన్ లోకానాం పాలయితౄన్ ను సృజై సృజేఽహం ఇతి . ఏవమీక్షిత్వా సః అద్భ్య ఏవ అప్ప్రధానేభ్య ఏవ పంచభూతేభ్యః, యేభ్యోఽమ్భఃప్రభృతీన్సృష్టవాన్ , తేభ్య ఏవేత్యర్థః, పురుషం పురుషాకారం శిరఃపాణ్యాదిమంతం సముద్ధృత్య అద్భ్యః సముపాదాయ, మృత్పిండమివ కులాలః పృథివ్యాః, అమూర్ఛయత్ మూర్ఛితవాన్ , సంపిండితవాన్స్వావయవసంయోజనేనేత్యర్థః ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

సకల ప్రాణుల కర్మఫలాలకు ఆధారమైన మరియు ఆ కర్మఫల భోగాలకు కావలసిన సామగ్రితో కూడిన (పై మంత్రంలో చెప్పిన) నాలుగు లోకాలను సృజించిన **సః** ఆ ఈశ్వరుడు, తిరిగి ఇలా **ఈక్షత** ఆలోచించాడు. నాచే సృష్టించబడిన అంభస్ మొదలైన **ఇమే ను లోకాః** ఈ లోకాలైతే వాటి పరిపాలకులు లేకపోతే నశించిపోతాయి.

అందువలన, వీటిని కాపాడేందుకు **లోకపాలాన్** లోకపాలకులను **ను సృజై** సృజించెదను గాక **ఇతి** అని తలచాడు. అలా ఆలోచించి, **సః** ఆతడు, ఆ ఈశ్వరుడు, **అద్భ్య ఏవ** జలము నుండే, అంటే వేటినుండైతే అంభస్ మొదలైన లోకాలను సృష్టించాడో ఆ పంచభూతాలలో ప్రధానమైనది జలం కాబట్టి ఆ జలం నుండియే అని అభిప్రాయం. **పురుషమ్** పురుష ఆకారాన్ని, తల చేతులు మొదలైన అవయవాలు కలిగినదానిని **సముద్ధృత్య** కుమ్మరివాడు నేలనుండి మట్టిముద్దను తీసిన రీతిగా, నీటినుండి పైకి తీసి, **అమూర్ఛయత్** దానిని ఒక రూపాన్ని సంతరించాడు. అంటే, చక్కగా (ఆ పురుషునికి) తగిన అవయవములను సమకూర్చాడు అని అభిప్రాయం.

తమభ్యతపత్తస్యాభితప్తస్య ముఖం నిరభిద్యత యథాఽణ్డం ముఖాద్వాగ్వాచోఽగ్నిర్నాసికే నిరభిద్యేతాం నాసికాభ్యాం ప్రాణః ప్రాణాద్వాయురక్షిణీ నిరభిద్యేతామక్షిభ్యాం చక్షుశ్చక్షుష ఆదిత్యః కర్ణౌ నిరభిద్యేతాం కర్ణాభ్యాం శ్రోత్రం శ్రోత్రాద్దిశస్త్వఛ్ నిరభిద్యత త్వచో లోమాని లోమభ్య ఓషధివనస్పతయో హృదయం నిరభిద్యత హృదయాన్మనో మనసశ్చన్ద్రమా నాభిర్నిరభిద్యత నాభ్యా అపానోఽపానాన్మృత్యుః శిశ్నం నిరభిద్యత శిశ్నాద్రేతో రేతస ఆపః || || 1.1.4 ||

|| ఇతి ప్రథమాధ్యాయే ప్రథమః ఖండః ||

(ఆ పరమాత్మ) ఆ పురుషుని (విరాట్ పురుషుడిని) గూర్చి ఆలోచించాడు. అలా ఆలోచించిన మీదట, గ్రుడ్డు పగిలినట్టుగా, (ఆ పురుష ఆకృతి నుండి) నోరు వెలువడింది. నోటి నుండి వాక్కు, వాక్కునుండి అగ్నిదేవత వెలువడింది. నాసికా రంధ్రాలు వెలువడినాయి. నాసికా రంధ్రాలనుండి ప్రాణం, ఆ ప్రాణం నుండి వాయుదేవత కలిగింది. కనుగుంటలు వెలువడినాయి. కనుగుంటల నుండి చక్షురింద్రియాలు, చక్షురింద్రియాల నుండి ఆదిత్య దేవత (కలిగింది). చెవులు వెలువడినాయి. ఆ చెవుల నుండి శ్రోత్రేంద్రియాలు, శ్రోత్రేంద్రియాల నుండి దిక్ దేవత (కలిగింది). చర్మం ఏర్పడింది. ఆ చర్మంనుండి రోమాలు, రోమాల నుండి ఓషధి-వనస్పతులు కలిగాయి. హృదయం ఏర్పడింది. ఆ హృదయం నుండి మనసు, ఆ మనసు నుండి చంద్రుడు కలిగాడు. నాభి ఏర్పడింది. ఆ నాభి నుండి అపానం, అపానం నుండి మృత్యు దేవత కలిగింది. జననేంద్రియం ఏర్పడింది. ఆ జననేంద్రియం నుండి రేతస్సు, రేతస్సు నుండి జలం కలిగింది.

శంకరుల భాష్యం

తం పిండం పురుషవిధముద్దిశ్య అభ్యతపత్ , తదభిధ్యానం సంకల్పం కృతవానిత్యర్థః, 'యస్య జ్ఞానమయం తపః' (ము. ఉ. 1 . 1 . 9) ఇత్యాదిశ్రుతేః . తస్య అభితప్తస్య ఈశ్వరసంకల్పేన తపసాభితప్తస్య పిండస్య ముఖం నిరభిద్యత ముఖాకారం సుషిరమజాయత ; యథా పక్షిణః అండం నిర్భిద్యతే ఏవం . తస్మాచ్చ నిర్భిణ్ణాత్ ముఖాత్ వాక్ కరణమింద్రియం నిరవర్తత ;

తదధిష్ఠాతా అగ్నిః, తతో వాచః, లోకపాలః . తథా నాసికే నిరభిద్యేతాం . నాసికాభ్యాం ప్రాణః, ప్రాణాద్వాయుః ; ఇతి సర్వత్రాధిష్ఠానం కరణం దేవతా చ — త్రయం క్రమేణ నిర్భిణ్ణమితి . అక్షిణీ, కర్ణౌ, త్వక్ , హృదయమంతఃకరణాధిష్ఠానం , మనః అంతఃకరణం ; నాభిః సర్వప్రాణబంధనస్థానం . అపానసంయుక్తత్వాత్ అపాన ఇతి పాయ్వింద్రియముచ్యతే ; తస్మాత్ తస్యాధిష్ఠాత్రీ దేవతా మృత్యుః . యథా అన్యత్ర, తథా శిశ్నం నిరభిద్యత ప్రజననేంద్రియస్థానం . ఇంద్రియం రేతః రేతోవిసర్గార్థత్వాత్సహ రేతసోచ్యతే . రేతస ఆపః ఇతి ..

.. ఇతి ప్రథమఖండభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

తమ్ పురుషాకారంలో నున్న ఆ పిండాన్ని గురించి, **అభ్యతపత్** ధ్యానించి, (ఆ ధ్యానం వల్ల) సంకల్పించాడని అభిప్రాయం. 'ఏవని యొక్క తపస్సు జ్ఞానంతో నిండియుంటుందో' ['యస్య జ్ఞానమయం తపః' (ము.ఉ. 1-1-9)] అని శ్రుతి చెప్పింది. **తస్య అభితప్తస్య** ఈశ్వర సంకల్పం అనే తపస్సుచేత ప్రభావానికి లోనైన ఆ పిండానికి (విరాట్ పురుషాకృతికి), **యథా అండమ్** గ్రుడ్డును చీల్చుకొని వచ్చిన పక్షిలాగా **ముఖమ్ నిరభిద్యత** నోటి ఆకారంలో చీలిక ఏర్పడింది. మరియు ఆ చీలిన **ముఖాత్** నోటినుండి **వాక్** వాగింద్రియం ఏర్పడింది. తరువాత, **వాచః** వాగింద్రియం నుండి **అగ్నిః** దాని అధిష్ఠానదేవత మరియు లోకపాలకుడైన అగ్ని కలిగింది. అదేవిధంగా, **నాసికే నిరభిద్యేతామ్** నాసికారంధ్రాలు ఏర్పడినాయి. **నాసికాభ్యామ్ ప్రాణః ప్రాణాత్ వాయుః** నాసికారంధ్రాలనుండి ప్రాణేంద్రియం, ఆ ప్రాణేంద్రియాని అధిష్ఠానదేవత మరియు లోకపాలకుడైన వాయువు కలిగింది. ఇలాగే చక్షువులు, చెవులు, చర్మము కూడా. ఈవిధంగా అన్ని ఇంద్రియాలు, వాటి స్థానాలు, అధిష్ఠాన దేవతలు అనే మూడూ క్రమంగా (పురుషాకృతి నుండి) చీలి ఏర్పడినాయి. హృదయం అంతఃకరణానికి అధిష్ఠానం. మనసే అంతఃకరణం. నాభి అన్ని ప్రాణాలకు మూలస్థానం. అపానానికి సంబంధించినది కాబట్టి (బయటకు పంపే) పాయు ఇంద్రియాన్ని అపానం అన్నారు. అందువల్లనే, దానికి మృత్యువు అధిష్ఠాన దేవత. మిగిలిన వాటిలాగే, జననేంద్రియ స్థానమైన శిశ్నం ఏర్పడింది. (దానికి సంబంధించిన) ఇంద్రియం రేతస్సు. రేతస్సును విడిచిపెట్టడం అనే అర్థంలో దానిని రేతస్సు అన్నారు. రేతస్సునకు జలం అధిష్ఠాన దేవత.

.. ప్రథమ ఖండ భాష్యానువాదం సమాప్తం ..

ద్వితీయః ఖండః

తా ఏతా దేవతాః సృష్టా అస్మిన్మహత్యర్ణవే ప్రాపతన్ | తమశనాయా పిపాసాభ్యామన్వవార్జత్ | తా ఏనమబ్రువన్నాయతనం నః ప్రజానీహి యస్మిన్ప్రతిష్ఠితా అన్నమదామేతి || || 1.2.1 ||

ఈ సృష్టించబడిన దేవతలు ఈ (సంసారమనే) మహా సాగరంలో పడిపోయారు. (తరువాత సృష్టికర్త) ఆ పురుషుడికి ఆకలి దప్పికలు కలిగేలా చేశాడు. అతనితో (ఆ సృష్టికర్తతో) దేవతలు "దేనియందు నిలిచి (మేము) ఆహారాన్ని స్వీకరించాలో, ఆ స్థానాన్ని మాకు ఏర్పాటు చేయి" అని అన్నారు.

<u>శంకరుల భాష్యం</u>

తా ఏతా అగ్న్యాదయో దేవతాః లోకపాలత్వేన సంకల్ప్య సృష్టా ఈశ్వరేణ అస్మిన్ సంసారార్ణవే సంసారసముద్రే మహతి అవిద్యాకామకర్మప్రభవదుఃఖోదకే తీవ్రరోగజరామృత్యుమహాగ్రాహే అనాదౌ అనంతే అపారే నిరాలంబే విషయేంద్రియజనితసుఖలవలక్షణవిశ్రామే పంచేంద్రియార్థతృణ్మారుత విక్షోభోత్థితానర్థశతమహోర్మౌ మహారౌరవాద్యనేకనిరయగతహాహేత్యాది కూజితాక్రోశనోద్భూత మహారవే సత్యార్జవదానదయాఽహింసా శమదమధృత్యాద్యాత్మగుణపాథేయపూర్ణజ్ఞానోడుపే సత్సంగసర్వత్యాగ మార్గే మోక్షతీరే ఏతస్మిన్ మహత్యర్ణవే ప్రాపతన్ పతితవత్యః . తస్మాదగ్న్యాదిదేవతాప్యయలక్షణాపి యా గతిర్వ్యాఖ్యాతా జ్ఞానకర్మసముచ్చయానుష్ఠానఫలభూతా, సాపి నాలం సంసారదుఃఖోపశమాయేత్యయం వివక్షితోఽర్థోఽత్ర . యత ఏవం , తస్మాదేవం విదిత్వా, పరం బ్రహ్మ, ఆత్మా ఆత్మనః సర్వభూతానాం చ, యో వక్ష్యమాణవిశేషణః ప్రకృతశ్చ జగదుత్పత్తిస్థితిసంహారహేతుత్వేన, స సర్వసంసారదుఃఖోపశమనాయ వేదితవ్యః . తస్మాత్ 'ఏష పంథా ఏతత్కర్మైతద్బ్రహ్మైతత్సత్యం' (ఐ. ఉ. 2 . 1 . 1) యదేతత్పర బ్రహ్మాత్మజ్ఞానం , 'నాన్యః పంథా విద్యతేఽయనాయ' (శ్వే. ఉ. 3 . 8)(శ్వే. ఉ. 6 . 15) ఇతి మంత్రవర్ణాత్ . తం స్థానకరణదేవతోత్పత్తిబీజభూతం పురుషం ప్రథమోత్పాదితం పిండమాత్మానం అశనాయాపిపాసాభ్యాం అన్వవార్జత్ అనుగమితవాన్ సంయోజితవానిత్యర్థః . తస్య కారణభూతస్య అశనాయాదిదోషవత్త్వాత్ తత్కార్యభూతానామపి దేవతానామశనాయాదిమత్త్వం . తాః తతః అశనాయాపిపాసాభ్యాం పీడ్యమానాః ఏనం పితామహం స్రష్టారం అబ్రువన్ ఉక్తవత్యః . ఆయతనం అధిష్ఠానం నః అస్మభ్యం ప్రజానీహి విధత్స్వ, యస్మిన్ ఆయతనే ప్రతిష్ఠితాః సమర్థాః సత్యః అన్నం అదామ భక్షయామ ఇతి ..

<u>శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం</u>

తా ఏతా దేవతాః అగ్ని మొదలైన ఈ దేవతలు, **సృష్టా** సృష్టికర్తచే సంకల్పించబడి లోకపాలకులుగా సృజించబడిన వారు, **అస్మిన్ మహతి అర్ణవే** ఈ మహా సముద్రంలో - (ఈ మహా సముద్రం ఎలాంటిది అని) అంటే, అవిద్య-కామం-కోరికల నుండి జనించిన దుఃఖమనే నీటితో నిండినదీ, తీవ్రమైన రోగం-వృద్ధాప్యం-మరణం అనే భయంకరమైన జంతువులతో నిండినదీ, మొదలూ-తుదీ-హద్దూ-ఆధారాలూ లేనిదీ, ఇంద్రియవిషయాల వల్ల కలిగే

క్షణికమైన స్వల్ప సుఖాలనే విరామం కలదీ, పంచేంద్రియ విషయాల పట్ల కోరికల గాలిచే క్షోభింపచేయడం వల్ల ఎగసిన వందలాదిగా భయంకరమైన అలలతో నిండినదీ, మహారౌరవాది అనేక నరకాలలో మగ్గుతున్న జీవుల హాహాకారాలతో కూడిన ఏడుపులు ఆక్రందనలతో ప్రతిధ్వనించేదీ, సత్యం-ఆర్జవం-దానం-దయ-అహింస-శమం-దమం-ధృతి మొదలైన సుగణాలతో కూడిన జ్ఞానమనే నావ కలదీ, సత్సంగం-సర్వత్యాగమనే మార్గం-మోక్షమనే తీరం కలదీ అయిన ఈ మహాసముద్రంలో, **ప్రాపతన్** పడిపోయారు. అందుచేత, ఈ విధమైన లక్షణాలు కలిగిన అగ్ని మొదలైన దేవతల స్థితిని, కర్మలను-ఉపాసనలనూ నిర్వర్తించినందు వల్ల కలిగే ఫలంగా, పొందటం వల్ల కూడా సంసారదుఃఖం ఉపశమించదు అని వివరంగా, తెలియచెప్పడమే ఇక్కడ అభిప్రాయం. ఈ విధంగా, ఈ సత్యాన్ని తెలుసుకొని, సకల సంసార దుఃఖాలనుండి శాంతిని పొందటానికి, తన ఆత్మయే సకల ప్రాణులకూ ఆత్మ అని, అదియే పరబ్రహ్మ అనీ, తెలుసుకోవాలి. ఎందుకంటే, ఇక మీదట చెప్పబోయే విశిష్టతలు కలిగిన ఈ ఆత్మయే, జగత్తుయొక్క ఉత్పత్తి-స్థితి-సంహారాలకు కారణమైనది కాబట్టి. అందువలన, ఏది పరబ్రహ్మమో అదియే ఆత్మ అనే జ్ఞానం. 'ఈ మార్గంలో ఇదియే కర్మ, ఇదియే బ్రహ్మ, ఇదియే సత్యం.' ['ఏష పంథా ఏతత్కర్మైతద్బ్రహ్మైతత్సత్యం' (ఐ.ఆ. 2-1-1)] అనీ, 'మరొక మార్గం తెలియడం లేదు' ['నాన్యః పంథా విద్యతేఽయనాయ' (శ్వే. ఉ. 3 . 8)(శ్వే. ఉ. 6 . 15)] అనీ వేదం ప్రకటిస్తోంది.

తమ్ అతనిని అంటే ఇంద్రియాలు, వాటి స్థానాలు, వాటి అధిష్ఠాన దేవతల ఉత్పత్తికి మూలమైన పురుషుడిని, మొదటగా ఉత్పన్నమైన, పిండరూపమైన ఆత్మను, **అశనాయాపిపాసాభ్యామ్** ఆకలి దాహం అనే రెండింటిచే **అన్వవార్జత్** వెంటపడే వానిగా, అంటే ఆకలిదప్పులు కలిగిన వానిగా (సృష్టికర్త) చేసాడు. (అంటే ఇంద్రియాలు, అవి ఉండే స్థానాలు మరియు వాటి అధిష్టాన దేవతలైన అగ్ని మొదలైన వాటికి మూలకారణంగా మొదటగా ఉద్భవించిన ఆ విరాట్ పురుషుడికి ఆ పరమాత్మ ఆకలి దప్పికలను కలిగించాడు). ఆ మూలకారణం ఆకలిదప్పికలనే దోషాలతో కూడినది కావడం చేత, దాని కార్యాలైన దేవతలయందు కూడా ఆకలిదప్పులుంటాయి. తరువాత **తాః** ఆకలిదప్పికలచే పీడించబడిన ఆ దేవతలు **ఏనమ్** పితామహుడితో అంటే సృష్టికర్తతో **అబ్రువన్** అన్నారు. **యస్మిన్ ప్రతిష్ఠితాః** దేనిని ఆశ్రయించుకొని సమర్థత కలిగిన వారమై **అన్నమ్** ఆహారాన్ని **అదామ** తింటామో స్వీకరిస్తామో అంటువంటి **ఆయతనమ్** ఆశ్రయించదగిన స్థానాన్ని **నః** మాకు **ప్రజానీహి** ఏర్పాటుచేయి **ఇతి** అని అన్నారు.

తాభ్యో గామానయత్తా అబ్రువన్న వై నోఽయమలమితి |
తాభ్యోఽశ్వమానయత్తా అబ్రువన్న వై నోఽయమలమితి || || 1.2.2 ||

వారికి (సృష్టికర్త) గోవును తీసుకురాగా, ఇది మాకు తగదు అని వారు (దేవతలు) అన్నారు.
వారికి (సృష్టికర్త) గుఱ్ఱాన్ని తీసుకురాగా, ఇది మాకు తగదు అని వారు (దేవతలు) అన్నారు.

శంకరుల భాష్యం

ఏవముక్త ఈశ్వరః తాభ్యః దేవతాభ్యః గాం గవాకృతివిశిష్టం పిండం తాభ్య ఏవాద్భ్యః పూర్వవత్పిండం సముద్ధృత్య మూర్ఛయిత్వా ఆనయత్ దర్శితవాన్ . తాః పునః గవాకృతిం దృష్ట్వా అబ్రువన్ . న వై నః అస్మదర్థం అధిష్ఠాయ అన్నమత్తుం అయం పిండః అలం న వై . అలం పర్యాప్తః . అత్తుం న యోగ్య ఇత్యర్థః . గవి ప్రత్యాఖ్యాతే తథైవ తాభ్యః అశ్వం ఆనయత్ . తా అబ్రువన్ — న వై నోఽయమలమితి, పూర్వవత్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అలా చెప్పగా, సృష్టికర్త **తాభ్యః** దేవతల కొరకు **గామ్** గోవు ఆకృతి కలిగిన ప్రత్యేక పిండాన్ని, పూర్వం ఎలాగైతే పురుష పిండాన్ని జలాలనుండి పైకితీసి అంగాలను రూపొందించాడో అదేవిధంగా, **ఆనయత్** తెచ్చి చూపించాడు. **తాః** వారు (ఆ దేవతలు) గోవు ఆకృతిని చూసి తిరిగి ఇలా అన్నారు. **నః** మాకు ఆహారాన్ని స్వీకరించేందుకు **అయం** ఈ గోవు రూపంలోనున్న పిండం **అలమ్ న వై** నిశ్చయంగా తగిన స్థానం కాదు. అంటే ఆహారాన్ని స్వీకరించేందుకు తగిన స్థావరం కాదని అభిప్రాయం. గోవును తిరస్కరించిన **తాభ్యః** వారి కొరకు (దేవతల కొరకు), అదే విధంగా **అశ్వమ్ ఆనయత్** గుఱ్ఱం ఆకృతిగల పిండాన్ని జలాలనుండి పైకితీసి చూపించాడు. **న వై నః అయమ్ అలమ్ ఇతి** ఇది మాకు తగిన స్థావరం కాదు అని ముందు చెప్పినట్లుగానే **తా అబ్రువన్** ఆ దేవతలు అన్నారు.

తాభ్యః పురుషమానయత్తా అబ్రువన్ | సుకృతం బతేతి పురుషో వావ సుకృతమ్
తా అబ్రవీద్యథాయతనం ప్రవిశతేతి || || 1.2.3 ||

వారి కొరకు (సృష్టికర్త) మానవుడిని చూపించాడు. “ఇది చక్కగా చేయబడింది. నిజానికి మానవాకృతియే చక్కగా చేయబడింది” అని వారు అన్నారు. “మీ మీ స్థానాలలో ప్రవేశించండి” అని (సృష్టికర్త) వారితో అన్నాడు.

శంకరుల భాష్యం

సర్వప్రత్యాఖ్యానే తాభ్యః పురుషమానయత్ స్వయోనిభూతం . తాః స్వయోనిం పురుషం దృష్ట్వా అఖిన్నాః సత్యః సు కృతం శోభనం కృతం ఇదమధిష్ఠానం బత ఇతి అబ్రువన్ . తస్మాత్పురుషో వావ పురుష ఏవ సుకృతం , సర్వపుణ్యకర్మహేతుత్వాత్ ; స్వయం వా స్వేనైవాత్మనా స్వమాయాభిః కృతత్వాత్సుకృతమిత్యుచ్యతే . తాః దేవతాః ఈశ్వరః అబ్రవీత్ ఇష్టమాసామిదమధిష్ఠానమితి మత్వా — సర్వే హి స్వయోనిషు రమంతే ; అతః యథాయతనం యస్య యత్ వదనాదిక్రియాయోగ్యమాయతనం , తత్ ప్రవిశత ఇతి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అన్నీ తిరస్కరించబడగా, **తాభ్యః** వారి కొరకు **పురుషమ్** వారి మూలకారణమైన పురుషుని ఆకృతిని పోలిన (అంటే దేవతలకు మూలకారణమైన విరాట్ పురుషునితో పోలికగల) మానవాకృతిని (సృష్టికర్త జలమునుండి) తీసుకొచ్చాడు. తమకు మూలమైన (విరాట్ పురుషుడిని పోలిన) మానవాకృతిని చూసి వారు ఖేదాన్ని వీడినవారై **సుకృతమ్ బత** ఈ అధిష్ఠానం నిశ్చయంగా చాలా చక్కగా చేయబడింది **ఇతి అబ్రువన్** అని అన్నారు. అందువలన **పురుషః వావ** సకల పుణ్యకర్మలకు కారణమైందున, మానవుడు అంటే నిశ్చయంగా ధర్మమే. లేదా సృష్టికర్త తనంతట తానే స్వయంగా, తన మాయాశక్తి ద్వారా మానవుడిని సృజించినందున 'సుకృతమ్' అని అన్నారని కూడా భావించవచ్చు. సకల ప్రాణులూ వారి మూలకారణాలలో నిశ్చయంగా ప్రీతిని కలిగి ఉంటారు కాబట్టి, దేవతలకు ఇది (విరాట్ స్వరూపాన్ని పోలిన మానవదేహం) ప్రీతికరమైన అధిష్ఠానమని తలచిన ఈశ్వరుడు, **తాః** దేవతలను ఉద్దేశించి, ఇక **యథాయతనమ్** ఎవరికి ఏది యోగ్యమైన అధిష్ఠానమో, అంటే వాక్కు మొదలైన క్రియలకు మానవ దేహంలోని ఏయే స్థానాలు అనువైనవో ఆయా స్థానాలలో ఆ యా దేవతలు **ప్రవిశత** ప్రవేశించండి **ఇతి** అని **అబ్రవీత్** పలికాడు.

అగ్నిర్వాగ్భూత్వా ముఖం ప్రావిశత్ వాయుః ప్రాణో భూత్వా నాసికే ప్రావిశత్ ఆదిత్యశ్చక్షుర్భూత్వాక్షిణీ ప్రావిశత్ దిశః శ్రోత్రం భూత్వా కర్ణౌ ప్రావిశత్ ఓషధివనస్పతయో లోమాని భూత్వా త్వచం ప్రావిశంశ్చన్ద్రమా మనో భూత్వా హృదయం ప్రావిశన్మృత్యురపానో భూత్వా నాభిం ప్రావిశత్ ఆపో రేతో భూత్వా శిశ్నం ప్రావిశన్ || || 1.2.4 ||

అగ్ని వాక్కు రూపంలో నోటియందు ప్రవేశించింది. వాయువు ప్రాణం రూపంగా నాసికలో ప్రవేశించింది. ఆదిత్యుడు కాంతి రూపంగా కన్నులలో ప్రవేశించాడు. దిక్కులు శ్రోత్రముల రూపంగా రెండు చెవులలో ప్రవేశించాయి. ఓషధులు-వనస్పతులు వెంట్రుకల రూపంగా చర్మంలో ప్రవేశించాయి. చంద్రుడు మనస్సు రూపంగా హృదయంలో ప్రవేశించాడు. మృత్యువు అపాన రూపంలో నాభియందు ప్రవేశించింది. నీరు వీర్యంరూపంగా జననేంద్రియంలోకి ప్రవేశించింది.

శంకరుల భాష్యం

తథాస్త్విత్యనుజ్ఞాం ప్రతిలభ్యేశ్వరస్య నగర్యామివ బలాధికృతాదయః అగ్నిః వాగభిమానీ వాగేవ భూత్వా స్వయోనిం ముఖం ప్రావిశత్ తథోక్తార్థమన్యత్ . వాయుర్నాసికే, ఆదిత్యోఽక్షిణీ, దిశః కర్ణౌ, ఓషధివనస్పతయస్త్వచం , చన్ద్రమా హృదయం , మృత్యుర్నాభిం , ఆపః శిశ్నం , ప్రావిశన్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'ఆవిధంగా జరుగుగాక' అన్న ఈశ్వరుని ఆజ్ఞను పొంది, ఎలాగైతే రాజుచే ఆజ్ఞాపించబడిన సైన్యాలు నగరాన్ని ప్రవేశిస్తాయో అలా, వాగింద్రియంతో సామాన్యత్వం కలిగిన అగ్ని వాక్కుగా మారి తన కారణస్థానమైన నోటిని ప్రవేశించాడు. అలాగే మిగిలినవి కూడా (వాటి వాటికి తగిన కార్యస్థానాలను ప్రవేశించాయి). వాయువు నాసికలో, సూర్యుడు కన్నులలో, దిక్కులు చెవులలో, ఓషధి-వనస్పతులు చర్మంలో, చందుడు హృదయంలో, మృత్యువు నాభిలో, నీరు జననేంద్రియంలో ప్రవేశించాయి.

తమశనాయాపిపాసే అబ్రూతామావాభ్యామభి ప్రజానీహీతి | తే అబ్రవీదేతాస్వేవ వాం దేవతాస్వాభజామ్యేతాసు భాగిన్యౌ కరోమీతి | తస్మాద్యస్యై కస్యై చ దేవతాయై హవిర్గృహ్యతే భాగిన్యావేవాస్యా మశనాయాపిపాసే భవతః || || 1.2.5 ||

అతనితో (సృష్టికర్తతో) ఆకలి-దప్పికలు "మాకు (ఆశ్రయస్థానాలను) ఏర్పాటు చేయి" అన్నాయి. 'దేవతలతో పాటుగా మీకు (ఆశ్రయాన్ని) కల్పించాను. వారితోపాటు మీరు కూడా (దేవతల ఆశ్రయ స్థానాన్ని) పంచుకొనేలా ఏర్పాటు చేశాను" అని (సృష్టికర్త ఆకలి-దప్పికలతో) అన్నాడు. అందుచేత, ఏ దేవతను ఉద్దేశించి అయినా హవిస్సును సమర్పించినట్లైతే, ఆకలి-దప్పికలకు కూడా ఆ హవిస్సులో తగిన భాగం తప్పనిసరిగా ఉంటుంది.

శంకరుల భాష్యం

ఏవం లబ్ధాధిష్ఠానాసు దేవతాసు నిరధిష్ఠానే సత్యౌ అశనాయాపిపాసే తం ఈశ్వరం అబ్రూతాం ఉక్తవత్యౌ — ఆవాభ్యాం అధిష్ఠానం అభిప్రజానీహి చింతయ విధత్స్వేత్యర్థః . స ఈశ్వర ఏవముక్తః తే అశనాయాపిపాసే అబ్రవీత్ . న హి యువయోర్భావరూపత్వాచ్చేతనావద్వస్త్వనాశ్రిత్య అన్నాత్తృత్వం సంభవతి . తస్మాత్ ఏతాస్వేవ అగ్న్యాద్యాసు వాం యువాం దేవతాసు అధ్యాత్మాధిదేవతాసు ఆభజామి వృత్తిసంవిభాగేనానుగృహ్ణామి . ఏతాసు భాగిన్యౌ యద్దేవత్యో యో భాగో హవిరాదిలక్షణః స్యాత్ , తస్యాస్తేనైవ భాగేన భాగిన్యౌ భాగవత్యౌ వాం కరోమీతి . సృష్ట్యాదావీశ్వర ఏవం వ్యదధాద్యస్మాత్ , తస్మాత్ ఇదానీమపి యస్యై కస్యై చ దేవతాయై దేవతాయా అర్థాయ హవిర్గృహ్యతే చరుపురోడాశాదిలక్షణం భాగిన్యౌ ఏవ భాగవత్యావేవ అస్యాం దేవతాయాం అశనాయాపిపాసే భవతః ..

.. ఇతి ద్వితీయఖండభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఈ విధంగా దేవతలకు అధిష్టానాలు లభించగా, అధిష్టానం లభించని ఆకలి-దప్పికలు **తమ్** ఈశ్వరుడితో **అబ్రూతామ్** ఇలా అన్నాయి. **ఆవాభ్యామ్ అధిష్ఠానమ్ అభిప్రజానీహి** మాకు అధిష్ఠానాన్ని గురించి

ఆలోచించు, అంటే ఏర్పాటు చేయి అని అర్థం. **తే** ఆకలి దప్పికలతో ఆ ఈశ్వరుడు **అబ్రవీత్** అన్నాడు. మీరిద్దరూ భావరూపాలైనందున, చేతనను కలిగిన వాటి ఆశ్రయం లేకుండా అన్నాన్ని స్వీకరించలేరు. అందువలన, అధ్యాత్మిక మరియు అధిదైవికమైన ఈ అగ్ని మొదలైన దేవతలయందే **వామ్** మీ ఇద్దరికీ **ఆభజామి** జీవికను ఏర్పాటుచేసి అనుగ్రహించాను. **ఏతాసు భాగిన్యౌ** ఏ దేవతలకు ఏ హవిస్సు వంటి వాటిలో భాగములున్నాయో, ఆ భాగాలలో మీకు కూడా భాగాలు ఉండేలా ఏర్పాటు చేశాను. ఈ దేవతలలో మిమ్ములను భాగములుగా చేశాను అని ఉద్దేశ్యం. **తస్మాత్** ఈశ్వరుడు సృష్టికి ప్రారంభంలో ఈ విధంగా విభాగాలు చేసినందున, ఇప్పటికీ **యస్యై కస్యై చ దేవతాయై** ఏ దేవత కొరకై **హవిః** హవిస్సు అంటే చరువు, పురోడాశం వంటివి **గృహ్యతే** ఇవ్వబడినప్పుడు **అస్యామ్** ఆ దేవతయొక్క **అశనాయా-పిపాసే** ఆకలి దప్పికలు కూడా **భాగిన్యౌ ఏవ** భవతః ఆ హవిస్సునందు తగిన భాగం కలిగి ఉంటున్నాయి.

.. ద్వితీయ ఖండ భాష్యానువాదం సమాప్తం ..

తృతీయః ఖండః

స ఈక్షతేమే ను లోకాశ్చ లోకపాలాశ్చాన్నమేభ్యః సృజా ఇతి || || 1.3.1 ||

“ఇవి లోకాలు (ఇంద్రియాలు) మరియు వాటి పాలకులు (వాటి అధిష్ఠాన దేవతలు). వీటికి అన్నాన్ని సృజించెదను గాక” అని అతడు (సృష్టికర్త) తలచాడు.

శంకరుల భాష్యం

సః ఏవమీశ్వరః ఈక్షత . కథం ? ఇమే ను లోకాశ్చ లోకపాలాశ్చ మయా సృష్టాః, అశనాయాపిపాసాభ్యాం చ సంయోజితాః . అతో నైషాం స్థితిరన్నమంతరేణ . తస్మాత్ అన్నం ఏభ్యః లోకపాలేభ్యః సృజై సృజే ఇతి . ఏవం హి లోకే ఈశ్వరాణామనుగ్రహే నిగ్రహే చ స్వాతంత్ర్యం దృష్టం స్వేషు . తద్వన్మహేశ్వరస్యాపి సర్వేశ్వరత్వాత్సర్వాన్ప్రతి నిగ్రహే అనుగ్రహే చ స్వాతంత్ర్యమేవ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

సః ఈశ్వరుడు ఈ విధంగా **ఈక్షత** ఆలోచించాడు. ఏవిధంగా? **ఇమే ను** ఇవి అయితే **లోకాః చ లోకపాలాః చ** లోకములు (అంటే ఇంద్రియాలు) మరియు వాటి పాలకులు (వాటి అధిష్ఠాన దేవతలు) నాచే ఆకలి దప్పికలతో కూడినవిగా సృష్టించబడినాయి. కాబట్టి, అన్నం లేకుండా ఇవి నిలువలేవు. అందుచేత, **అన్నమ్** ఆహారాన్ని **ఏభ్యః** ఈ లోకపాలకుల కొరకు (అంటే ఇంద్రియ అధిష్ఠాన దేవతల కొరకు) **సృజై** (‘సృజే’ అని స్వీకరించాలి) సృజించెదను గాక **ఇతి** అని ఆలోచన చేశాడు. ఈ విధంగా, లోకంలో ప్రభువులు తమవారి పట్ల అనుగ్రహాన్ని, ఆగ్రహాన్ని ప్రదర్శించడంలో స్వాతంత్ర్యం కలిగి ఉండటం చూస్తున్నాం. అదే విధంగా, సమస్తానికి ప్రభువైనందుచేత పరమేశ్వరుడు కూడా నిగ్రహ అనుగ్రహాల విషయంలో స్వతంత్రుడే.

సోఽపోఽభ్యతపత్తాభ్యోఽభితప్తాభ్యో మూర్తిరజాయత |
యా వై సా మూర్తిరజాయతాన్నం వై తత్ || || 1.3.2 ||

అతడు (సృష్టికర్త) నీటి గురించి ఆలోచన చేశాడు. ఆ నీటి గురించిన ఆలోచనతో, నీటినుండి ఘనరూపం ఉత్పన్నమైనది. ఏ ఘనరూపం ఉత్పన్నమైనదో అది నిశ్చయంగా అన్నమే.

శంకరుల భాష్యం

సః ఈశ్వరః అన్నం సిసృక్షుః తా ఏవ పూర్వోక్తా అపః ఉద్దిశ్య అభ్యతపత్ . తాభ్యః అభితప్తాభ్యః ఉపాదానభూతాభ్యః మూర్తిః ఘనరూపం ధారణసమర్థం చరాచరలక్షణం అజాయత ఉత్పన్నం . అన్నం వై తత్ మూర్తిరూపం యా వై సా మూర్తిరజాయత ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

సః ఈశ్వరుడు అన్నాన్ని సృష్టించాలనుకొన్నవాడై, ఇంతకు పూర్వం చెప్పిన విధంగా, **అపః** జలాన్ని ఉద్దేశించి **అభ్యతపత్** ఆలోచన చేశాడు. **తాభ్యః అభితప్తాభ్యః** ఆలోచించబడిన ఆ జలాలనుండి, అంటే ఉపాదాన కారణమైన జలాలనుండి **మూర్తిః** పోషించతగిన సామర్థ్యం కలదీ, కదలుట-కదలకపోవడం అనే లక్షణాలు కల ఘనరూపం, **అజాయత** ఉత్పన్నమైనది. **యా వై సా మూర్తిరజాయత** ఘనరూపంగా ఏదైతే పుట్టిందో **అన్నం వై తత్** అది నిశ్చయంగా అన్నమే.

తదేనదభిసృష్టం పరాఙత్యజిఘాంసత్తద్వాచా జిఘృక్షత్తన్నాశక్నోద్వాచా గ్రహీతుం |
స యద్ధైనద్వాచాగ్రహైష్యదభివ్యాహృత్య హి ఏవాన్నమత్రప్స్యత్ .. .. 1.3.3 ..

ఆ సృష్టించబడిన అన్నం వెనుదిరిగి పారిపోబోయింది. దానిని వాక్కుచే గ్రహించాలనుకొన్నాడు. వాక్కుచే గ్రహించ లేకపోయాడు. అతడు దానిని వాక్కుచే గ్రహించగలిగినట్లైతే, దాని గురించి (అన్నాన్ని గురించి) మాట్లాడటం చేత మాత్రమే తృప్తిపడవలసి ఉండేది.

తత్ప్రాణేనాజిఘృక్షత్తన్నాశక్నోత్ప్రాణేన గ్రహీతుం |
స యద్ధైనత్ప్రాణేనాగ్రహైష్యదభిప్రాణ్య హి ఏవాన్నమత్రప్స్యత్ || || 1.3.4 ||

దానిని ప్రాణంచేత (వాసనతో) గ్రహించాలను కొన్నాడు. వాసనచేత గ్రహించ లేకపోయాడు. అతడు దానిని వాసనచేత గ్రహించగలిగినట్లైతే, దానిని వాసన చూడటం చేత మాత్రమే తృప్తిపడవలసి ఉండేది.

తచ్చక్షుషాజిఘృక్షత్తన్నాశక్నోచ్చక్షుషాగ్రహీతుం |
స యద్ధైనచ్చక్షుషాగ్రహైష్యద్దృష్ట్వా హి ఏవాన్నమత్రప్స్యత్ || || 1.3.5 ||

దానిని కన్నులచేత గ్రహించాలను కొన్నాడు. కన్నులచేత గ్రహించ లేకపోయాడు. అతడు దానిని కన్నులచేత గ్రహించగలిగినట్లైతే, దానిని చూడటం చేత మాత్రమే తృప్తిపడవలసి ఉండేది.

తచ్ఛ్రోత్రేణాజిఘృక్షత్తన్నాశక్నోచ్ఛ్రోత్రేణ గ్రహీతుం |
స యద్ధైనచ్ఛ్రోత్రేణాగ్రహైష్యచ్ఛ్రుత్వా హి ఏవాన్నమత్రప్స్యత్ || || 1.3.6 ||

దానిని చెవులచేత గ్రహించాలను కొన్నాడు. చెవులచేత గ్రహించ లేకపోయాడు. అతడు దానిని చెవులచేత గ్రహించగలిగినట్లైతే, దానిని గురించి వినడం చేత మాత్రమే తృప్తిపడవలసి ఉండేది.

తత్త్వచాజిఘృక్షత్తన్నాశక్నోత్త్వచా గ్రహీతుం |
స యద్ధైనత్త్వచాగ్రహైష్యత్స్పృష్ట్వా హి ఏవాన్నమత్రప్స్యత్ || || 1.3.7 ||

దానిని చర్మంచేత గ్రహించాలను కొన్నాడు. చర్మంచేత గ్రహించ లేకపోయాడు. అతడు దానిని చర్మంచేత గ్రహించగలిగినట్లైతే, దానిని స్పృశించడం చేత మాత్రమే తృప్తిపడవలసి ఉండేది.

తన్మనసాజిఘృక్షత్తన్నాశక్నోన్మనసా గ్రహీతుం |
స యద్ధైనన్మనసాగ్రహైష్యద్ధ్యాత్వా హి ఏవాన్నమత్రప్స్యత్ || || 1.3.8 ||

దానిని మనసుచేత గ్రహించాలను కొన్నాడు. మనసుచేత గ్రహించ లేకపోయాడు. అతడు దానిని మనసుచేత గ్రహించగలిగినట్లైతే, దానిగురించి ఆలోచించినంత మాత్రం చేత తృప్తిపడవలసి ఉండేది.

తచ్ఛిశ్నేనాజిఘృక్షత్తన్నాశక్నోచ్ఛిశ్నేన గ్రహీతుం |
స యద్ధైనచ్ఛిశ్నేనాగ్రహైష్యద్విసృజ్య హి ఏవాన్నమత్రప్స్యత్ || || 1.3.9 ||

దానిని జననేంద్రియం చేత గ్రహించాలను కొన్నాడు. జననేంద్రియంచేత గ్రహించ లేకపోయాడు. అతడు దానిని జననేంద్రియం చేత గ్రహించగలిగినట్లైతే, దానిని విసర్జించడం చేత మాత్రమే తృప్తిపడవలసి ఉండేది.

తదపానేనాజిఘృక్షత్తదావయత్ |
సైషోఽన్నస్య గ్రహో యద్వాయురన్నాయుర్వా ఏష యద్వాయుః || || 1.3.10 ||

దానిని అపాన వాయువు చేత గ్రహించాలనుకొన్నాడు. స్వీకరించాడు. ఇది (ఈ అపాన వాయువు) అన్నాన్ని గ్రహిస్తుంది. ఏ వాయువైతే (ప్రాణశక్తి అయితే) అన్నం మీద ఆధారపడి పోషింపబడుతుందో అదే ఈ అపానం అనబడే వాయువు (ప్రాణశక్తి).

శంకరుల భాష్యం

తదేనత్ అన్నం లోకలోకపాలాన్నార్థ్యభిముఖే సృష్టం సత్ , యథా మూషకాదిర్మార్జారాదిగోచరే సన్ , మమ మృత్యురన్నాద ఇతి మత్వా పరాగంచతీతి పరాఙ్ పరాక్సత్ అత్త్యాన్ అతీత్య అజిఘాంసత్ అతిగంతుమైచ్ఛత్ , పలాయితుం ప్రారభతేత్యర్థః . తమన్నాభిప్రాయం మత్వా స లోకలోకపాలసంఘాతకార్యకరణలక్షణః పిండః ప్రథమజత్వాదన్యాంశ్చాన్నాదానపశ్యన్ , తత్ అన్నం వాచా వదనవ్యాపారేణ అజిఘృక్షత్ గ్రహీతుమైచ్ఛత్ . తత్ అన్నం నాశక్నోత్ న సమర్థోఽభవత్ వాచా వదనక్రియయా గ్రహీతుం ఉపాదాతుం . సః ప్రథమజః శరీరీ యత్ యది హ ఏనత్ వాచా అగ్రహైష్యత్ గృహీతవాన్స్యాత్ అన్నం , సర్వోఽపి లోకః తత్కార్యభూతత్వాత్ అభివ్యాహృత్య హైవ అన్నం అత్రప్స్యత్ తృప్తోఽభవిష్యత్ . న చైతదస్తి . అతో నాశక్నోద్వాచా గ్రహీతుమిత్యవగచ్ఛామః పూర్వజోఽపి . సమానముత్తరం . తత్ప్రాణేన తచ్చక్షుషా తచ్ఛ్రోత్రేణ తత్త్వచా తన్మనసా తచ్ఛిశ్నేన తేన తేన కరణవ్యాపారేణ అన్నం గ్రహీతుమశక్నువన్పశ్చాత్ అపానేన వాయునా ముఖచ్ఛిద్రేణ తత్ అన్నం అజిఘృక్షత్ , తదావయత్ తదన్నమేవం జగ్రాహ అశితవాన్ . తేన స ఏషః అపానవాయుః అన్నస్య గ్రహః అన్నగ్రాహక ఇత్యేతత్ . యద్వాయుః యో వాయురన్నాయుః అన్నబంధనోఽన్నజీవనో వై ప్రసిద్ధః, స ఏష యో వాయుః ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

తత్ ఏనత్ అభిసృష్టమ్ అలా ఇంద్రియాలకు వాటి అధిష్ఠాన దేవతల కొరకు ఈ అన్నం సృష్టించబడగా, పిల్లిని చూసి ఎలుకలాగా, “ఇది నన్ను తినేది, నా మృత్యువు” అని భావించి వెనుతిరిగింది. **పరాఙ్** ఇంద్రియాలకు అందకుండా వెనుతిరిగి **అజిఘాంసత్** పారిపోవడం ప్రారంభించింది అని అర్థం. ఆ అన్నం యొక్క అభిప్రాయం తెలుసుకొన్న, ఆ ఇంద్రియాలు మరియు వాటి పాలకుల సంఘాతమైన, కార్యము-కారణమనే లక్షణంకల పిండం (అంటే విరాట్ పురుష దేహం), మిగిలినవాటికన్నా మొదటగా పుట్టినదైనందున అన్నాన్ని తినే ఇతర ప్రాణులను చూడకుండా (అన్నాన్ని నోటితో తినే ప్రాణులు ఆ విరాట్ పురుషుని నుండి తరువాత ఉత్పన్నమైనాయి కాబట్టి వాటిని

విరాట్ చూడలేదు కాబట్టి), ఆ అన్నాన్ని **వాచా** వాక్కుచేత **అజిఘృక్షత్** గ్రహించాలనుకొన్నది. కాని **తత్** అన్నాన్ని **న అశక్నోత్** వాక్కుచేత గ్రహించడంలో పొందటంలో సమర్థత లేకపోయింది. **సః** మొదటి శరీరి (విరాట్ పురుష దేహం) **ఏనత్** దీనిచే అంటే వాక్కుచే **యత్ హ అగ్రహైష్యత్** అన్నాన్ని గ్రహించగలిగి ఉన్నట్లైతే, దాని యొక్క (ఆ విరాట్ పురుషుని యొక్క) కార్యరూపాలైన లోకంలోని సకల ప్రాణులు **అభివ్యాహృత్య హ ఏవ అన్నమ్** అన్నాన్ని గురించి మాట్లాడటం ద్వారానే **అత్రప్యత్** తృప్తిని పొంది ఉండేవి. కాని అలా కాలేదు (తృప్తి కలుగలేదు). అందువల్ల, పూర్వజునికి కూడా (ముందు పుట్టిన విరాట్ పురుషునికి కూడా) వాక్కు చేత (అన్నాన్ని) స్వీకరించడం కుదరలేదు అని అర్థం చేసుకోవాలి. ఇలాగే తరువాతి మంత్రాలను కూడా అర్థం చేసుకోవాలి. ప్రాణం-కన్నులు-చెవులు-చర్మం-మనసు-జననేంద్రియం అనే ఇంద్రియాల ప్రవృత్తి చేత అన్నాన్ని గ్రహించలేక పోయిన తర్వాత, అపాన వాయువుచేత నోటి చీలిక ద్వారా అన్నాన్ని గ్రహించాలనుకొన్నది. **తత్ అవయత్** అది అన్నాన్ని ఆవిధంగా గ్రహించింది తినగలిగింది. కాబట్టి, **స ఏషః** ఈ అన్నవాయువే **అన్నస్య గ్రహః** అన్నాన్ని గ్రహించేది లేదా తినేది అని అర్థం. **యత్ వాయుః** ('యః వాయుః' అని గ్రహించాలి) ఏ ప్రాణశక్తి అయితే **అన్నాయుః వై** అన్నంతో ముడిపడియున్నదో, అన్నం మీద ఆధారపడియున్నదో అది **వై ఏష యత్ వాయుః** అపాన వాయువుగా ప్రసిద్ధి చెందిన ప్రాణశక్తియే. (అంటే, ప్రాణులలో అన్నాన్ని స్వీకరించగలిగి అపాన వాయువుగా ప్రసిద్ధికెక్కిన దానినే ప్రాణశక్తి అంటారు).

స ఈక్షత కథం న్విదం మదృతే స్యాదితి స ఈక్షత కతరేణ ప్రపద్యా ఇతి స ఈక్షత యది వాచాభివ్యాహృతం యది ప్రాణేనాభిప్రాణితం యది చక్షుషా దృష్టం యది శ్రోత్రేణ శ్రుతం యది త్వచా స్పృష్టం యది మనసా ధ్యాతం యద్యపానేనాభ్యపానితం యది శిశ్నేన విసృష్టమథ కోఽహమితి || || 1.3.11 ||

"నేను లేకుండా ఇది ఎలా ఉంటుంది?" అని (సృష్టికర్త) ఆలోచించాడు. "(దీనిని) ఏవిధంగా ప్రవేశించాలి?" అని ఆలోచన చేశాడు. "వాగింద్రియం మాట్లాడగలిగితే, ఘ్రాణేంద్రియం వాసనను గ్రహించగలిగితే, చక్షురింద్రియం చూడగలిగితే, శ్రోత్రేంద్రియం వినగలిగితే, త్వగింద్రియం స్పర్శించగలిగితే, మనసు ఆలోచించగలిగితే, అపానం లోనికి తీసుకోగలిగితే, జననేంద్రియం విసర్జించగలిగితే, ఇక నేను అనేది ఏది?" అని ఆలోచించాడు.

శంకరుల భాష్యం

సః ఏవం లోకలోకపాలసంఘాతస్థితిం అన్ననిమిత్తాం కృత్వా పురపౌరతత్పాలయిత్రృస్థితిసమాం స్వామీవ ఈక్షత — కథం ను కేన ప్రకారేణ ను ఇతి వితర్కయన్ , ఇదం మత్ ఋతే మామంతరేణ పురస్వామినం ; యదిదం కార్యకరణసంఘాతకార్యం వక్ష్యమాణం కథం ను ఖలు మామంతరేణ స్యాత్ పరార్థం సత్ . యది వాచాభివ్యాహృతమిత్యాది కేవలమేవ వాగ్వ్యవహరణాది, తన్నిరర్థకం న కథంచన భవేత్ బలిస్తుత్యాదివత్ . పౌరబంద్యాదిభిః ప్రయుజ్యమానం స్వామ్యర్థం సత్స్వామినమంతరేణ అసత్యేవ

స్వామిని, తద్వత్ . తస్మాన్మయా పరేణ స్వామినా అధిష్ఠాత్రా కృతాకృతఫలసాక్షిభూతేన భోక్త్రా భవితవ్యం పురస్యేవ రాజ్ఞా . యది నాష్మైతత్సంహతకార్యస్య పరార్థత్వం , పరార్థినం మాం చేతనం త్రాతారమంతరేణ భవేత్ , పురపౌరకార్యమివ తత్స్వామినం . అథ కోఽహం కింస్వరూపః కస్య వా స్వామీ ? యద్యహం కార్యకరణసంఘాతమనుప్రవిశ్య వాగాద్యభివ్యాహృతాదిఫలం నోపలభేయ రాజేవ పురమావిశ్యాధికృతపురుషకృతాకృతాదిలక్షణం , న కశ్చిన్మాం అయం సన్ ఏవంరూపశ్చ ఇత్యధిగచ్ఛేద్విచారయేత్ . విపర్యయే తు, యోఽయం వాగాద్యభివ్యాహృతాదీదమితి వేద, స సన్ వేదనరూపశ్చ ఇత్యధిగంతవ్యోఽహం స్యాం , యదర్థమిదం సంహతానాం వాగాదీనామభివ్యాహృతాది . యథా స్తంభకుడ్యాదీనాం ప్రాసాదాదిసంహతానాం స్వావయవైరసంహతపరార్థత్వం , తద్వదితి . ఏవమీక్షిత్వా అతః కతరేణ ప్రపద్యా ఇతి . ప్రపదం చ మూర్ధా చ అస్య సంఘాతస్య ప్రవేశమార్గౌ ; అనయోః కతరేణ మార్గేణేదం కార్యకరణసంఘాతలక్షణం పురం ప్రపద్యై ప్రపద్యే ఇతి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఆ విధంగా అన్నంపైన ఆధారపడిన ఇంద్రియాలు-వాటి అధిష్ఠానదేవతల సముదాయాన్ని, నగరం-పౌరులు-పాలకులు అన్న రీతిలో, సృజించినవాడై **సః** ఆ సృష్టికర్త, వాటికి తాను ప్రభువుగా **ఈక్షత** ఇలా ఆలోచించాడు. "**మత్ ఋతే** నగరానికి ప్రభువునైన నేను లేకుండా **ఇదమ్** ఈ చెప్పబోయే దేహ-ఇంద్రియాల సముదాయం **కథమ్ ను** ఏ ప్రకారంగా మనగలుగుతుంది?". ఇది (జడమైనట్టి ఈ దేహేంద్రియ సంఘాతం) దానికి భిన్నమైనట్టి దానికొరకు (జడత్వానికి భిన్నమైన చైతన్యం కొరకు) ఏర్పాటు చేయబడింది. **యది వాచాభివ్యాహృతమ్** కేవలం వాక్కు మొదలైనవి ఇంద్రియాల వ్యవహారాలు మాత్రమే. రాజు లేకుండా సామంతులు, సేవకులు సమర్పించే బహుమానాలు, స్తుతులు ఎలా నిరుపయోగాలో అదే విధంగా, ప్రభువునైన నేను లేకుండా ఈ ఇంద్రియ వృత్తులన్నీ నిరర్థకాలే ఉపయోగం లేనివే అవుతాయి. అందువలన, నగరానికి రాజులాగా, పరమేశ్వరుడను, శాసకుడను, కర్మలకు-అకర్మలకు మరియు వాటి ఫలితాలకు సాక్షిని మరియు భోక్తను అయిన నేను (ఈ దేహేంద్రియ సంఘాతంలో) ఉండి తీరాలి. ఈ దేహేంద్రియ సంఘాతమనే కార్యం ఇతరుల కొరకే అయినట్లైతే, ప్రభువులేకుండా నగరం-పౌరులు-వారి వృత్తులు ఉన్నట్లుగా, చేతన స్వరూపుడనై ఆ ఇంద్రియాది సంఘాతం ద్వారా భోగించేవాడినైన నేను లేకుండా ఇతరుల కొరకే ఏర్పడితే, **అథః** అప్పుడు **కః అహమ్** నేను ఎవరు? ఎవరికి నేను ఈశ్వరుడను? (దేహేంద్రియ సంఘాతంలో నేను ఉండి తీరాలి. అప్పుడే నేను ఆ సంఘాతంలో జరిగే కర్మలకు, జరగని కర్మలకు వాటి వాటి ఫలాలకు సాక్షిగా ఉండి, ఆ దేహేంద్రియ సంఘాతం ద్వారా ఆయా సుఖఃదుఃఖాది ఫలాలను అనుభవిస్తాను. అలా కాకుండా, వేరే ఇంకెవరో ఆ దేహేంద్రియ సంఘాతానికి ప్రభువైతే లేదా అలాంటి ప్రభువనే వాడే లేకుండా దేహేంద్రియ సంఘాతం మనుగడ సాగించేటట్లైతే, అటువంటి సంఘాతానికి నేను ఏమీ కాకుండా అయిపోతాను. నా ఈశ్వరత్వం ఎవరి మీదా ఉండదు. ఈ విధంగా సృష్టికర్త ఆలోచించాడు అని అభిప్రాయం). దేహేంద్రియ సంఘాతాన్ని ప్రవేశించినా, నగరాన్ని ప్రవేశించిన రాజు ఎలాగైతే నగర పౌరులు చేసిన మరియు చేయని పనులను ఎలాగైతే సమీక్ష చేస్తాడో అలా, వాక్కు మొదలైనవాటి వ్యవహారాలకు నేను సాక్షిని కాకపోతే, ఎవరు కూడా నా ఉనికిని తెలుసుకోలేరు లేదా 'ఇది సత్యం. ఇది ఇలాంటిది' అని గ్రహించలేరు విచారణ చేయలేరు. దీనికి విపర్యయంగా, ఏదైతే వాక్కు మొదలైన ఇంద్రియవృత్తులు అన్నీ తన విషయాలేనని గ్రహించే చైతన్యంగా గుర్తించబడుతోందో, స్తంభాలు గోడలతో కూడిన భవనం వాటికి అన్యమైన యజమాని కొరకు ఉన్నట్లుగా, దేనికొరకైతే వాక్కు మొదలైన దేహేంద్రియ సంఘాతాలు వాటికి అన్యమైన చైతన్యం కొరకు ఉన్నాయో, ఆ

'అది' నేనే అయిఉండాలి అని (సృష్టికర్త భావించాడని) అర్థం చెప్పుకోవచ్చు. ఈ విధంగా ఆలోచించిన తర్వాత, **కతరేణ ప్రపద్యా** (ఆ దేహేంద్రియ సంఘాతంలోకి) ఎలా ప్రవేశించాలి **ఇతి** అని **స ఈక్షత** అతడు (సృష్టికర్త) ఆలోచించాడు. ఆ దేహేంద్రియ సంఘాతాన్ని ప్రవేశించేందుకు ఉన్న పాదాగ్రం మరియు శీర్షం (నడినెత్తి) అన్న రెండు మార్గాలలో ఏ మార్గంలో కార్యకరణ సంఘాత లక్షణం గలిగిన నగరాన్ని **ప్రపద్యై** ('ప్రపద్యేయమ్' అని గ్రహించవచ్చు) ప్రవేశించాలి అని ఆలోచన చేశాడు.

స ఏతమేవ సీమానం విదార్యైతయా ద్వారా ప్రాపద్యత | సైషా విదృతిర్నామ ద్వాస్తదేతన్నాన్దనమ్|
తస్య త్రయ ఆవసథాస్త్రయః స్వప్నా అయమావసథోఽయమావసథోఽయమావసథ ఇతి ||
|| 1.3.12 ||

అతడు (సృష్టికర్త) ఈ హద్దుని (కపాల శీర్షాన్ని) చీల్చుకుని ఆ మార్గం ద్వారా ప్రవేశించాడు. విదృతి అనే పేరు కలిగిన అది అతని ఆనందమే. మూడు సుషుప్తులు అతని యొక్క మూడు నివాస స్థానాలు. ఇది ఒక నివాస స్థానం. ఇది ఒక నివాస స్థానం. ఇది ఒక నివాస స్థానం.

<u>శంకరుల భాష్యం</u>

ఏవమీక్షిత్వా న తావన్మద్భృత్యస్య ప్రాణస్య మమ సర్వార్థాధికృతస్య ప్రవేశమార్గేణ ప్రపదాభ్యామధః ప్రపద్యే . కిం తర్హి, పారిశేష్యాదస్య మూర్ధానం విదార్య ప్రపద్యే ఇతి లోక ఇవ ఈక్షితకారీ య స్రష్టేశ్వరః, స ఏతమేవ మూర్ధసీమానం కేశవిభాగావసానం విదార్య చ్ఛిద్రం కృత్వా ఏతయా ద్వారా మార్గేణ ఇమం కార్యకారణసంఘాతం ప్రాపద్యత ప్రవివేశ . సేయం హి ప్రసిద్ధా ద్వాః, మూర్ధ్ని తైలాదిధారణకాలే అంతస్తద్రసాదిసంవేదనాత్ . సైషా విదృతిః విదారితత్వాద్విదృతిర్నామ ప్రసిద్ధా ద్వాః . ఇతరాణి తు శ్రోత్రాదిద్వారాణి భృత్యాదిస్థానీయసాధారణమార్గత్వాన్న సమృద్ధీని నానందహేతూని . ఇదం తు ద్వారం పరమేశ్వరస్యైవ కేవలస్యేతి . తదేతత్ నాందనం నందనమేవ . నాందనమితి దైర్ఘ్యం ఛాందసం . నందత్యనేన ద్వారేణ గత్వా పరస్మిన్బ్రహ్మణీతి . తస్యైవం సృష్ట్వా ప్రవిష్టస్యానేన జీవేనాత్మనా రాజ్ఞ ఇవ పురం , త్రయ ఆవసథాః — జాగరితకాలే ఇంద్రియస్థానం దక్షిణం చక్షుః, స్వప్నకాలే అంతర్మనః, సుషుప్తికాలే హృదయాకాశ ఇత్యేతే ; వక్ష్యమాణా వా త్రయ ఆవసథాః — పితృశరీరం మాతృగర్భాశయః స్వం చ శరీరమితి . త్రయః స్వప్నా జాగ్రత్స్వప్నసుషుప్త్యాఖ్యాః . నను జాగరితం ప్రబోధరూపత్వాన్న స్వప్నః . నైవం ; స్వప్న ఏవ . కథం ? పరమార్థస్వాత్మప్రబోధాభావాత్ స్వప్నవదసద్వస్తుదర్శనాచ్చ . అయమేవ ఆవసథశ్చక్షుర్దక్షిణం ప్రథమః . మనోఽన్తరం ద్వితీయః . హృదయాకాశస్తృతీయః . అయమావసథః ఇత్యుక్తానుకీర్తనమేవ . తేషు హ్యయమావసథేషు పర్యాయేణాత్మభావేన వర్తమానోఽవిద్యయా దీర్ఘకాలం గాఢం ప్రసుప్తః స్వాభావిక్యా, న ప్రబుధ్యతేఽనేకశతసహస్రానర్థసంనిపాదజదుఃఖముద్గరాభిఘాతానుభవైరపి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అలా అయితే, నాచే అధికృతం చేయబడిన నా సేవకుడైన ప్రాణం ప్రవేశించిన క్రింది మార్గంలో నేను ప్రవేశించరాదు అని ఆలోచించింది. మరి ఇంకేం చేయాలి (ఏ మార్గంలో ప్రవేశించాలి)? మిగిలిన ప్రయత్నంగా కపాల శీర్షాన్ని చీల్చుకొని ప్రవేశిస్తా అని అనుకొన్నది. అంటే లోకులు ఎలాగైతే తాము అనుకొన్నదాన్ని చేస్తారో అలా, **స ఏతమ్ ఏవ సీమానమ్** సృష్టికర్త ఈ విధంగానే కపాల శీర్షపు హద్దును, ఎక్కడ కేశాలు రెండుగా విడివడిపోవడం ముగుస్తుందో అక్కడ **విదార్య** చీలికను చేసి, అంటే చీల్చుకొని, **ఏతయా ద్వారా** ఈ మార్గం ద్వారా ఈ కార్యకారణ సంఘాతమైన దేహాన్ని అంటే ఈ ప్రపంచాన్ని **ప్రాపద్యత** ప్రవేశించాడు. ఏ స్థానంలోనైతే తైలాన్ని ధరిస్తే దాని సారం నోటియందు అనుభవానికి వస్తోందో ఆ ప్రసిద్ధి చెందిన స్థానమే ఇది. (దీనినే మన సాంప్రదాయంలో 'మాడు' అని అంటారు. ఈ మాడు ప్రదేశంలో పర్వదినాల సందర్భంగా నూనెను అంటినప్పుడు దానిసారభూతమైనది అంగిలిలో అనుభవానికి వస్తుంది. ఆ అనుభవాన్నే శంకరులు ఇక్కడ సూచిస్తున్నారు). **సా ఏషా ద్వాః** ఆ ఈ మార్గమే **విదృతిః నామః** చీల్చబడినది కాబట్టి విదృతిగా ప్రసిద్ధమైనది ('విదృతి' అన్నది 'దృ విదారణే' అంటే చీల్చుట అనే అర్థాన్నిచ్చే 'దృ' ధాతువు యొక్క రూపం). మిగిలిన శ్రోతం మొదలైన మార్గాలు (సృష్టికర్తకు) సేవకులైన దేవతలకు స్థావరాలు సాధారణ మార్గాలైనందున గొప్పవి కావు, ఆనందహేతువులు కావు. ఈ మార్గం అయితే (ఈ కపాల శీర్షమైతే) కేవలం ఒక్క పరమేశ్వరునిది మాత్రమే. **తత్** కాబట్టి **ఏతత్ నాన్దనమ్** ఇది ఆనందాన్ని కలిగించేది. 'నాన్దనమ్' అంటే 'నన్దనమ్' అనియే. 'నాన్దనమ్' లోని దీర్ఘం వైదిక ఛందస్సులో సమ్మతమే. ఈ మార్గం ద్వారా పరబ్రహ్మాన్ని చేరడం ఆనందాన్ని కలిగిస్తుంది కాబట్టి దీనిని 'నన్దనమ్' అన్నారు. ప్రభువు నగరాన్ని ప్రవేశించినట్లుగా, ఆ విధంగా సృష్టించి జీవునిగా ప్రవేశించిన **తస్య** ఆ పరమాత్మకు **త్రయ ఆవసథాః** జాగ్రత్తులో ఇంద్రియస్థానమైన కుడి కన్ను, స్వప్నకాలంలో లోపలి మనసు, సుషుప్తికాలంలో హృదయాకాశం అనే మూడు స్థానాలు ఉన్నాయి. లేదా పితృ శరీరం, మాతృ గర్భాశయం, తన శరీరం అని చెప్పబోయే మూడు స్థానాలు. జాగ్రత్, స్వప్న, సుషుప్తులు అనబడేవి (పరమేశ్వరునికి) మూడు స్వప్నావస్థలు.

<u>సందేహం</u> :- చైతన్యరూపమైన జాగ్రత్తు స్వప్నం కాదు కదా?

<u>సమాధానం</u>:- కాదు. అది స్వప్నమే.

<u>సందేహం</u> :- ఎలా?

<u>సమాధానం</u> :- ఎందుకంటే తన ఆత్మయొక్క యదార్థమైన జ్ఞానం లేకపోవడం చేత, స్వప్నంలో వలె అసత్ వస్తువును దర్శిస్తున్నందు చేత.

అయమ్ ఇది, ఈ కుడి కన్ను మొదటి **ఆవసథః** నివాస స్థానం. లోపలి మనస్సు రెండవది. హృదయాకాశం మూడవది. ఇది నివాస స్థానమని మరలా మరలా చెప్పడం దాని ప్రాముఖ్యతను తెలియపరచడం కోసమే. ఆ నివాసస్థానాలలో ఒకదాని తర్వాత ఒకటిగా అవియే తన ఆత్మస్వరూపమనే స్వభావం కల అజ్ఞానస్థితిలో చాలాకాలం నిద్రిస్తూ, వందలవేల ఆపదలచేత జనించే దుఃఖాలను, ముళ్ళగదచే కొట్టబడినట్లుగా, పొందుతూ కూడా తెలివి లేకుండా పడియున్నాడు.

స జాతో భూతాన్యభివ్యైఖ్యత్కిమిహాన్యం వావదిషదితి |

స ఏతమేవ పురుషం బ్రహ్మ తతమమపశ్యదిదమదర్శమితీ3 || || 1.3.13 ||

అతడు (సృష్టికర్త) జన్మించి ప్రాణులుగా విస్తరించాడు. ఇక్కడ (ఇది తప్ప) మరే ఇతరాన్నీ చెప్పడంలేదు. అతడే ఈ పురుషుడిని బ్రహ్మగా అనుభవానికి తెచ్చుకొని 'దీనిని నేను దర్శించాను' అని అనుకొంటున్నాడు.

శంకరుల భాష్యం

స జాతః శరీరే ప్రవిష్టో జీవాత్మనా భూతాని అభివ్యైఖ్యత్ వ్యాకరోత్ . స కదాచిత్పరమకారుణికేన ఆచార్యేణాత్మజ్ఞానప్రబోధకృచ్ఛబ్దికాయాం వేదాంతమహాభేర్యాం తత్కర్ణమూలే తాడ్యమానాయాం , ఏతమేవ సృష్ట్యాదికర్తృత్వేన ప్రకృతం పురుషం పురి శయానమాత్మానం బ్రహ్మ బృహత్ తతమం తకారేణైకేన లుప్తేన తతతమం వ్యాప్తతమం పరిపూర్ణమాకాశవత్ ప్రత్యబుధ్యత అపశ్యత్ . కథం ? ఇదం బ్రహ్మ మమ ఆత్మనః స్వరూపమదర్శం దృష్టవానస్మి . అహో ఇతి . విచారణార్థా ప్లుతిః పూర్వం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

స జాతః శరీరంలో జీవాత్మగా ప్రవేశించి **భూతాని** ప్రాణులుగా **అభివ్యైఖ్యత్** విస్తరించాడు. **స** అతడు ఒకానొకప్పుడు పరమ దయామయుడైన గురువుచేత తనలోని ఆత్మజ్ఞానాన్ని మేల్కొల్పడానికై ఉపనిషద్వాక్యాలనే మహాభేరి తన చెవులవద్ద మ్రోగించబడగా, ఆ జీవాత్మ **ఏతమ్ ఏవ పురుషమ్** ఈ పురుషుడినే - సృష్టికర్తగా ప్రస్తుతం విచారణ చేయబడే పురుషుడినే, పురంలో (తన హృదయమనే పురంలో) నివసించే పురుషుడినే – అని తనని తాను **బ్రహ్మ** సర్వోన్నతుడైన వానిగా (బ్రహ్మగా) **అపశ్యత్** దర్శించాడు. **తతమమ్** లుప్తమైన త-కారాన్ని చేర్చగా ఏర్పడిన **తతతమమ్** పదానికి విస్తృతంగా పూర్తిగా ఆకాశంలాగా వ్యాప్తిచెందినది అని అర్థం. ఏమని (దర్శించాడు)? **ఇదమ్** ఈ బ్రహ్మ నా ఆత్మస్వరూపమేనని **అదర్శమ్** దర్శించగలిగాను. ఆహ్! అని. ఇతీ3 అన్నప్పుడు ఇ-కార ప్లుతం ఆలోచనను సూచిస్తోంది. {మొదట బ్రహ్మన్ని సంపూర్ణంగా తెలుసుకొన్నానా లేదా అని ఆలోచన చేశాడు. తరువాత బ్రహ్మన్ని సంపూర్ణంగా గ్రహించాను అని నిశ్చయించుకొన్నాడు. ఈ నిశ్చయం అతనికి పూర్తి తృప్తిని కలిగించింది. ఈ భావననే ఆహ్ అన్నధోరణిలో ప్లుతం సూచిస్తుంది. – స్వామి గంభీరానంద} (ఒక్క మాత్ర నిడివి గల అ-హ్రస్వం, రెండుమాత్రల నిడివి గల ఆ-దీర్ఘం, మూడు మాత్రల నిడివి గల ఆ3-ప్లుతం).

తస్మాదిదంద్రో నామేదంద్రో హ వై నామ తమిదంద్రం సంతమింద్ర ఇత్యాచక్షతే పరోక్షేణ | పరోక్షప్రియా ఇవ హి దేవాః పరోక్షప్రియా ఇవ హి దేవాః || || 1.3.14 ||

|| ఇతి తృతీయః ఖండః ||

అందువలన అతని పేరు ఇదన్ద్రుడు. నిశ్చయంగా అతని పేరు ఇదన్ద్ర అనియే. అతడు ఇదన్ద్రుడు అయినప్పటికీ పరోక్షంగా ఇన్ద్ర అని అంటున్నారు. నిజానికి దేవతలు పరోక్షాన్నే ఇష్టపడతారు. నిజానికి దేవతలు పరోక్షాన్నే ఇష్టపడతారు.

<u>శంకరుల భాష్యం</u>

యస్మాదిదమిత్యేవ యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ సర్వాంతరమపశ్యత్ న పరోక్షేణ, తస్మాత్ ఇదం పశ్యతీతి ఇదంద్రో నామ పరమాత్మా . ఇదంద్రో హ వై నామ ప్రసిద్ధో లోకే ఈశ్వరః . తం ఏవం ఇదంద్రం సంతం ఇంద్ర ఇతి పరోక్షేణ పరోక్షాభిధానేన ఆచక్షతే బ్రహ్మవిదః సంవ్యవహారార్థం పూజ్యతమత్వాత్ప్రత్యక్షనామగ్రహణభయాత్ . తథా హి పరోక్షప్రియాః పరోక్షనామగ్రహణప్రియా ఇవ ఏవ హి యస్మాత్ దేవాః . కిముత సర్వదేవానామపి దేవో మహేశ్వరః . ద్విర్వచనం ప్రకృతాధ్యాయపరిసమాప్త్యర్థం ..

ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యస్య శ్రీగోవిందభగవత్పూజ్యపాదశిష్యస్య శ్రీమచ్ఛంకరభగవతః కృతౌ ఐతరేయోపనిషద్భాష్యే ప్రథమోఽధ్యాయః ..

.. ఇతి తృతీయఖండభాష్యం ..

<u>శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం</u>

తస్మాత్ ఈ విధంగా అపరోక్షమైన బ్రహ్మను సాక్షాత్తుగా అంతటా దర్శించడం చేత [‘యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః’ (బృ.ఉ. 3-4-1)], బ్రహ్మమును ‘ఇది’ అన్నట్లుగా నేరుగా దర్శించినందు చేత, **ఇదన్ద్రః నామ** పరమాత్మకు ఇదన్ద్రుడు అని పేరు. ఈశ్వరునికి **ఇదన్ద్రః హ వై నామ** ఇదన్ద్ర అన్న పేరు లోకంలో ప్రసిద్ధమైనది. **తమ్ ఇదన్ద్రమ్ సన్తమ్** ఆవిధంగా ఇదన్ద్రుడైన అతనిని బ్రహ్మవేత్తలు, పూజనీయుడైనందున నేరుగా పేరుపెట్టి పిలవడానికి భయపడినవారై వ్యవహారాలలో **ఇన్ద్రః ఇతి** ఇన్ద్రుడు అని **పరోక్షేణ** పరోక్షంగా (మారు పేరుతో) **ఆచక్షతే** సంబోధిస్తారు. అందుచేత, **పరోక్షప్రియాః ఇవ హి** పరోక్షమైన పేరును స్వీకరించడాన్నే దేవతలు ఇష్టపడుతారు. ఇక సకల దేవతలకే దైవమైన మహేశ్వరుని గురించి చెప్పేదేముంది. రెండు మార్లు చెప్పడం ప్రస్తుత అధ్యాయ సమాప్తిని సూచిస్తోంది.

.. ఇది శ్రీమత్ పరమహంసపరివ్రాజకాచార్యులైన శ్రీ గోవింద భగవత్పూజ్యపాదుల వారి శిష్యులైన శ్రీమత్ శంకరభగత్పాదుల వారిచే చేయబడిన ఐతరేయోపనిషత్తులోని ప్రథమ అధ్యాయ భాష్యానికి తెలుగు అనువాదం ..

ద్వితీయః అధ్యాయః

చతుర్థః ఖండః

శంకరుల ఉపక్రమ భాష్యం

అస్మిన్నధ్యాయే ఏష వాక్యార్థః — జగదుత్పత్తిస్థితిప్రలయకృదసంసారీ సర్వజ్ఞః సర్వశక్తిః సర్వవిత్సర్వమిదం జగత్స్వతోఽన్యద్వస్త్వంతరమనుపాదాయైవ ఆకాశాదిక్రమేణ సృష్ట్వా స్వాత్మప్రబోధనార్థం సర్వాణి చ ప్రాణాదిమచ్ఛరీరాణి స్వయం ప్రవివేశ ; ప్రవిశ్య చ స్వమాత్మానం యథాభూతమిదం బ్రహ్మాస్మీతి సాక్షాత్ప్రత్యబుధ్యత ; తస్మాత్స ఏవ సర్వశరీరేష్వేక ఏవాత్మా, నాన్య ఇతి . అన్యోఽపి 'స మ ఆత్మా బ్రహ్మాస్మీత్యేవం విద్యాత్' ఇతి 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' (ఐ. ఉ. 1 . 1 . 1) 'బ్రహ్మ తతమం' (ఐ. ఉ. 1 . 3 . 13) ఇతి చోక్తం . అన్యత్ర చ సర్వగతస్య సర్వాత్మనో వాలాగ్రమాత్రమప్యప్రవిష్టం నాస్తీతి కథం సీమానం విదార్య ప్రాపద్యత పిపీలికేవ సుషిరం ? నన్వత్యల్పమిదం చోద్యం . బహు చాత్ర చోదయితవ్యం . అకరణః సన్నీక్షత . అనుపాదాయ కించిల్లోకానసృజత . అద్భ్యః పురుషం సముద్ధృత్యామూర్ఛయత్ . తస్యాభిధ్యానాన్ముఖాది నిర్భిన్నం ముఖాదిభ్యశ్చాగ్న్యాదయో లోకపాలాః . తేషాం చాశనాయాదిసంయోజనం తదాయతనప్రార్థనం తదర్థం గవాదిప్రదర్శనం తేషాం చ యథాయతనప్రవేశనం సృష్టస్యాన్నస్య పలాయనం వాగాదిభిస్తజ్జిఘృక్షేతి . ఏతత్సర్వం సీమావిదారణప్రవేశసమమేవ ..

అస్తు తర్హి సర్వమేవేదమనుపపన్నం . న, అత్రాత్మావబోధమాత్రస్య వివక్షితత్వాత్సర్వోఽయమర్థవాద ఇత్యదోషః . మాయావివద్వా ; మహామాయావీ దేవః సర్వజ్ఞః సర్వశక్తిః సర్వమేతచ్చకార సుఖావబోధప్రతిపత్త్యర్థం లోకవదాఖ్యాయికాదిప్రపంచ ఇతి యుక్తతరః పక్షః . న హి సృష్ట్యాఖ్యాయికాదిపరిజ్ఞానాత్కించిత్ఫలమిష్యతే . ఐకాత్మ్యస్వరూప పరిజ్ఞానాత్తు అమృతత్వం ఫలం సర్వోపనిషత్ప్రసిద్ధం . స్మృతిషు చ గీతాద్యాసు 'సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరం' (భ. గీ. 13 . 27) ఇత్యాదినా . నను త్రయ ఆత్మానో భోక్తా కర్తా సంసారీ జీవ ఏకః సర్వలోకశాస్త్రప్రసిద్ధః . అనేకప్రాణికర్మఫలోపభోగ యోగ్యానేకాధిష్ఠానవల్లోకదేహనిర్మాణేన లింగేన యథాశాస్త్రప్రదర్శితేన పురప్రాసాదాదినిర్మాణలింగేన తద్విషయకౌశలజ్ఞానవాంస్తత్కర్తా తక్షాదిరివ ఈశ్వరః సర్వజ్ఞో జగతః కర్తా ద్వితీయశ్చేతన ఆత్మా అవగమ్యతే . 'యతో వాచో నివర్తంతే' (తై. ఉ. 2 . 4 . 1) 'నేతి నేతి' (బృ. ఉ. 3 . 9 . 26) ఇత్యాదిశాస్త్రప్రసిద్ధ ఔపనిషదః పురుషస్తృతీయః . ఏవమేతే త్రయ ఆత్మానోఽన్యోన్యవిలక్షణాః . తత్ర కథమేక ఏవాత్మా అద్వితీయః అసంసారీతి జ్ఞాతుం శక్యతే ? తత్ర జీవ ఏవ తావత్కథం జ్ఞాయతే ? నన్వేవం జ్ఞాయతే శ్రోతా మంతా ద్రష్టా ఆదేష్టాఘోష్టా విజ్ఞాతా ప్రజ్ఞాతేతి . నను విప్రతిషిద్ధం జ్ఞాయతే యః శ్రవణాదికర్తృత్వేన అమతో మంతా అవిజ్ఞాతో విజ్ఞాతా ఇతి చ . తథా 'న మతేర్మంతారం మన్వీథా న విజ్ఞాతేర్విజ్ఞాతారం విజానీయాః' (బృ. ఉ. 3 . 4 . 2) ఇత్యాది చ . సత్యం విప్రతిషిద్ధం , యది ప్రత్యక్షేణ జ్ఞాయేత సుఖాదివత్ . ప్రత్యక్షజ్ఞానం చ నివార్యతే 'న మతేర్మంతారం' (బృ. ఉ. 3 . 4 . 2) ఇత్యాదినా . జ్ఞాయతే తు శ్రవణాదిలింగేన ; తత్ర కుతో విప్రతిషేధః ? నను శ్రవణాదిలింగేనాపి కథం జ్ఞాయతే, యావతా యదా శృణోత్యాత్మా శ్రోతవ్యం శబ్దం , తదా తస్య శ్రవణక్రియయైవ వర్తమానత్వాన్మననవిజ్ఞానక్రియే న సంభవత ఆత్మని పరత్ర వా . తథా అన్యత్రాపి మననాదిక్రియాసు . శ్రవణాదిక్రియాశ్చ స్వవిషయేష్వేవ . న హి మంతవ్యాదన్యత్ర మంతుః మననక్రియా సంభవతి . నను మనసః సర్వమేవ మంతవ్యం . సత్యమేవం ; తథాపి సర్వమపి మంతవ్యం మంతారమంతరేణ న మంతుం శక్యం . యద్యేవం కిం స్యాత్ ? ఇదమత్ర స్యాత్ — సర్వస్య యోఽయం మంతా, స మంత్రైవేతి న స మంతవ్యః స్యాత్ . న చ ద్వితీయో మంతుర్మంతాస్తి . యదా స ఆత్మనైవ మంతవ్యః, తదా యేన చ మంతవ్య ఆత్మా ఆత్మనా, యశ్చ మంతవ్య ఆత్మా, తౌ ద్వౌ ప్రసజ్యేయాతాం . ఏక ఏవ ఆత్మా ద్విధా మంతృమంత వ్యత్వేన ద్విశకలీభవేద్వంశాదివత్ , ఉభయథాప్యనుపపత్తిరేవ . యథా

ప్రదీపయోః ప్రకాశ్యప్రకాశకత్వానుపపత్తిః, సమత్వాత్ , తద్వత్ . న చ మంతుర్మంతవ్యే మననవ్యాపారశూన్యః కాలేఽస్త్యాత్మమననాయ . యదాపి లింగేనాత్మానం మనుతే మంతా, తదాపి పూర్వవదేవ లింగేన మంతవ్య ఆత్మా, యశ్చ తస్య మంతా, తౌ ద్వౌ ప్రసజ్యేయాతాం ; ఏక ఏవ వా ద్విధేతి పూర్వోక్తో దోషః . న ప్రత్యక్షేణ, నాప్యనుమానేన జ్ఞాయతే చేత్ , కథముచ్యతే 'స మ ఆత్మేతి విద్యాత్' (కౌ. ఉ. 3 . 9) ఇతి, కథం వా శ్రోతా మంతేత్యాది ? నను శ్రోతృత్వాదిధర్మవానాత్మా, అశ్రోతృత్వాది చ ప్రసిద్ధమాత్మనః ; కిమత్ర విషమం పశ్యసి ? యద్యపి తవ న విషమం ; తథాపి మమ తు విషమం ప్రతిభాతి . కథం ? యదాసౌ శ్రోతా, తదా న మంతా ; యదా మంతా, తదా న శ్రోతా . తత్రైవం సతి, పక్షే శ్రోతా మంతా, పక్షే న శ్రోతా నాపి మంతా . తథా అన్యత్రాపి చ . యదైవం , తదా శ్రోతృత్వాదిధర్మవానాత్మా అశ్రోతృత్వాదిధర్మవాన్వేతి సంశయస్థానే కథం తవ న వైషమ్యం ? యదా దేవదత్తో గచ్ఛతి, తదా న స్థాతా, గంతైవ . యదా తిష్ఠతి, న గంతా, స్థాతైవ ; తదాస్య పక్ష ఏవ గంతృత్వం స్థాతృత్వం చ, న నిత్యం గంతృత్వం స్థాతృత్వం వా, తద్వత్ . తథైవాత్ర కాణాదాదయః పశ్యంతి . పక్షప్రాప్తేనైవ శ్రోతృత్వాదినా ఆత్మోచ్యతే శ్రోతా మంతేత్యాదివచనాత్ . సంయోగజత్వమయౌగపద్యం చ జ్ఞానస్య హ్యాచక్షతే . దర్శయంతి చ అన్యత్రమనా అభూవం నాదర్శం ఇత్యాది యుగపజ్జ్ఞానానుత్పత్తిర్మనసో లింగమితి చ న్యాయ్యం . భవత్వేవం కిం తవ నష్టం యద్యేవం స్యాత్ ? అస్త్వేవం తవేష్టం చేత్ ; శ్రుత్యర్థస్తు న సంభవతి . కిం న శ్రోతా మంతేత్యాదిశ్రుత్యర్థః ? న, న శ్రోతా న మంతేత్యాదివచనాత్ . నను పాక్షికత్వేన ప్రత్యుక్తం త్వయా ; న, నిత్యమేవ శ్రోతృత్వాద్యభ్యుపగమాత్ , 'న హి శ్రోతుః శ్రుతేర్విపరిలోపో విద్యతే' (బృ. ఉ. 4 . 3 . 27) ఇత్యాదిశ్రుతేః . ఏవం తర్హి నిత్యమేవ శ్రోతృత్వాద్యభ్యుపగమే, ప్రత్యక్షవిరుద్ధా యుగపజ్జ్ఞానోత్పత్తిః అజ్ఞానాభావశ్చాత్మనః కల్పితః స్యాత్ . తచ్చానిష్టమితి . నోభయదోషోపపత్తిః, ఆత్మనః శ్రుత్యాదిశ్రోతృత్వాదిధర్మవత్త్వశ్రుతేః . అనిత్యానాం మూర్తానాం చ చక్షురాదీనాం దృష్ట్యాద్యనిత్యమేవ సంయోగవియోగధర్మిణాం . యథా అగ్నేర్జ్వలనం తృణాదిసంయోగజత్వాత్ , తద్వత్ . న తు నిత్యస్యామూర్తస్యాసంయోగవిభాగధర్మిణః సంయోగజ దృష్ట్యాద్యనిత్యధర్మవత్త్వం సంభవతి . తథా చ శ్రుతిః 'న హి ద్రష్టుర్దృష్టేర్విపరిలోపో విద్యతే' (బృ. ఉ. 4 . 3 . 23) ఇత్యాద్యా . ఏవం తర్హి ద్వే దృష్టీ చక్షుషోఽనిత్యా దృష్టిః, నిత్యా చాత్మనః . తథా చ ద్వే శ్రుతీ శ్రోత్రస్యానిత్యా, నిత్యా చాత్మస్వరూపస్య . తథా ద్వే మతీ విజ్ఞాతీ బాహ్యాబాహ్యే . ఏవం హ్యేవ చేయం శ్రుతిరుపపన్నా భవతి — 'దృష్టేర్ద్రష్టా శ్రుతేః శ్రోతా' ఇత్యాద్యా . లోకేఽపి ప్రసిద్ధం చక్షుషస్తిమిరాగమాపాయయోః నష్టా దృష్టిః జాతా దృష్టిః ఇతి చక్షుర్దృష్టేరనిత్యత్వం . తథా చ శ్రుతిమత్యాదీనామాత్మదృష్ట్యాదీనాం చ నిత్యత్వం ప్రసిద్ధమేవ లోకే . వదతి హ్యుద్ధృతచక్షుః స్వప్నేఽద్య మయా భ్రాతా దృష్ట ఇతి . తథా అవగతబాధిర్యః స్వప్నే శ్రుతో మంత్రోఽద్యేత్యాది . యది చక్షుఃసంయోగజైవాత్మనో నిత్యా దృష్టిస్తన్నాశే నశ్యేత్ , తదా ఉద్ధృతచక్షుః స్వప్నే నీలపీతాది న పశ్యేత్ . 'న హి ద్రష్టుర్దృష్టేః' (బృ. ఉ. 4 . 3 . 23) ఇత్యాద్యా చ శ్రుతిః అనుపపన్నా స్యాత్ . 'తచ్చక్షుః పురుషే యేన స్వప్నం పశ్యతి' ఇత్యాద్యా చ శ్రుతిః . నిత్యా ఆత్మనో దృష్టిర్బాహ్యానిత్యదృష్టేర్గ్రాహికా . బాహ్యదృష్టేశ్చ ఉపజనాపాయాద్యనిత్యధర్మవత్త్వాత్ గ్రాహికాయా ఆత్మదృష్టేస్తద్వదవభాసత్వమనిత్యత్వాది భ్రాంతినిమిత్తం లోకస్యేతి యుక్తం . యథా భ్రమణాదిధర్మవదలాతాదివస్తువిషయదృష్టిరపి భ్రమతీవ, తద్వత్ . తథా చ శ్రుతిః 'ధ్యాయతీవ లేలాయతీవ' (బృ. ఉ. 4 . 3 . 7) ఇతి . తస్మాదాత్మదృష్టేర్నిత్యత్వాన్న యౌగపద్యమయౌగపద్యం వా అస్తి . బాహ్యానిత్యదృష్ట్యుపాధివశాత్తు లోకస్య తార్కికాణాం చ ఆగమసంప్రదాయవర్జితత్వాత్ అనిత్యా ఆత్మనో దృష్టిరితి భ్రాంతిరుపపన్నైవ . జీవేశ్వరపరమాత్మభేదకల్పనా చ ఏతన్నిమిత్తైవ . తథా అస్తి, నాస్తి, ఇత్యాద్యాశ్చ యావంతో వాఙ్మనసయోర్భేదా యత్రైకం భవంతి, తద్విషయాయా నిత్యాయా దృష్టేర్నిర్విశేషాయాః . అస్తి నాస్తి, ఏకం నానా, గుణవదగుణం , జానాతి న జానాతి, క్రియావదక్రియం , ఫలవదఫలం , సబీజం నిర్బీజం , సుఖం దుఃఖం , మధ్యమమధ్యం , శూన్యమశూన్యం , పరోఽహమన్యః, ఇతి వా సర్వవాక్ప్రత్యయాగోచరే స్వరూపే యో వికల్పయితుమిచ్ఛతి, స నూనం ఖమపి చర్మవద్వేష్టయితుమిచ్ఛతి, సోపానమివ చ పద్భ్యామారోఢుం ; జలే ఖే చ మీనానాం వయసాం చ పదం దిదృక్షతే ; 'నేతి నేతి'

(బృ. ఉ. 3 . 9 . 26) 'యతో వాచో నివర్తంతే' (తై. ఉ. 2 . 4 . 1) ఇత్యాదిశ్రుతిభ్యః, 'కో అద్ధా వేద' (ఋ. సం. 1 . 30 . 6) ఇత్యాదిమంత్రవర్ణాత్ ..

కథం తర్హి తస్య స మ ఆత్మేతి వేదనం ; బ్రూహి కేన ప్రకారేణ తమహం స మ ఆత్మేతి విద్యాం . అత్రాఖ్యాయికామాచక్షతే — కశ్చిత్కిల మనుష్యో ముగ్ధః కైశ్చిదుక్తః కస్మింశ్చిదపరాధే సతి ధిక్త్వాం నాసి మనుష్య ఇతి . స ముగ్ధతయా ఆత్మనో మనుష్యత్వం ప్రత్యాయయితుం కంచిదుపేత్యాహ — బ్రవీతు భవాన్కోఽహమస్మీతి . స తస్య ముగ్ధతాం జ్ఞాత్వా ఆహ — క్రమేణ బోధయిష్యామీతి . స్థావరాద్యాత్మభావమపోహ్య న త్వమమనుష్య ఇత్యుక్త్వోపరరామ . స తం ముగ్ధః ప్రత్యాహ — భవాన్మాం బోధయితుం ప్రవృత్తస్తూష్ణీం బభూవ, కిం న బోధయతీతి . తాదృగేవ తద్భవతో వచనం . నాస్యమనుష్య ఇత్యుక్తేఽపి మనుష్యత్వమాత్మనో న ప్రతిపద్యతే యః, స కథం మనుష్యోఽసీత్యుక్తోఽపి మనుష్యత్వమాత్మనః ప్రతిపద్యేత ? తస్మాద్యథాశాస్త్రోపదేశ ఏవాత్మావబోధవిధిః, నాన్యః . న హ్యగ్నేర్దాహ్యం తృణాది అన్యేన కేనచిద్దగ్ధుం శక్యం . అత ఏవ శాస్త్రమాత్మస్వరూపం బోధయితుం ప్రవృత్తం సత్ అమనుష్యత్వప్రతిషేధేనైవ 'నేతి నేతి' (బృ. ఉ. 3 . 9 . 26) ఇత్యుక్త్వోపరరామ . తథా 'అనంతరమబాహ్యం' (బృ. ఉ. 2 . 5 . 19)(బృ. ఉ. 3 . 8 . 8) 'అయమాత్మా బ్రహ్మ సర్వానుభూః' (బృ. ఉ. 2 . 5 . 19) ఇత్యనుశాసనం ; 'తత్త్వమసి' (ఛా. ఉ. 6 . 8 . 7) 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్' (బృ. ఉ. 2 . 4 . 14)(బృ. ఉ. 4 . 5 . 15) ఇత్యేవమాద్యపి చ . యావదయమేవ యథోక్తమిమమాత్మానం న వేత్తి, తావదయం బ్రాహ్మనిత్యదృష్టిలక్షణముపాధిమాత్మత్వేనోపేత్య అవిద్యయా ఉపాధిధర్మానాత్మనో మన్యమానో బ్రహ్మాదిస్తంబపర్యంతేషు స్థానేషు పునః పునరావర్తమానః అవిద్యాకామకర్మవశాత్సంసరతి . స ఏవం సంసరన్ ఉపాత్తదేహేంద్రియసంఘాతం త్యజతి . త్యక్త్వా అన్యముపాదత్తే . పునః పునరేవమేవ నదీస్రోతోవజ్జన్మమరణప్రబంధావిచ్ఛేదేన వర్తమానః కాభిరవస్థాభిర్వర్తతే ఇత్యేతమర్థం దర్శయంత్యాహ శ్రుతిః వైరాగ్యహేతోః —

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ముందటి అధ్యాయం యొక్క తాత్పర్యం ఇది. ఈ జగత్తు ఉత్పత్తి-స్థితి-లయాలను నిర్వర్తించే సృష్టికర్త సంసారలక్షణాలు లేకుండా, సకల జ్ఞానం కలిగి, సకల శక్తిమంతుడై, సకలాన్ని తెలిసినవాడై ఈ జగత్తును తనంత తానే ఇతర వస్తు ప్రమేయం లేకుండానే, ఆకాశం-వాయువు-అగ్ని-జలం-పృథివి అనే నిర్దిష్ట క్రమంలో సృజించి, తనను తాను తెలియడం కోసం, ప్రాణశక్తి కలిగిన సకల శరీరాలలో స్వయంగా ప్రవేశించాడు. ప్రవేశించి, 'నేను బ్రహ్మను' అనే తన యదార్థమైన స్వరూపాన్ని నేరుగా తెలుసుకొన్నాడు. అందువలన, అతడే సకల శరీరాలలో ఉన్న ఒకే ఆత్మ, (అంటే ఆత్మ తప్ప) వేరొకటి లేదని అర్థం. మరొక చోట కూడా, 'పరమాత్మ నా స్వరూపమే, నేను బ్రహ్మమునే అని తెలుసుకొని' ['స మ ఆత్మా బ్రహ్మాస్మీత్యేవం విద్యాత్' (.....)] అనీ, 'ఆత్మయే ఈ జగత్తుకు ముందు ఉన్నది' ['ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' (ఐ.ఉ. 1-1-1)]; 'వ్యాపించే వాటిల్లోకెల్లా బృహత్తరమైనది' ['బ్రహ్మ తతమం' (ఐ.ఉ. 1-3-13)] అని (ఈ ఐతరేయోపనిషత్తులోని ప్రథమ అధ్యాయం తొలి-తుది మంత్రాలలో) మరియు ఇతర ఉపనిషత్తులలో కూడా చెప్పబడింది.

సందేహం :- వెంట్రుకవాసి అంత చోటుకూడా లేకుండా సర్వత్రా వ్యాపించియున్న, సకలానికి ఆత్మయైన ఆ పరబ్రహ్మం అగ్రభాగాన్ని చీల్చుకొని, చీమ రంధ్రంలో ప్రవేశించినట్లుగా, ఏవిధంగా ప్రవేశించింది ?

సమాధానం :- ఇది చాలా చిన్న ప్రశ్న. ముఖ్యంగా ప్రశ్నించాల్సినవి అనేకం ఉన్నాయి. అవయవాలు లేకుండా ఆలోచించడం, ఇతర వస్తు ప్రమేయం లేకుండానే సృష్టి చేయడం, జలం నుండి పురుషాకారాన్ని పైకితీసి

రూపొందించడం, దాని నుండి నోరు మొదలైన చీలికలు ఏర్పడడం, వాటికి అగ్ని మొదలైన లోకపాలకుల నియామకం, వారికి ఆకలి దప్పికలను కల్పించడం, వారు తమకు ఆశ్రయస్థానాలను అర్థించడం, గోవు మొదలైన వాటిని వారికి చూపడం, వారు ఆశ్రయస్థానాలను పొందడం, సృష్టించబడిన అన్నం పారిపోవడం, దానిని గ్రహించడానికి వాక్కు మొదలైన ఇంద్రియాల ప్రయత్నం, మొదలైనవన్నీ శీర్షభాగాన్ని చీల్చుకొని పరమాత్మ ఎలా ప్రవేశించాడనే ప్రశ్నతో పాటు ఎంతగానో శోధించతగిన ప్రశ్నలు.

<u>సందేహం</u> :- అలా అయితే ఇవన్నీ పొంతనలేని కల్పనలేనా ?

<u>సమాధానం</u> :- కాదు. ఇక్కడ ఆత్మజ్ఞానాన్ని బోధించడం మాత్రమే ముఖ్యమైన ఉద్దేశ్యం కాబట్టి, ఈ అర్థవాదాలలో దోషంలేదు. (అర్థవాదం అంటే ఒక విషయాన్ని ప్రశంసించడం లేదా నిందించడం కోసం మాత్రమే చెప్పే వాక్యం. అంతేకాని, ముఖ్యమైన విషయాన్ని గురించి చెప్పే తాత్పర్యంగా దానిని గ్రహించ కూడదు. ఇక్కడ సృష్టి విషయ ప్రస్తావన ఆత్మజ్ఞానాన్ని బోధించే సందర్భంలో చేసినది మాత్రమే. ఆ సందర్భంలో చెప్పిన వాటిని ఆ సందర్భానికి తగిన సృష్టియొక్క గొప్పదనాన్ని చెప్పే అర్థవాదాలుగా మాత్రమే గ్రహించాలి కాని, సృష్టి యొక్క సమగ్ర కథనాన్ని యథాతథంగా వివరించేవిగా భావించకూడదని అభిప్రాయం. కాబట్టి, ఇక్కడ అటువంటి అర్థవాదాలు చెప్పడం దోషం కాదు). లేదా, మాయావి లాగా (సృష్టికర్త తన మాయాజాలంతో పైన చెప్పినవన్నీ చేశాడని అనుకోవచ్చు). సర్వజ్ఞుడు, సర్వశక్తి సంపన్నుడైన పరమాత్మ మహామాయవిగా (తన మాయాశక్తితో ఎటువంటి హేతువుచేతనూ వివరింపజాలని అనేక విశేషాలతో కూడిన) ఈ సకల జగత్తునూ సృష్టించాడు. అయితే, లోకంలో తేలికగా విషయం అర్థం కావడానికి విస్తరించి చెప్పడమనేది అలవాటులో ఉన్నందుచేత, ఇలా విడమరచి చెప్పడం సమంజసమే అన్నది ఒక పక్షంవారి వాదన. సృష్టిని గురించి చెప్పే వివరణలు తెలుసుకోవడం వల్ల ఏ ఫలితమూ సమకూరదు. ఆత్మస్వరూపం ఏకమనే పరిజ్ఞానం వల్లనైతే అమృతత్వం అనే ఫలం కలుగుతుంది అన్నది సకల ఉపనిషత్తులలోనూ ప్రసిద్ధమైన విషయం. భగద్గీతాది స్మృతులలో కూడా 'సకల ప్రాణులలో సమానంగా ఉండే పరమేశ్వరుడు' ['సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరం' (భ.గీ. 13-27)] అని చెప్పారు.

<u>సందేహం</u> :- ఆత్మ మూడు రకాలు కదా ! లోకులు మరియు సకల శాస్త్రాలు ప్రస్తావించే కర్తా-భోక్తా-సంసారీ అయిన జీవుడు మొదటి రకం ఆత్మ. ఇక, ఏవిధంగానైతే నగరం మరియు భవంతుల నిర్మాణాలు, ఆయా నిర్మాణవిషయాలలో కౌశల్యం మరియు వాటి గురించిన పరిజ్ఞానం కలవాడు వాటిని నిర్మించాడని సూచిస్తాయో అదేవిధంగా, అనేక ప్రాణులు వాటి కర్మఫలాలను అనుభవించేందుకు యోగ్యమైన స్థలాలైన లోకాలు మరియు శరీరాల నిర్మాణం ద్వారా, శాస్త్రం నిరూపించిన విధంగా, ఈశ్వరుని ఉనికి గోచరిస్తోంది. అట్టి ఈశ్వరునిగా, సర్వజ్ఞునిగా, జగత్తును సృష్టించే చైతన్యమే రెండవ రకం ఆత్మయని అవగాహన అవుతోంది. మరి ఇక 'దేనినుండి వాక్కు వెనుకకు మరలుతుందో' ['యతో వాచో నివర్తంతే' (తై.ఉ. 2-4- 1)]; 'ఇది కాదు, ఇది కాదు' ['నేతి నేతి' (బృ.ఉ. 3-9-26)] వంటి శాస్త్ర ప్రసిద్ధమైన ఉపనిషత్తులలో ప్రతిపాదింపబడిన పురుషతత్త్వం మూడవ రకం ఆత్మ. ఈ విధంగా ఈ మూడు రకాల ఆత్మలు ఒకదానికొకటి వేర్వేరు లక్షణాలు కలవి ఉన్నాయి. అప్పుడిక, ఆత్మ అద్వితీయమనీ, సంసార లక్షణం లేనిదనీ తెలియడం ఎలా సాధ్యమౌతుంది ?

సమాధానం :- (మీరు చెప్పిన మూడు రకాల ఆత్మలలో సృష్టికర్తైన ఈశ్వరుడిని, ఉపనిషత్తులలో ప్రతిపాదించబడిన పురుష తత్వాన్ని వదిలివేయండి. ఇక మిగిలింది జీవుడే కదా. మరి ఆ జీవుడి వరకైనా ఏమి తెలిసింది?) అపుడు జీవుడు మాత్రం ఎలా తెలియబడతాడు ?

సందేహం :- వినేవానిగా, ఆలోచించేవానిగా, చూచేవానిగా, అదేశించేవానిగా, వివిధ శబ్దాలు చేసేవానిగా, దర్శించేవానిగా, తెలుసుకొనేవానిగా (జీవాత్మ) తెలియబడటం లేదా !

సమాధానం :- శ్రవణాది కర్తృత్వాలచేత (జీవాత్మ) తెలియబడతాడు అని అనడం, 'ఆలోచనకు అందదు కాని ఆలోచిస్తాడు, తెలియబడడు కాని తెలుసుకొంటాడు' ['అమతో మన్తృ అవిజ్ఞాతో విజ్ఞాతృ' (బృ.ఉ. 3-8-11)]; 'ఆలోచించేవానిని ఆలోచించలేవు, తెలుసుకొనేవానిని తెలుసుకొనలేవు' ['న మతేర్మన్తారం మన్వీథా న విజ్ఞాతేర్విజ్ఞాతారం విజానీయాః' (బృ.ఉ. 3-4-2)] అని చెప్పే శ్రుతి వాక్యాలకు విరుద్ధం కదా?

సందేహం :- అవును. సుఖదుఃఖాల లాగా (జీవాత్మ) ప్రత్యక్షమైన అనుభవంగా తెలియబడితే అయితే అప్పుడది శ్రుతి వాక్యాలకు విరుద్ధమే. కాని 'ఆలోచించేవానిని ఆలోచించలేవు' ['న మతేర్మన్తారం' (బృ.ఉ. 3-4-2) వంటి వాక్యాలు ప్రత్యక్ష అనుభవాన్ని నివారిస్తున్నాయి. కాని తెలియబడటం అనేది శ్రవణాదుల ద్వారా అయినప్పుడు వైరుధ్యం ఎక్కడుంది?

సమాధానం :- శ్రవణాదుల ద్వారాసైనా ఎలా తెలియబడుతోంది? శబ్దాన్ని వినడంలో ఆత్మ నిమగ్నమైయున్నప్పుడు, ఆ శ్రవణ క్రియయందే మునిగి ఉండటం చేత, ఆలోచించడం-తెలుసుకోవడం అనే క్రియలు ఆత్మయందు కాని మరి ఇతరమైన వేటియందు కాని సంభవించవు. అలాగే ఆలోచించడం వంటి ఇతర క్రియలయందు నిమగ్నమై ఉన్నప్పుడు కూడా. శ్రవణాది క్రియలు వాటి స్వవిషయాలయందే ఉంటాయి. ఆలోచించేవాని ఆలోచన, ఆలోచన పరిధిలో లేని ఇతర విషయాల మీద కుదరదు.

సందేహం :- మనసు అన్నింటిని గురించి ఆలోచించగలుగుతుంది కదా?

సమాధానం :- ఇది నిజమే. మనసు అన్నిటినీ ఆలోచించగలిగినా కూడా ఆలోచించేవాడు లేకుండా ఆలోచించలేదు.

సందేహం :- అలా అయితే ఏమవుతుంది ?

సమాధానం :- ఇలాటి ఫలితం కలుగుతుంది. సకలాన్ని ఆలోచించే వాడు, కేవలం ఆలోచించేవాడే అవుతాడు కాని ఆలోచనకు విషయం కాడు. ఆలోచించేవానిని గురించి ఆలోచించే రెండవవాడు లేడు. ఎప్పుడైతే ఆత్మచే ఆత్మ ఆలోచించబడుతుంది అన్నామో, అప్పుడు ఆత్మను గురించి ఆలోచించే ఆత్మ మరియు ఆలోచించబడే ఆత్మ అని రెండు ఆత్మలు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. లేదంటే, ఒకే ఆత్మను ఆలోచించేది మరియు ఆలోచించబడేదిగా, వెదురు కర్రను రెండు ముక్కలుగా చేసినట్లు, రెండుగా విభజించినా కూడా, రెండు ఆత్మలుంటడం అనే అహేతుకమైన స్థితి కలుగుతుంది. ఎలాగైతే, సమానమైన రెండు దీపాలలో ఒకటి ప్రకాశించేది మరొకటి ప్రకాశింపచేసేదిగా ఉండటం సాధ్యపడదో, అలాగే రెండు ఆత్మలు (ఒకటి ఆలోచించేది, మరొకటి ఆలోచింపబడేది అన్నట్లుగా) ఉండటం కుదరదు. (బాహ్య విషయాల గురించి) ఆత్మ ఆలోచన చేసే కాలంలో, తన గురించి తాను ఆలోచించే మనోవృత్తి శూన్యత ఉండదు. అనుమాన ప్రమాణం చేత ఆత్మ ఆత్మను గురించి ఆలోచిస్తుంది అనుకొన్నప్పటికీ, పైన చెప్పిన ప్రమాణానికి

అనుగుణంగానే, ఆలోచించబడే ఆత్మ మరియు దానిని ఆలోచించే ఆత్మ అని రెండు ఆత్మలుండే పరిస్థితి కలుగుతుంది. లేదా ఒకే ఆత్మ రెండుగా విభాగమయ్యే పూర్వం చెప్పిన దోషం ఏర్పడుతుంది.

సందేహం :- ప్రత్యక్ష ప్రమాణంతోగాని, అనుమాన ప్రమాణంతోగాని (ఆత్మ) తెలియబడకపోతే, 'అది తన ఆత్మయని తెలుసుకొని' ['స మ ఆత్మేతి విద్యాత్' (కౌ.ఉ. 3-9)] అని ఎందుకన్నారు ? 'వినేది, ఆలోచించేది' ['శ్రోతా మన్తా' (ఐ.ఆ. 3-2-4))] అని ఎందుకన్నారు ?

సమాధానం :- ఆత్మకు వినుట, ఆలోచించుట అనే ధర్మాలున్నాయని మరియు ఆత్మ వినేది కాదు, ఆలోచించేది కాదు అనీ (వేదాలలో) ఆత్మ గురించి ప్రసిద్ధంగా చెప్పబడే ఉన్నది. దీనిలో వైషమ్యం ఏం కనబడుతోంది ?

సందేహం :- తమకు విరోధంగా అనిపించక పోయినా, మాకు విరోధంగానే అనిపిస్తోంది.

సమాధానం :- ఎలా ?

సందేహం :- వినేటప్పుడు ఆలోచించేది కాదు, ఆలోచించేటప్పుడు వినేది కాదు అన్నట్లుగా ఆత్మ స్థితి ఉండగా, ఒక సందర్భంలో వినేది-ఆలోచించేది, మరో సందర్భంలో వినేది కాదు-ఆలోచించేది కాదు అన్నట్లుగా ఉంటుంది. అలాగే ఇతర దర్శన-ఘ్రాణ-రస-స్పర్శల విషయంలో కూడా. అలాంటప్పుడు, శ్రోత్రాది ధర్మాలు కల ఆత్మ, అసలు ఆ శ్రోత్రాది ధర్మాలే లేనిది ఎలా అవుతుంది అనే సంశయం (స్పష్టంగా) కలుగుతుండగా మీకు వైషమ్యం ఎందుకు తెలియడంలేదు? ఎప్పుడైతే దేవదత్తుడు నడుస్తున్నాడో అప్పుడు అతడు నిలిచిలేడు, నడుస్తూ ఉన్నాడు. అలాగే నిలిచియున్నప్పుడు నడవడం లేదు, నిలిచియే ఉన్నాడు. నడవడం మరియు నిలిచియుండడం ఒకదాని తర్వాత మరొకటి జరిగే సందర్భం ఉంటుందే కాని, ఆవిధంగా ఎల్లప్పుడూ నడుస్తూ లేదా నిలుస్తూ ఉండడం కుదరదు. అలాంటి సందర్భమే ఇక్కడ (ఆత్మ విషయంలో) కూడా (సంభవిస్తోంది). కణాదుడు మరియు ఇతరులు (వైశేషికులు, నైయాయికులు) కూడా ఇలాగే భావించారు. వారు 'శ్రోతా మన్తా' మొదలైన వాక్యాలనుబట్టి శ్రోత్రం-మనసు మొదలైనవన్నీ ఆత్మ అని అంటారు. (మనసు మరియు ఇంద్రియాల) కలయిక వల్లనే జ్ఞానం ఉత్పన్నమౌతోంది కాని, ఒకదాని తర్వాత మరొకటిగా జ్ఞానాలు కలుగవని అంటారు. దీనికి ఉదాహరణగా, 'అన్యమనస్కుడనైన నాకు ఇది అనుభవానికి రాలేదు, కనబడలేదు' అనే దృష్టాంతాన్ని చూపుతూ జ్ఞానాలు ఒకదాని తర్వాత మరొకటిగా సంభవించకపోవడం అన్నది మనసు యొక్క ఉనికిని సూచిస్తుందనేది వారు చెప్పే న్యాయ సూత్రం. ఇది ఇలా ఉంటే, మీకు వచ్చే నష్టం ఏముంది ?

సమాధానం :- అది మీకు సమంజసం అనిపిస్తే అలాగే కానివ్వండి. కాని ఉపనిషత్తుల అర్థమైతే అలా ఉండదు.

సందేహం :- అంటే, (ఆత్మకు) వినుట-ఆలోచించుట వంటి అనే ధర్మాలున్నాయనడం ఉపనిషత్తుల తాత్పర్యం కాదా?

సమాధానం :- కాదు. 'న శ్రోతా న మన్తా' వంటి వచనాల ప్రకారం (ఉపనిషత్తుల తాత్పరం) ఇది కాదు.

సందేహం :- ఈ వాక్యం మీచేతనే పాక్షికంగా తిరస్కరించబడింది కదా ?

సమాధానం :- కాదు. ఎందుకంటే, 'వినేవాని వినికిడికి లోపం ఉండదని తెలుసుకో' ['న హి శ్రోతుః శ్రుతేర్విపరిలోపో విద్యతే' (బృ.ఉ. 4-3-27)] అన్న ప్రమాణం ప్రకారం వినికిడి, ఆలోచన వంటివన్నీ శాశ్వతాలే (నశించేవి కావు).

సందేహం :- ఆ విధంగా, వినుట-ఆలోచించుట వంటివి శాశ్వతమే అయితే, అనేక జ్ఞానాలు ఒకేసారి కలగటమనే ప్రత్యక్ష ప్రమాణానికి విరుద్ధమైన స్థితి మరియు తద్వారా ఆత్మయందు అజ్ఞానమన్నది లేదు అది కేవలం కల్పితం అనే భావన ఏర్పడుతాయి. అది సమ్మతం కాదు.

సమాధానం :- ఈ రెండు దోషాలు ఉత్పన్నం కావు. ఎందుకంటే, ఆత్మ వినికిడికే వినికిడి అని శ్రుతి చెప్తోంది. అశాశ్వతమైన-స్థూలమైన కన్నుల వంటి వాటిలోని దృష్టి అనేది (చూచుట అనే ధర్మం), నిప్పు గడ్డి వంటి వాటితో కలిస్తే మంట అనేది కలిగినట్లుగా, సంయోగ-వియోగాల వల్ల కలిగేది కావడం చేత, శాశ్వతం కానిదే. కాని, శాశ్వతమైనది, రూపం లేనిదైన ఆత్మకు సంయోగ-వియోగాదులనే ధర్మాలు లేనందున, సంయోగ జనితమైన దృష్టి వంటి మార్పుకు లోనయ్యే గుణాలు ఉండటం సంభవం కాదు. ఆవిధంగానే శ్రుతి 'ద్రష్టయొక్క దృష్టికి వినాశమన్నది ఉండనందుచేత' ['న హి ద్రష్టుర్దృష్టేర్విపరిలోపో విద్యతే' (బృ.ఉ. 4-3-23)] వంటి వాక్యాలలో చెప్తోంది కూడా. ఆ కారణంగా కన్నుల యొక్క అనిత్యమైన దృష్టి మరియు ఆత్మయొక్క శాశ్వతమైన దృష్టి అని రెండు రకాల దృష్టి ఉన్నాయని తెలుస్తోంది. అదేవిధంగా రెండు రకాల వినికిడులు, అనిత్యమైన చెవుల వినికిడి, ఆత్మస్వరూపం యొక్క శాశ్వతమైన వినికిడి ఉన్నాయి. అలాగే, బాహ్యంగానూ, అంతరంలోనూ రెండు విధాలైన ఆలోచనలు, రెండు విధాలైన జ్ఞానాలు ఉన్నాయి. 'చూచేదానిని చూచేది, వినేదానిని వినేది' ['దృష్టేర్ద్రష్టా శ్రుతేః శ్రోతా'] వంటి శ్రుతి వాక్యాలు ఈ విషయాన్నే ధృవపరుస్తున్నాయి. లోకంలో కూడా తిమిరవ్యాధివల్ల కన్నులకు చూపు లోపించడం ఆ వ్యాధి నశించగా కన్నులు చూడ గలగడం అనే కంటి దృష్టియొక్క అనిత్యత్వం ప్రసిద్ధమే. అలాగే, వినికిడి, ఆలోచనల వంటివాటి విషయంలో కూడా. ఆత్మయొక్క దృష్టి నిత్యమేనన్నది కూడా లోకంలో ప్రసిద్ధమైన విషయమే. ఎందుకంటే, కన్నులు పెకిలించబడిన వాడు కూడా కలలో నా సోదరుడు కనిపించాడని అంటాడు, బధిరుడు కూడా నాకు ఈరోజు కలలో మంత్రాలు వినబడ్డాయని అంటాడు కాబట్టి. ఆత్మయొక్క శాశ్వతమైన దృష్టి కన్నులతో సంయోగించినప్పుడు మాత్రమే జనించి, వియోగించినప్పుడు నశించేదే అయితే, కన్నులు పీకబడినవాడు కలలో నలుపు, పసుపు రంగులను దర్శించడు. మరింకా, 'ద్రష్టయొక్క దృష్టికి వినాశమన్నది ఉండనందుచేత' ['న హి ద్రష్టుర్దృష్టేర్విపరిలోపో విద్యతే' (బృ.ఉ. 4-3-23)] వంటి శ్రుతి వాక్యాలు హేతుబద్ధం కానివి అవుతాయి. 'పేటితోనైతే పురుషుడు స్వప్నాన్ని దర్శిస్తాడో ఆ కన్నులు' ['తచ్చక్షుః పురుషే యేన స్వప్నం పశ్యతి'] వంటి శ్రుతి వాక్యలు కూడా అర్థం లేనివే అవుతాయి. (అందుచేత) నిత్యమైన ఆత్మదృష్టి, బాహ్యమైన అనిత్యమైన దృష్టిని గ్రహిస్తుంది. కాని, బాహ్యదృష్టి వల్ల కలిగే వృద్ధి క్షీణతలనే అనిత్యమైన ధర్మాలను గ్రహించడం చేత ఆత్మదృష్టి అనిత్యమైనదిగా అవభాసిస్తూ లోకుల భ్రాంతికి కారణమౌతోంది అని చెప్పడం సమంజసం. ఇది ఎలాగంటే, గిరగిర తిప్పే దివిటీలు ఏ విధంగానైతే భ్రాంతికి గురిచేస్తాయో ఆ విధంగా. అందుకే శ్రుతి కూడా 'ధ్యానించే దానివలె, ఊగిసలాడే దానివలె' ['ధ్యాయతీవ లేలాయతీవ' (బృ.ఉ. 4-3-7)] అని చెప్తోంది. అందువలన, ఆత్మదృష్టి శాశ్వతమైనందుచేత, దానికి ఒకదాని తర్వాత మరొకటి లేదా ఒకేసారి అనేది (అలాంటి విభజన) ఉండదు. సామాన్యులైన లోకులు బాహ్యమైన అనిత్య దృష్టి అనే ఉపాధి మూలంగానూ, వేదసంప్రదాయాన్ని విడిచిపెట్టినందువల్ల తార్కికులు కూడా, ఆత్మదృష్టి అనిత్యమైనదనే దోషపూరితమైన భ్రాంతికి లోనవుతున్నారు.

జీవుడు-ఈశ్వరుడు-పరమాత్మ అనే భేదం కూడా ఈ దోషం కారణంగానే కల్పిస్తున్నారు. అలాగే దేని దృష్టి యందైతే వాక్కు-మనసు వంటివి వాటి విషయాలతో సహా విశిష్టతలేవీ లేకుండా శాశ్వతంగా ఒక్కటిగా ఉంటాయో, దాని విషయంలో ఉన్నది-లేనిది వంటి తేడాలు ఆ వాక్కు-మనసు భేదాలు ఉన్నంత వరకు ఉంటాయి. ఉన్నది-లేనిది, ఒక్కటి-అనేకం, గుణాలున్నది-గుణరహితమైనది, తెలుసుకొనేది-తెలుసుకొననిది, క్రియ కలది-క్రియారహితమైనది, ఫలవంతం-ఫలంకానిది, మూలమున్నది-మూలరహితమైనది, సుఖము-దుఃఖము, అంతరం-బాహ్యం, శూన్యం-అశూన్యం, లేదా నాకు భిన్నమైనది-నేను ఇతరాన్ని అనే సమస్తమైన వాక్కులచేత సూచించే స్వరూపాన్ని ఎవడైతే విడివిడిగా దర్శించాలని కోరుకుంటాడో అతడు ఖచ్చితంగా, ఆకాశాన్ని చాపలా చుట్టేయాలి అనుకొనే వాడు, దాన్ని (ఆకాశాన్ని) మెట్లలాగా ఎక్కి చేరాలనుకొనేవాడు, నీటిలో చేపల, ఆకాశంలోని పక్షుల మార్గాన్ని చూడలనుకొనేవాడే. (అంటే మూర్ఖుడే, అజ్ఞానే అని అర్థం). 'ఇది కాదు, ఇది కాదు' ['నేతి నేతి' (బృ.ఉ. 3-9-26)]; 'ఎక్కడనుండి వాక్కులు వెనుతిరుగుతాయో' ['యతో వాచో నివర్తంతే' (తై.ఉ. 2-4-1)] వంటి శ్రుతులు, 'తెలుసుకొనేది ఎవరు' ['కో అద్ధా వేద' (ఋ.సం. 1-30-6)] అని వేదమంత్రాలు (ఆత్మ యొక్క అభిన్నత్వాన్ని చెపుతోంటే, దానిలో భేదాలను వెతికే వాడిని మూర్ఖుడు అనక ఇంకేమంటారు అని భావం).

<u>**సందేహం**</u> :- మరైతే అతనికి 'అది నా ఆత్మయే' అని ఎలా తెలుస్తుంది ? ఏ ప్రకారంగా దానిని నేను, 'అది నా ఆత్మ' అని తెలుసుకొంటాను ?

<u>**సమాధానం**</u> :- దీనిని గురించి ఒక కథనాన్ని చెప్పారు. ఒకానొకప్పుడు మూర్ఖుడై ఏదో అపరాధం చేసిన వ్యక్తితో "నీవు మనిషివి కావు" అని కొందరు నిందించారు. మూర్ఖుడైన అతడు తను మనిషినే అని నిర్ధారించుకోవాలని ఎవడో ఒకడిని సమీపించి, "నేను ఎవరినో చెప్పు" అన్నాడు. అతని మూర్ఖత్వాన్ని తెలిసిన ఆతడు (ఆ రెండవ వాడు) "క్రమంగా తెలియజేస్తాను" అని చెప్పి, నీవు కదలని చెట్ల వంటివాడివి కావు అని నిరూపించడంతో మొదలుపెట్టి చివరకు నీవు మనిషివే అని చెప్పి ఊరుకున్నాడు. అతనితో ఆ మూర్ఖుడు "నీవు నాకు బోధిస్తానని చెప్పి మౌనం వహించావు, ఎందుకు బోధించవు?" అని అడిగాడు. నీవు అన్నది కూడా ఆ మూర్ఖుడు ప్రశ్నించినట్లుగానే ఉంది. 'నీవు మనిషివి తప్ప మరేమీ కావు' అని చెప్పినప్పటికీ తాను మనిషిని అని తలచని వాడు, 'నీవు మనిషివే' అని చెప్పినా కూడా తాను మనిషినే అని ఎలా గ్రహిస్తాడు? అందువల్ల, శాస్త్రం ఉపదేశించిన విధంగా మాత్రమే ఆత్మజ్ఞానాన్ని బోధించాలి కాని, మరో విధంగా కాదు. అగ్నిచే దహించబడే గడ్డిపరక మరి ఇంక ఏ విధంగానూ దహించబడదు కదా. అలాగే, శాస్త్రం ఆత్మ స్వరూపాన్ని తెలియచెప్పాలని అనుకొన్నదై, (కథలో చెప్పినట్లు) ముందు మనిషి లక్షణాలు లేని వాటన్నింటినీ చెప్పి వాటిని తిరస్కరించినట్లుగా, 'ఇది కాదు ఇది కాదు' ['నేతి నేతి' (బృ.ఉ. 3-9-26)] అని చెప్పి ముగించింది. ఆ విషయాన్నే, 'లోపలది కాదు, బాహ్యంలోనిది కాదు' ['అనంతరమబాహ్యం' (బృ.ఉ. 2-5-19)(బృ.ఉ. 3-8-8)] 'సర్వాన్ని అనుభవించే ఈ ఆత్మయే బ్రహ్మ. ఇది అనుసరించదగిన ఉపదేశం' ['అయమాత్మా బ్రహ్మ సర్వానుభూః ఇత్యనుశాసనం' (బృ.ఉ. 2-5-19)]; 'అది నీవు అయి ఉన్నావు' ['తత్త్వమసి' (ఛా.ఉ. 6-8-7)] 'ఎక్కడైనా సరే సర్వమూ ఆత్మయేననే అనుభవాన్ని పొందేవాడు దేనిని దేనితో చూస్తాడు' ['యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ తత్కేన కం పశ్యేత్' (బృ.ఉ. 2-4-14)(బృ.ఉ. 4-5-15)] అన్న శ్రుతి వాక్యాలు మరింకా ఇలాంటి ఎన్నో ఇతర వాక్యాలు కూడా ప్రతిపాదిస్తున్నాయి.

ఈ చెప్పినవిధంగా ఈ ఆత్మను నేనే అని తెలియనంత వరకూ, బాహ్యమైన అశాశ్వతమైన దృష్టి లక్షణమైన ఉపాధినే ఆత్మగా భావిస్తూ, అజ్ఞానంతో ఉపాధి ధర్మాలను ఆత్మయందు భావిస్తూ, బ్రహ్మం మొదలుకొని గడ్డిపరక వరకు గల స్థానాలలో అవిద్య-కామ-కర్మలకు వశుడై మరల మరలా సంచరిస్తుంటాడు. అలా తిరుగుతూ పొందిన దేహ-ఇంద్రియ సంఘాతమైన ఒక దేహాన్ని విడిచిపెట్టి, వేరొక దేహాన్ని పొందుతుంటాడు. ఈ విధంగానే మరలా మరలా నదీ ప్రవాహంలాగా జనన-మరణ ప్రవాహంలో తెగతెంపులు లేకుండా ప్రవర్తిల్లుతూ ఏయే అవస్థలలో ఉంటూ ఉంటాడో తెలియజేసి, తద్వారా వైరాగ్య భావాన్ని కలిగించాలనే అభిప్రాయంతో, ఉపనిషత్తు ఇలా అంటోంది.

పురుషే హ వా అయమాదితో గర్భో భవతి | యదేతద్రేతస్తదేతత్సర్వేభ్యోఽఙ్గేభ్యస్తేజః సంభూతమాత్మన్యేవాత్మానం బిభర్తి తద్యదా స్త్రియాం సించత్యథైనజ్జనయతి తదస్య ప్రథమం జన్మ || || 2.1.1 ||

పురుషుని యందే మొదటగా ఇది (ఈ ఆత్మ) గర్భంగా ఏర్పడుతుంది. ఏది రేతస్సు (వీర్యం) అని అనబడుతుందో ఆ అది సమస్త అవయవాల యొక్క సారమైన తేజస్సు. దానిని ఎప్పుడు స్త్రీయందు ఉంచి ఎలాగైతే జనింపచేస్తాడో, అప్పుడు అది దాని మొదటి జన్మ.

శంకరుల భాష్యం

అయమేవావిద్యాకామకర్మాభిమానవాన్ యజ్ఞాదికర్మ కృత్వా అస్మాల్లోకాద్ధూమాదిక్రమేణ చంద్రమసం ప్రాప్య క్షీణకర్మా వృష్ట్యాదిక్రమేణ ఇమం లోకం ప్రాప్య అన్నభూతః పురుషాగ్నౌ హుతః . తస్మిన్పురుషే హ వై అయం సంసారీ రసాదిక్రమేణ ఆదితః ప్రథమతః రేతోరూపేణ గర్భో భవతీతి ఏతదాహ — యదేతత్పురుషే రేతః, తేన రూపేణేతి . తచ్చ ఏతత్ రేతః అన్నమయస్య పిండస్య సర్వేభ్యః అంగేభ్యః అవయవేభ్యో రసాదిలక్షణేభ్యః తేజః సారరూపం శరీరస్య సంభూతం పరినిష్పన్నం తత్ పురుషస్య ఆత్మభూతత్వాదాత్మా, తమాత్మానం రేతోరూపేణ గర్భీభూతం ఆత్మన్యేవ స్వశరీర ఏవ ఆత్మానం బిభర్తి ధారయతి . తత్ రేతః స్త్రియాం సించతి యదా, యదా యస్మిన్కాలే భార్యా ఋతుమతీ తస్యాం యోషాగ్నౌ స్త్రియాం సించతి ఉపగచ్ఛన్ , అథ తదా ఏనత్ ఏతద్రేతః ఆత్మనో గర్భరూపం జనయతి పితా . తత్ అస్య పురుషస్య స్థానాన్నిర్గమనం రేతఃసేకకాలే రేతోరూపేణ అస్య సంసారిణః ప్రథమం జన్మ ప్రథమావస్థాభివ్యక్తిః . తదేతదుక్తం పురస్తాత్ 'అసావాత్మా అముమాత్మానం' ఇత్యాదినా .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అవిద్య-కామం-కర్మలయందు అభిమానం కలిగిన ఈతడే యజ్ఞాది కర్మలను చేసి, ధూమాది లోకాలను క్రమంగా దాటి చంద్రలోకాన్ని పొంది, కర్మ ఫలాలు క్షీణించగా వర్షాది క్రమంలో ఈ లోకాన్ని పొంది అన్నరూపంలో పురుషాగ్నిలో హవనం చేయబడతాడు. అటువంటి **పురుషే హ వై** పురుషుని యందే **అయమ్** ఈ సంసారి (అంటే జీవాత్మ) అన్నరసాది క్రమంలో **ఆదితః గర్భః భవతి** మొదటగా గర్భంగా ఏర్పడుతుంది. దీనినే **యత్ ఏతత్ రేతః** అదియే పురుషుని యందుండే వీర్యమని, ఆ రూపంలో ఉంటుందని చెప్పారు. **తత్ ఏతత్ రేతః** మరి ఈ

వీర్యం అన్నంతో నిండియున్న పిండంగా **సర్వేభ్యః అఙ్గేభ్యః** దేహమందలి సకల అవయవాల యొక్క **తేజః** సారరూపమైన రసం లాంటి లక్షణం కలదిగా **సంభూతమ్** (ఆ పురుషుని దేహంలో) ఉత్పన్నమౌతుంది. ఆ పురుషునితో తాదాత్మత కలది కాబట్టి అది (ఆ వీర్యం) అతని ఆత్మయే అన్నారు. వీర్యరూపమైన ఆ గర్భమనబడే **ఆత్మానమ్** ఆత్మను **ఆత్మని ఏవ** తన శరీరంలోనే **భిభర్తి** ధరిస్తాడు. **తత్** దానిని ఆ వీర్యాన్ని **యదా** ఎప్పుడైతే భార్య సరియైన ఋతుకాలాన్ని పొందుతుందో అప్పుడు **స్త్రియామ్** స్త్రీ అనే అగ్నియందు **సిఞ్చతి** చేర్చుతాడు. ఇక అప్పుడు **ఏనత్** ఈ గర్భంగా ఉన్న తనదే అయిన ఈ వీర్యాన్ని తండ్రి **జనయతి** జన్మింపచేస్తాడు. **తత్ అస్య** పురుషుని నుండి వీర్యంగా నిర్గమించబడే కాలమే ఆ సంసారి యొక్క **ప్రథమమ్ జన్మ** మొదటి జన్మ. మొదటగా వ్యక్తీకృతమైన స్థితి. ఐతరేయ అరణ్యకంలో పూర్వం 'ఈ ఆత్మ (పురుషుడు అనబడే ఆత్మ), తనను (వీర్యాన్ని) మరో ఆత్మకు (తన భార్యకు)' ['అసావాత్మా అముమాత్మానం' (ఐ.అ. 2-3-7)] అంటూ చెప్పినది ఈ విషయం గురించే.

తత్స్త్రియా ఆత్మభూయం గచ్ఛతి యథా స్వమఙ్గం తథా | తస్మాదేనాం న హినస్తి | సాఽస్యైతమాత్మానమత్ర గతం భావయతి || || 2.1.2 ||

అది (ఆ పురుషుని వీర్యం) స్త్రీయందు ఆమె శరీరంలోని భాగంలా అయిపోతుంది. అందువల్ల ఆమెకు బాధ ఉండదు. ఆమె తనలో ప్రవేశించిన ఈ వీర్యాన్ని పోషిస్తుంది.

శంకరుల భాష్యం

తత్ రేతః యస్యాం స్త్రియాం సిక్తం సత్తస్యాః స్త్రియాః ఆత్మభూయం ఆత్మావ్యతిరేకతాం యథా పితుః ఏవం గచ్ఛతి ప్రాప్నోతి యథా స్వమంగం స్తనాది, తథా తద్వదేవ . తస్మాద్ధేతోః ఏనాం మాతరం స గర్భో న హినస్తి పిటకాదివత్ . యస్మాత్స్తనాది స్వాంగవదాత్మభూయం గతం , తస్మాన్న హినస్తి న బాధత ఇత్యర్థః . సా అంతర్వత్నీ ఏతం అస్య భర్తురాత్మానం అత్ర ఆత్మని ఉదరే గతం ప్రవిష్టం బుద్ధ్వా భావయతి వర్ధయతి పరిపాలయతి గర్భవిరుద్ధాశనాదిపరిహారం అనుకూలాశనాద్యుపయోగం చ కుర్వతీ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

తత్ ఆ వీర్యం **స్త్రియాః** ఏ స్త్రీయందైతే ఉంచబడిందో ఆ స్త్రీ యందు **ఆత్మభూయమ్** ఆమె దేహానికి వ్యతిరేకమైనది కాకుండా, పూర్వం తండ్రి దేహంలో ఇమిడిపోయినట్లుగా, **యథా** ఏవిధంగానైతే **స్వమ్ అఙ్గమ్** తన అవయవాలైన స్తనాదులు ఉంటాయో **తథా** ఆవిధంగానే **గచ్ఛతి** అయిపోతుంది. ఆ కారణంగా, **ఏనామ్** ఈమెకు, ఈ తల్లికి **న హినస్తి** బాధ కలుగదు. అంటే, ఆ గర్భం ఆమెను వ్రణం లాగా బాధించదు అని అభిప్రాయం. ఎందువల్లనంటే (ఎందుకు బాధించదు అంటే), స్తనాదుల లాగా తన శరీరంలోని భాగమైపోయింది కాబట్టి, బాధ ఉండదు, బాధించదు అని అర్థం. **సా** ఆ వీర్యాన్ని తనయందు కలిగిన ఆమె **ఏతమ్ అస్య ఆత్మానమ్** ఇది భర్తకు చెందిన ఆత్మ **అత్ర గతమ్**

ఇక్కడ తన దేహంలోని ఉదరంలో ప్రవేశించినదని తెలిసినదై గర్భానికి హాని కలిగించే ఆహారాన్ని పరిహరించడం ద్వారా, ప్రయోజనాన్ని కలిగించే అనుకూలమైన ఆహారాన్ని స్వీకరించడం ద్వారా **భావయతి** పోషిస్తుంది, సంరక్షిస్తుంది.

సా భావయిత్రీ భావయితవ్యా భవతి తం స్త్రీ గర్భం బిభర్తి సోఽగ్ర ఏవ కుమారం జన్మనోఽగ్రేఽధి భావయతి | స యత్కుమారం జన్మనోఽగ్రేఽధి భావయత్యాత్మానమేవ తద్భావయత్యేషాం లోకానాం సంతత్యా ఏవం సంతతా హీమే లోకాస్తదస్య ద్వితీయం జన్మ || || 2.1.3 ||

ఆ సంరక్షించే ఆమె (భర్తచేత) సంరక్షించబడేది అవుతుంది. ఆమె (ఆ తల్లి) గర్భాన్ని ధరిస్తుంది, అతడు (తండ్రి) కుమారుడిని జన్మకు ముందు (స్త్రీ గర్భాన్ని ధరించక పూర్వం) మరియు జన్మించిన తర్వాత కూడా సంరక్షిస్తాడు. ఎవడైతే జన్మించిన తర్వాత కుమారుడిని, తనను తాను సంరక్షించుకొన్నట్లే సంరక్షిస్తాడో, అతడు లోకముల అవిచ్ఛిన్నత్వాన్ని సంరక్షించినవాడు అవుతాడు. ఈ విధంగా ఈ లోకాల అవిచ్ఛిన్నత కాపాడబడుతుంది. అది అతని రెండవ జన్మ.

శంకరుల భాష్యం

సా భావయిత్రీ వర్ధయిత్రీ భర్తురాత్మనో గర్భభూతస్య భావయితవ్యా వర్ధయితవ్యా చ భర్త్రా భవతి . న హ్యుపకారప్రత్యుపకారమంతరేణ లోకే కస్యచిత్కేనచిత్సంబంధ ఉపపద్యతే . తం గర్భం స్త్రీ యథోక్తేన గర్భధారణవిధానేన బిభర్తి ధారయతి అగ్రే ప్రాగ్జన్మనః . సః పితా అగ్రే ఏవ పూర్వమేవ జాతమాత్రం కుమారం జన్మనః అధి ఊర్ధ్వం జన్మనః జాతం కుమారం జాతకర్మాదినా పితా భావయతి . సః పితా యత్ యస్మాత్ కుమారం జన్మనః అధి ఊర్ధ్వం అగ్రే జాతమాత్రమేవ జాతకర్మాదినా యద్భావయతి, తత్ ఆత్మానమేవ భావయతి ; పితురాత్మైవ హి పుత్రరూపేణ జాయతే . తథా హ్యుక్తం 'పతిర్జాయాం ప్రవిశతి' (హరి. 3 . 73 . 71) ఇత్యాది . తత్కిమర్థమాత్మానం పుత్రరూపేణ జనయిత్వా భావయతీతి ? ఉచ్యతే — ఏషాం లోకానాం సంతత్యై అవిచ్ఛేదాయేత్యర్థః . విచ్ఛిద్యేరన్హీమే లోకాః పుత్రోత్పాదనాది యది న కుర్యుః . ఏవం పుత్రోత్పాదనాదికర్మావిచ్ఛేదేనైవ సంతతాః ప్రబంధరూపేణ వర్తంతే హి యస్మాత్ ఇమే లోకాః, తస్మాత్తదవిచ్ఛేదాయ తత్కర్తవ్యం ; న మోక్షాయేత్యర్థః . తత్ అస్య సంసారిణః కుమారరూపేణ మాతురుదరాద్యన్నిర్గమనం , తత్ రేతోరూపాపేక్షయా ద్వితీయం జన్మ ద్వితీయావస్థాభివ్యక్తిః ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

సా భావయిత్రీ భర్త యొక్క ఆత్మను గర్భంగా ధరించి పోషించే ఆమె **భావయితవ్యా భవతి** భర్తచే పోషింపబడేది అవుతుంది. ఉపకారానికి ప్రత్యుపకారమనేది లేకపోతే ఎప్పుడైనా ఎక్కడైనా లోకుల మధ్య సంబంధం అనేది ఏర్పడదు కదా. **తమ్ గర్భమ్** ఆ గర్భాన్ని, పైన చెప్పినట్లు గర్భాన్ని ధరించే విధానం ప్రకారంగా **స్త్రీ** ఆమె (అంటే తల్లి) బిడ్డ జన్మించడానికి ముందుగా **భిభర్తి** ధరిస్తుంది. **సః** అతడు, అంటే తండ్రి **జన్మనః అగ్రే ఏవ** కుమారుడు

జన్మించిన వెంటనే మరియు **అధి ఊర్ధ్వమ్** ఆ తరువాత కూడా, అంటే పుట్టిన తర్వాత కుమారునికి జాతకర్మాదులు నిర్వర్తించడం ద్వారా, తండ్రి సంరక్షిస్తాడు. **సః యత్** ఏ తండ్రి అయితే **కుమారమ్** పుత్రుడు **జన్మనః అధి అగ్రే** జన్మించినప్పుడు మరియు ఆ తరువాత **భావయతి** జాతకర్మాదులను చేస్తాడో **తత్** అతడు **ఆత్మానమేవ** తనను తానే **భావయతి** సంరక్షించుకొంటాడు. తండ్రి తానే పుత్రుని రూపంగా జన్మిస్తాడు కదా. 'భర్త భార్యయందు ప్రవేశిస్తాడు' ['పతిర్జాయాం ప్రవిశతి' (హరి. 3-73-71)] అన్న వాక్యాలు ఇదే చెప్తున్నాయి. అయితే, ఏ ప్రయోజనం కోసం తాను పుత్రునిగా జన్మించిన తర్వాత సంరక్షిస్తాడో చెప్తున్నారు. **ఏషామ్ లోకానామ్** ఈ లోకాలు **సంతత్యై** అవిచ్ఛిన్నంగా కొనసాగడానికి అని అభిప్రాయం. పుత్రులు కలగడం వంటివి జరుగకపోతే ఈ లోకాలు విచ్ఛిన్నమై పోతాయి తెగిపోతాయి కొనసాగవు. **ఏవమ్** ఈ విధంగా పుత్రోత్పత్తి వంటి కర్మలవల్లనే విచ్ఛిన్నతని పొందకుండా **సన్తతాః** కొనసాగుతూ **హి ఇమే లోకాః** ఈ లోకాలున్నాయి. అందుచేత, లోకాలు కొనసాగటానికి చేయవలసినది ఇదే (పుత్రునికి జన్మనివ్వడం). మోక్షం అన్నది కాదు అని అభిప్రాయం. **తత్ అస్య** అట్టి సంసారికి పుత్రుని రూపంగా తల్లి ఉదరం నుండి బయటకు రావడం అనేది, వీర్య రూపంతో పోల్చిచూస్తే, **ద్వితీయమ్ జన్మ** రెండవ జన్మ.

సోఽస్యాయమాత్మా పుణ్యేభ్యః కర్మభ్యః ప్రతిధీయతే । అథాస్యాయమితర ఆత్మా కృతకృత్యో వయోగతః ప్రైతి । స ఇతః ప్రయన్నేవ పునర్జాయతే తదస్య తృతీయం జన్మ ॥ ॥ 2.1.4 ॥

(పుత్రుడనబడే) ఈ ఆత్మ అతని యొక్క (తండ్రి యొక్క) పుణ్య కర్మలకు ప్రతినిధి. ఇక రెండవ ఆత్మ (తండ్రి ఆత్మ) అతని కర్మలు సఫలంకాగానే వయసు మీరగా నిష్క్రమిస్తుంది. అది ఇలా నిష్క్రమిస్తూనే తిరిగి జన్మను పొందుతుంది. ఇది దాని తృతీయ జన్మ.

శంకరుల భాష్యం

అస్య పితుః సోఽయం పుత్రాత్మా పుణ్యేభ్యః శాస్త్రోక్తేభ్యః కర్మభ్యః కర్మనిష్పాదనార్థం ప్రతిధీయతే పితుః స్థానే పిత్రా యత్కర్తవ్యం తత్కరణాయ ప్రతినిధీయత ఇత్యర్థః . తథా చ సంప్రత్తివిద్యాయాం వాజసనేయకే — 'పిత్రానుశిష్టోఽహం బ్రహ్మాహం యజ్ఞ ఇత్యాది ప్రతిపద్యతే' (బృ. ఉ. 1 . 5 . 17) ఇతి . అథ అనంతరం పుత్రే నివేశ్యాత్మనో భారం అస్య పుత్రస్య ఇతరః అయం యః పిత్రాత్మా కృతకృత్యః, కర్తవ్యాత్ ఋణత్రయాత్ విముక్తః కృతకర్తవ్య ఇత్యర్థః, వయోగతః గతవయాః జీర్ణః సన్ ప్రైతి మ్రియతే . సః ఇతః అస్మాత్ ప్రయన్నేవ శరీరం పరిత్యజన్నేవ, తృణజలూకాదివత్ , దేహాంతరముపాదదానః కర్మచితం , పునర్జాయతే . తదస్య మృత్వా ప్రతిపత్తవ్యం యత్ , తత్ తృతీయం జన్మ . నను సంసరతః పితుః సకాశాద్రేతోరూపేణ ప్రథమం జన్మ ; తస్యైవ కుమారరూపేణ మాతుర్ద్వితీయం జన్మోక్తం ; తస్యైవ తృతీయే జన్మని వక్తవ్యే, ప్రయతస్తస్య పితుర్యజ్జన్మ, తత్తృతీయమితి కథముచ్యతే ? నైష దోషః, పితాపుత్రయోరేకాత్మత్వస్య వివక్షితత్వాత్ . సోఽపి పుత్రః స్వపుత్రే భారం నిధాయ ఇతః ప్రయన్నేవ పునర్జాయతే యథా పితా . తదన్యత్రోక్తమితరత్రాప్యుక్తమేవ భవతీతి మన్యతే శ్రుతిః . పితాపుత్రయోరేకాత్మత్వాత్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

సః అయమ్ ఆత్మా పుత్రుడైనట్టి ఈ ఆత్మ **అస్య** ఆ తండ్రియొక్క **పుణ్యేభ్యః కర్మభ్యః** శాస్త్రవిహితమైన కర్మలను నిర్వహించడానికి **ప్రతిధీయతే** నియమింపబడతాడు. తండ్రి స్థానంలో తండ్రికి ఏవైతే కర్తవ్యాలున్నాయో వాటిని నిర్వర్తించేందుకు పుత్రుడు ప్రాతినిధ్యం వహిస్తాడని అభిప్రాయం. బృహదారణ్యకోపనిషత్తులోని సంప్రత్తివిద్యకు సంబంధించిన భాగంలో 'తండ్రిచే ఉపదేశించబడి, నేను వేదమును, నేను యజ్ఞమును అని తెలుసుకొంటాడు' ['పిత్రానుశిష్టోఽహం బ్రహ్మాహం యజ్ఞ ఇత్యాది ప్రతిపద్యతే' (బృ.ఉ. 1-5-17)] ఇలాగే చెప్పారు. **అథ** తరువాత, అంటే తన బాధ్యతను **అస్య** అతని పుత్రునికి అప్పగించి, **ఇతరః** ఈ తండ్రి ఆత్మ **కృతకృత్యః** కర్తవ్యాలనుండి, అంటే ఋణత్రయాలనుండి, విడుదల పొంది, అంటే చేయవలసిన కర్తవ్యాలను నిర్వహించినవాడై అని అర్థం. **వయోగతః** వయస్సు మీరగా, శరీరం కృశించగా, **ప్రైతి** నిష్క్రమిస్తాడు (అంటే మరణిస్తాడు). **సః** అతడు **ఇతః** అందువలన **ప్రయన్ ఏవ** దేహాన్ని త్యజించగానే, ఒక దానిని వదలి మరొక దానిని పట్టుకొనే జలగ లాగా, కర్మలచే ప్రాప్తమైన మరొక దేహాన్ని పొంది, **పునర్జాయతే** తిరిగి జన్మిస్తాడు. **తదస్య** మరణించి తర్వాత అతడు ఏదైతే జన్మను పొందాడో అది అతని యొక్క **తృతీయం జన్మ** మూడవ జన్మ.

<u>సందేహం</u> :- సంచరించే ఆత్మ తండ్రి యొక్క వీర్య రూపంగా పరిణమించడం అనేది మొదటి జన్మ అని చెప్పారు. ఆ ఆత్మయే పుత్రుని రూపంగా తల్లినుండి పుట్టడం రెండవ జన్మ అన్నారు. ఆ ఆత్మ యొక్క మూడవ జన్మని చెప్తూ, మరణించిన తండ్రి తింగి పుట్టడాన్ని మూడవ జన్మ అని ఎట్లా చెప్తారు?

<u>సమాధానం</u> :- ఇందులో దోషం ఏమీ లేదు. తండ్రి-కుమారులు ఇద్దరి ఆత్మ ఒక్కటే అని చెప్పడం ఇక్కడ ఉద్దేశ్యం కాబట్టి. తండ్రిలాగే ఈ పుత్రుడు కూడా తన కుమారునికి కర్తవ్యభారాన్ని అప్పగించి, మరణిస్తూ తిరిగి జన్మిస్తున్నాడు కదా. తండ్రి-కుమారుడు ఇద్దరు ఒక్కటే అయినందువల్ల, ఇక్కడ 'ఇతర ఆత్మా' అని (తండ్రి ఆత్మని సూచిస్తూ) చెప్పబడినదే పుత్రునికి కూడా అన్వయిస్తుంది అని ఉపనిషత్తు అభిప్రాయ పడుతోంది.

తదుక్తమృషిణా—

గర్భే ను సన్నన్వేషామవేదమహం దేవానాం జనిమాని విశ్వా |

శతం మా పుర ఆయసీరరక్షన్నధః శ్యేనో జవసా నిరదీయమితి

గర్భ ఏవైతచ్ఛయానో వామదేవ ఏవమువాచ || **|| 2.1.5 ||**

ఋషి ఇలా అంటున్నాడు—

గర్భంలో ఉండే నేను ఈ విశ్వంలోని దేవతల జన్మలను తెలుసుకొన్నా. వంద ఇనుప నగరాల మరుగున ఉన్నప్పటికీ, గ్రద్దలాగా శక్తితో వాటిని చీల్చుకుంటూ వచ్చా. గర్భంలో శయనించియుండగానే వామదేవుడు ఈ విధంగా చెప్పాడు.

శంకరుల భాష్యం

ఏవం సంసరన్నవస్థాభివ్యక్తిత్రయేణ జన్మమరణప్రబంధారూఢః సర్వో లోకః సంసారసము-ద్రే నిపతితః -కథంచిద్యదా శ్రుత్యుక్తమాత్మానం విజానాతి యస్యాం కస్యాంచిదవస్థాయాం , తదైవ ముక్తసర్వసంసారబంధనః కృతకృత్యో భవతీత్యేతద్వస్తు, తత్ ఋషిణా మంత్రేణాపి ఉక్తమిత్యాహ — గర్భే ను మాతుర్గర్భాశయ ఏవ సన్ , ను ఇతి వితర్కే . అనేకజన్మాంతరభావనాపరిపాకవశాత్ ఏషాం దేవానాం వాగగ్న్యాదీనాం జనిమాని జన్మాని విశ్వా విశ్వాని సర్వాణి అన్వవేదం అహం అహో అనుబుద్ధవానస్మీత్యర్థః . శతం అనేకాః బహ్వ్యః మా మాం పురః ఆయసీః ఆయస్యో లోహమయ్య ఇవాభేద్యాని శరీరాణీత్యభిప్రాయః . అరక్షన్ రక్షితవత్యః సంసారపాశనిర్గమనాత్ అధః . అథ శ్యేన ఇవ జాలం భిత్త్వా జవసా ఆత్మజ్ఞానకృతసామర్థ్యేన నిరదీయం నిర్గతోఽస్మి . అహో గర్భ ఏవ శయానో వామదేవః ఋషిః ఏవమువాచ ఏతత్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఈ విధంగా జన్మ-మరణాలనే సంకెళ్ళతో, పైన చెప్పబడిన మూడు అవస్థలలో తిరుగాడుతూ, అందరూ సంసారమనే సాగరంలో పడిపోతున్నారు. ఎలాగోలా, ఏదో ఒక స్థితిలో వేదం చెప్పిన ఆత్మను ఎవడు తెలుసుకొంటాడో, వాడే సకల సంసార బంధాలనుండి స్వేచ్ఛను పొంది కృతకృత్యుడౌతాడు. **తత్** ఈ విషయమే **ఋషిణా** ఋషిచేత ఇలా ఈ క్రింది మంత్రంలో కూడా **ఉక్తమ్** చెప్పబడింది. (వామదేవుడనే మహర్షి) **గర్భే ను** తల్లి గర్భంలో ఉండి ఉండగానే **ను** అంటే అలోచన చేశాడు. అనేక జన్మలలో నేను చేసిన ధ్యానం పరిపక్వమైనందుచేత **ఏషామ్ దేవానామ్** వాక్కు, అగ్ని మొదలైన దేవతల **విశ్వా (విశ్వాని)** సమస్తమైన **జనిమాని** జన్మలను **అహమ్** నేను **అన్వవేదమ్** ఆహా! తెలుసుకొన్నాను. వాటి జ్ఞానం కలిగివవానినైనాను అని అభిప్రాయం. **శతమ్** అనేకమైన, లెక్కలేనన్ని **మా** నాయొక్క **పురః ఆయసీః** ఇనుము వంటి లోహంతో నిండినవా అన్నట్లు ఉన్న దేహాలు అని అర్థం చేసుకోవాలి. (ఈ ఇనుమువంటి దేహాలే) **అధః** నిమ్నలోకాల నుండి **అరక్షన్** రక్షించేవి అంటే నన్ను సంసార బంధాలనుండి బయటపడకుండా చేసేవి. తరువాత, **శ్యేనః** వలను ఛేదించుకొన్న గ్రద్దలాగా **జవసా** ఆత్మజ్ఞానం వల్ల కలిగిన సామర్థ్యంతో **నిరదీయమ్** బయటపడ్డాను. ఆహా **గర్భ ఏవ శయానో** తల్లి గర్భంలో శయనించి ఉండే **వామదేవ** వామదేవుడనే ఋషి **ఏవమ్ ఉవాచ** ఈవిధంగా చెప్పాడు.

స ఏవం విద్వానస్మాచ్ఛరీరభేదాదూర్ధ్వ ఉత్క్రమ్యాముష్మిన్స్వర్గే లోకే సర్వాన్కామా నాప్త్వామృతః సమభవత్సమభవత్ || || 2.1.6 ||

|| ఇతి చతుర్థః ఖండః ||

ఈ విధంగా తెలుసుకొన్న అతడు (పరమాత్మతో తాదాత్మ్యాన్ని పొందిన వాడు) ఈ దేహాన్ని ఛేదించుకొని నిష్క్రమించిన తర్వాత పరలోకంలో అంటే స్వర్గలోకంలో సకల కామనలను పొంది, అమృతుడు అవుతాడు, అమృతుడు అవుతాడు.

శంకరుల భాష్యం

సః వామదేవ ఋషిః యథోక్తమాత్మానం ఏవం విద్వాస్ అస్మాత్ శరీరభేదాత్ శరీరస్య అవిద్యాపరికల్పితస్య ఆయసవదనిర్భేద్యస్య జననమరణాద్యనేకానర్థశతావిష్టశరీరప్రబంధస్య పరమాత్మజ్ఞానామృతోపయోగ జనితవీర్యకృతభేదాత్ శరీరోత్పత్తిబీజావిద్యాదినిమిత్తోపమర్దహేతోః శరీరవినాశాదిత్యర్థః . ఊర్ధ్వః పరమాత్మభూతః సన్ అధోభవాత్సంసారాత్ ఉత్క్రమ్య జ్ఞానావద్యోతితామలసర్వాత్మభావమాపన్నః సన్ అముష్మిన్ యథోక్తే అజరేఽమరేఽమృతేఽభయే సర్వజ్ఞేఽపూర్వేఽనపరేఽనంతరేఽబాహ్యే ప్రజ్ఞానామృతైకరసే స్వర్గే లోకే స్వస్మిన్నాత్మని స్వే స్వరూపే అమృతః సమభవత్ ఆత్మజ్ఞానేన పూర్వమాప్తకామతయా జీవన్నేవ సర్వాన్కామానాప్త్వా ఇత్యర్థః . ద్విర్వచనం సఫలస్య సోదాహరణస్య ఆత్మజ్ఞానస్య పరిసమాప్తిప్రదర్శనార్థం ..

.. ఇతి చతుర్థఖండభాష్యం ..

ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యస్య శ్రీగోవిందభగవత్పూజ్యపాదశిష్యస్య శ్రీమచ్ఛంకరభగవతః కృతౌ ఐతరేయోపనిషద్భాష్యే ద్వితీయోఽధ్యాయః ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

సః ఆ వామదేవ ఋషి **ఏవమ్ విద్వాస్** పైన చెప్పినట్లుగా ఆత్మను తెలుసుకొని **అస్మాత్ శరీరభేదాత్** అవిద్యచేత కల్పించబడి, ఇనుములాగా భేదించను వీలులేని, జనన-మరణాల వంటి వందలకొలది కష్టనష్టాలనే వాటితో బంధించబడిన దేహాలను పరమాత్మ జ్ఞానామృతమనే ఫలం వల్ల కలిగిన శక్తి చేత ఛేదించుకొని, అంటే దేహం కలగడానికి కారణమైన అవిద్యా బీజాన్ని నిర్వీర్యం చేయడం ద్వారా దేహాన్ని నశింపచేసుకొని అని అభిప్రాయం. **ఊర్ధ్వః** పరమాత్మ స్వరూపుడై **ఉత్క్రమ్య** క్రింది ప్రపంచ స్థితిని దాటుకొని జ్ఞానమైనట్టి వెలుగుగా దోషరహితమైన సర్వాత్మభావాన్ని పొందిన వాడై **అముష్మిన్** ముందు చెప్పిన అజరం-అమరం-అమృతం-అభయం అయినటువంటిదీ, సర్వాన్ని తెలిసినదీ, పూర్వాపరాలు లేనిదీ (కారణ కార్య భేదాలు లేనిదీ), లోపల-బయట అనే తేడా లేనిదీ, పరమ జ్ఞానమనే అమృతం ఒక్కటే సారంగా కలిగినదీ అయిన **స్వర్గే లోకే** తన ఆత్మయందే తన స్వరూపంలోనే **సర్వాన్ కామాన్ ఆప్త్వా** ఆత్మజ్ఞానం వల్ల పూర్వమే జీవించియుండగనే కోరికలు తీరిన వాడైనందున **అమృతః సమభవత్** అమృతుడు అవుతాడు. ఫలితమూ మరియు ఉదాహరణతో సహా చెప్పి ఆత్మజ్ఞానోపదేశం పూర్తి అయింది అనే సూచనగా **సమభవత్** అని రెండు మార్లు చెప్పారు.

.. ఇది శ్రీమత్ పరమహంసపరివ్రాజకాచార్యులైన శ్రీ గోవింద భగవత్పూజ్యపాదుల వారి శిష్యులైన శ్రీమత్ శంకరభగత్పాదుల వారిచే చేయబడిన ఐతరేయోపనిషత్తులోని ద్వితీయ అధ్యాయ భాష్యానికి తెలుగు అనువాదం ..

తృతీయః అధ్యాయః

పంచమః ఖండః

<u>శంకరుల భాష్యం</u>

బ్రహ్మవిద్యాసాధనకృతసర్వాత్మభావఫలావాప్తిం వామదేవాద్యాచార్యపరంపరయా పారంపర్య శ్రుత్యావద్యోత్యమానాం బ్రహ్మవిత్పరిషద్యత్యంతప్రసిద్ధాం ఉపలభమానా ముముక్షవో బ్రాహ్మణా అధునాతనాః బ్రహ్మ జిజ్ఞాసవః అనిత్యాత్సాధ్యసాధనలక్షణాత్సంసారాత్ ఆ జీవభావాద్వ్యావివృత్సవో విచారయంతః అన్యోన్యం పృచ్ఛంతి. కథం? —

<u>శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం</u>

బ్రహ్మవిద్యను అభ్యసించి తద్వారా సకలమూ తానే అనే సర్వాత్మభావాన్ని ఫలితంగా పొందడమనేది గురు-శిష్య సంప్రదాయంలో వామదేవుడు మొదలైన ఆచార్యులనుండి పరంపరగా వస్తోంది అని పారంపర్య శ్రుతి తెలియచెప్తోంది. ఈ విషయం బ్రహ్మవేత్తల సముదాయంలో ఎంతో ప్రసిద్ధమైనది. అధునాతన కాలంలో దీనిని (ఈ సర్వాత్మ భావాన్ని) పొందాలనుకొనే మోక్షేచ్ఛ కలిగిన బ్రాహ్మణులు అంటే బ్రహ్మయందు జిజ్ఞాస కలిగినవారు, సాధ్య-సాధన లక్షణం కలిగిన అశాశ్వతమైన సంసారం నుండి అంటే జీవభావాన్నుండి విడివడాలని కోరుకొంటూ ఆ మార్గంలో విచారణ చేస్తున్నవారై ఒకరిని ఒకరు ఇలా ప్రశ్నించుకొంటున్నారు. ఏమని (ప్రశ్నించుకొంటున్నారంటే) ?

ఓం|

కోఽయమాత్మేతి వయముపాస్మహే కతరః స ఆత్మా యేన వా పశ్యతి యేన వా శృణోతి యేన వా గంధానాజిఘ్రతి యేన వా వాచం వ్యాకరోతి యేన వా స్వాదు చాస్వాదు చ విజానాతి ||

|| 3.1.1 ||

ఓం. మనం ఉపాసించే ఈ ఆత్మ అనేది ఏది? ఈ రెండింటిలో ఏది ఆత్మ? ఏదైతే చూస్తుందో లేదా ఏదైతే వింటుందో లేదా ఏదైతే వాసనను గ్రహిస్తుందో లేదా ఏదైతే మాట్లాడుతుందో లేదా ఏది రుచిని అరుచిని తెలుసుకొంటుందో అది ఆత్మయా?

<u>శంకరుల భాష్యం</u>

యమాత్మానం అయమాత్మా ఇతి సాక్షాత్ వయముపాస్మహే కః స ఆత్మేతి ; యం చాత్మానమయమాత్మేతి సాక్షాదుపాసీనో వామదేవః అమృతః సమభవత్ ; తమేవ వయముప్యుపాస్మహే కో ను ఖలు స ఆత్మేతి ఏవం జిజ్ఞాసాపూర్వమన్యోన్యం పృచ్ఛతాం అతిక్రాంతవిశేషవిషయశ్రుతిసంస్కారజనితా స్మృతిరజాయత — తం 'ప్రపదాభ్యాం ప్రాపద్యత

బ్రహ్మేమం పురుషం’ ‘స ఏతమేవ సీమానం విదార్య ఏతయా ద్వారా ప్రాపద్యత’ ఏతమేవ పురుషం ద్వే బ్రహ్మణీ ఇతరేతరప్రాతికూల్యేన ప్రతిపన్నే — ఇతి . తే చాస్య పిండస్యాత్మభూతే . తయోరన్యతర ఆత్మోపాస్యో భవితుమర్హతి . యోఽత్రోపాస్యః, కతరః స ఆత్మా ఇతి విశేషనిర్ధారణార్థం పునరన్యోన్యం పప్రచ్ఛుర్విచారయంతః . పునస్తేషాం విచారయతాం విశేషవిచారణాస్పదవిషయా మతిరభూత్ . కథం ? ద్వే వస్తునీ అస్మిన్పిండే ఉపలభ్యేతే — అనేకభేదభిన్నేన కరణేన యేనోపలభతే, యశ్చైక ఉపలభతే, కరణాంతరోపలబ్ధివిషయస్మృతిప్రతిసంధానాత్ . తత్ర న తావత్ యేనోపలభతే, స ఆత్మా భవితుమర్హతి . కేన పునరుపలభత ఇతి, ఉచ్యతే — యేన వా చక్షుర్భూతేన రూపం పశ్యతి, యేన వా శృణోతి శ్రోత్రభూతేన శబ్దం , యేన వా ఘ్రాణభూతేన గంధానాజిఘ్రతి, యేన వా వాక్కరణభూతేన వాచం నామాత్మికాం వ్యాకరోతి గౌరశ్వ ఇత్యేవమాద్యాం , సాధ్వసాధ్వీతి చ, యేన వా జిహ్వాభూతేన స్వాదు చ అస్వాదు చ విజానాతీతి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

దేనినైతే **అయమ్ ఆత్మా** ‘ఇది ఆత్మ’ అని సాక్షాత్తుగా **వయమ్ ఉపాస్మహే** మేము ఉపాసిస్తున్నామో అది **కః** ఏమిటి? దేనిని సాక్షాత్తుగా ‘ఇది ఆత్మ’ అని వామదేవుడు ఉపాసించి అమృతుడైనాడో ఆ దానినే (ఆ ఆత్మనే) మేము కూడా ఉపాసిస్తున్నాము. నిజానికి ఆ ఆత్మ ఏమిటి? ఈ విధంగా జిజ్ఞాసపూర్వకంగా ఒకరినొకరు తర్కించుకొనగా, వారి ఇంతకు పూర్వం శ్రుతి ప్రత్యేకించి చెప్పిన (రెండు) విషయాలు జ్ఞప్తిలో మెదిలాయి. అవేమంటే, ‘బ్రహ్మ (హిరణ్యగర్భుడు) ఈ పురుషుడిని రెండు పాదాగ్రాల ద్వారా ప్రవేశించాడు’ [‘ప్రపదాభ్యాం ప్రాపద్యత బ్రహ్మేమం పురుషం’ (ఐ.ఆ. 2-1-4)]; ‘ఈ హద్దును చీల్చి ఆ ద్వారం గుండా ప్రవేశించాడు’ [‘స ఏతమేవ సీమానం విదార్య ఏతయా ద్వారా ప్రాపద్యత’ (ఐ.ఉ. 1-3-12)] అని ఈ విధంగా రెండు బ్రహ్మలు (అపర బ్రహ్మ మరియు పర బ్రహ్మ) పురుషునిలో ఒకదానికొకటి వ్యతిరేకమైన దిశలలో ప్రవేశించాయి అని (పూర్వం చెప్పిన రెండు విషయాలు గుర్తుకు వచ్చాయి). అందుచేత అవి ఆ పురుష పిండానికి ఆత్మలుగా ఏర్పడినాయి. ఆ రెండింటిలో ఏదో ఒకటి ఆత్మగా ఉపాసించదగియున్నది. ఆ రెండింటిలో ఉపాసించదగిన ఆత్మ ఏది అని ప్రత్యేకించి నిర్ణయించుకోవడానికే, వారిలో వారు ప్రశ్నించుకొని విచారణ చేస్తున్నారు. అలా విచారణ చేస్తున్న వారికి మరలా విచారించదగిన మరొక ప్రత్యేక విషయం మనసులో ఉత్పన్నమైంది. అది ఎట్లా? ఈ పిండంలో రెండు తత్త్వాలు అనుభవానికి వస్తున్నాయి. ఏది అనేక భేదాలతో వివిధ ఇంద్రియాలుగా పరిణమించి అనుభవాలను కలిగిస్తుందో అదీ, మరొకటి ఇంద్రియాల ద్వారా కలిగే విషయాల గురించిన జ్ఞాపకంతో అనుసంధానమై అనుభవాలను పొందుతుందో అదీ. వాటిలో ఏదైతే అనుభవాలను కలిగిస్తోందో అది ఆత్మ కావడానికి వీలు లేదు. మరైతే అనుభవాలను పొందేది ఏదో చెప్తున్నారు. **యేన వా** ఏది కన్నుగా పరిణమించి **పశ్యతి** రూపాన్ని చూస్తుందో, **యేన వా శృణోతి** ఏది చెవిగా పరిణమించి శబ్దాన్ని వింటుందో, **యేన వా గన్ధానాజిఘ్రతి** ఏది ఘ్రాణంగా పరిణమించి వాసనను గ్రహిస్తుందో, **యేన వా** ఏది వాగింద్రియంగా పరిణమించి **వాచమ్ వ్యాకరోతి** ఆవు, గుఱ్ఱం మొదలైన పేర్లను మరియు మంచిది మంచిది అనే వాక్కులను పలుకుతుందో, **యేన వా** ఏది జిహ్వగా పరిణమించి రుచిని అరుచిని కూడా **విజానాతి** తెలుసుకుంటుందో అది (అనుభవాలను పొందేది అదే).

యదేతద్ధృదయం మనశ్చైతత్ | సంజ్ఞానమాజ్ఞానం విజ్ఞానం ప్రజ్ఞానం మేధా దృష్టిర్ధృతిర్మతిర్మనీషా జూతిః స్మృతిః సంకల్పః క్రతురసుః కామో వశ ఇతి | సర్వాణ్యేవైతాని ప్రజ్ఞానస్య నామధేయాని భవంతి || || 3.1.2 ||

అది ఈ హృదయం (అంటే బుద్ధి) మరియు మనసు. అదియే చైతన్యం, ఈశ్వరత్వం, విశిష్టమైన జ్ఞానం, ప్రకృష్టమైన జ్ఞానం, ధారణ, దృష్టి, స్థిరత్వం, అనుభవించగల సామర్థ్యం, వివేచనా శక్తి, మానసిక దుర్బలత్వం, జ్ఞాపక శక్తి, సంకల్పించడం, కార్యనిర్వహణా సామర్థ్యం, కోరిక, వశత్వం అనే ఇవన్నీ ఆ ప్రజ్ఞానం యొక్క నామధేయాలు.

<u>శంకరుల భాష్యం</u>

కిం పునస్తదేకమనేకధా భిన్నం కరణమితి, ఉచ్యతే . యదుక్తం పురస్తాత్ ప్రజానాం రేతో హృదయం హృదయస్య రేతో మనః మనసా సృష్టా ఆపశ్చ వరుణశ్చ హృదయాన్మనో మనసశ్చంద్రమాః, తదేవైతద్ధృదయం మనశ్చ, ఏకమేవ తదనేకధా . ఏతేనాంతఃకరణేనైకేన చక్షుర్భూతేన రూపం పశ్యతి, శ్రోత్రభూతేన శృణోతి, ఘ్రాణభూతేన జిఘ్రతి, వాగ్భూతేన వదతి, జిహ్వాభూతేన రసయతి, స్వేనైవ వికల్పనారూపేణ మనసా సంకల్పయతి, హృదయరూపేణాధ్యవస్యతి . తస్మాత్సర్వకరణవిషయవ్యాపారకమేకమిదం కరణం సర్వోపలబ్ధ్యర్థముపలబ్ధుః . తథా చ కౌషీతకినాం 'ప్రజ్ఞయా వాచం సమారుహ్య వాచా సర్వాణి నామాన్యాప్నోతి ప్రజ్ఞయా చక్షుః సమారుహ్య చక్షుషా సర్వాణి రూపాణ్యాప్నోతి' (కౌ. ఉ. 3 . 6) ఇత్యాది . వాజసనేయకే చ — 'మనసా హ్యేవ పశ్యతి మనసా శృణోతి హృదయేన హి రూపాణి విజానాతి' (బృ. ఉ. 1 . 5 . 3) ఇత్యాది . తస్మాద్ధృదయమనోవాచ్యస్య సర్వోపలబ్ధికరణత్వం ప్రసిద్ధం . తదాత్మకశ్చ ప్రాణః 'యో వై ప్రాణః, సా ప్రజ్ఞా యా వై ప్రజ్ఞా స ప్రాణః' (కౌ. ఉ. 3 . 3) ఇతి హి బ్రాహ్మణం . కరణసంహతిరూపశ్చ ప్రాణ ఇత్యవోచామ ప్రాణసంవాదాదౌ . తస్మాద్యత్పద్భ్యాం ప్రాపద్యత, తద్బ్రహ్మ తదుపలబ్ధురుపలబ్ధికరణత్వేన గుణభూతత్వాన్నైవ తద్వస్తు బ్రహ్మ ఉపాస్య ఆత్మా భవితుమర్హతి . పారిశేష్యాద్యస్యోపలబ్ధురుపలబ్ధ్యర్థా ఏతస్య హృదయమనోరూపస్య కరణస్య వృత్తయో వక్ష్యమాణాః, స ఉపలబ్ధా ఉపాస్య ఆత్మా నోఽస్మాకం భవితుమర్హతీతి నిశ్చయం కృతవంతః . తదంతఃకరణోపాధిస్థస్యోపలబ్ధుః ప్రజ్ఞానరూపస్య బ్రహ్మణ ఉపలబ్ధ్యర్థా యా అంతఃకరణవృత్తయో బాహ్యాంతర్వర్తివిషయవిషయాః, తా ఇమా ఉచ్యంతే — సంజ్ఞానం సంజ్ఞప్తిః చేతనభావః ; ఆజ్ఞానం ఆజ్ఞప్తిః ఈశ్వరభావః ; విజ్ఞానం కలాదిపరిజ్ఞానం ; ప్రజ్ఞానం ప్రజ్ఞప్తిః ప్రజ్ఞతా ; మేధా గ్రంథధారణసామర్థ్యం ; దృష్టిః ఇంద్రియద్వారా సర్వవిషయోపలబ్ధిః ; ధృతిః ధారణం అవసన్నానాం శరీరేంద్రియాణాం యయోత్తంభనం భవతి ; 'ధృత్యా శరీరముద్వహంతి' ఇతి హి వదంతి ; మతిః మననం ; మనీషా తత్ర స్వాతంత్ర్యం ; జూతిః చేతసో రుజాదిదుఃఖిత్వభావః ; స్మృతిః స్మరణం ; సంకల్పః శుక్లకృష్ణాదిభావేన సంకల్పనం రూపాదీనాం ; క్రతుః అధ్యవసాయః ; అసుః ప్రాణనాదిజీవనక్రియానిమిత్తా వృత్తిః ; కామః అసంనిహితవిషయాకాంక్షా తృష్ణా ; వశః స్త్రీవ్యతికరాద్యభిలాషః ; ఇత్యేవమాద్యా అంతఃకరణవృత్తయః ఉపలబ్ధురుపలబ్ధ్యర్థత్వాచ్ఛుద్ధప్రజ్ఞానరూపస్య బ్రహ్మణ ఉపాధిభూతాస్తదుపాధిజనితగుణనామధేయాని సంజ్ఞానాదీని సర్వాణ్యేవైతాని ప్రజ్ఞప్తిమాత్రస్య ప్రజ్ఞానస్య నామధేయాని భవంతి, న స్వతః సాక్షాత్ . తథా చోక్తం 'ప్రాణన్నేవ ప్రాణో నామ భవతి' (బృ. ఉ. 1 . 4 . 7) ఇత్యాది ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

మరైతే, అనేకంగా వేర్వేరు ఇంద్రియాలుగా పరిణమించిన ఆ ఒకటి ఏమిటి అన్న దానికి ఇలా సమాధానం ఇవ్వబడుతోంది.

ఏదైతే పూర్వం 'ప్రాణుల సారం హృదయం, హృదయానికి సారం మనసు' ['ప్రజానామ్ రేతో హృదయమ్ హృదయస్య రేతో మనః' (ఐ.ఆ. 2-1-3)] అనీ, 'మనసు చేత జలం, వరుణుడు సృష్టించ బడినారు' ['మనసా సృష్టా ఆపశ్చ వరుణశ్చ' (ఐ.ఆ. 2-1-7)] అనీ, 'హృదయం నుండి మనసు, మనసు నుండి చంద్రుడు' ['హృదయాన్మనో మనసశ్చన్ద్రమా (ఐ.ఉ. 1-1-4)] అనీ **యత్** ఏదైతే చెప్పబడిందో, **ఏతత్ హృదయం మనః చ** అదియే ఈ హృదయం మరియు మనసు. {బుద్ధి-మనసు అని ముందు చెప్పియున్నదే నీవు అడిగిన తత్త్వం. ప్రాణం అనబడే ఈ తత్త్వం వివిధ రూపాలను పొందుతుంది. అది పాదాగ్రం ద్వారా ప్రవేశించగా, బ్రహ్మము శీర్షాగ్రం ద్వారా ప్రవేశిస్తుంది. – స్వామి గంభీరానంద} ఒకటే అయినా అనేకంగా పరిమిస్తుంది. ఒకటే అయిన ఈ అంతఃకరణమే కన్నుగా రూపాన్ని చూస్తుంది, చెవిగా శబ్దాన్ని వింటుంది, ముక్కుగా వాసనను గ్రహిస్తుంది, జిహ్వగా రుచిని తెలుసుకొంటుంది, ఈ అంతఃకరణమే తనదే అయిన మరోరూపంగా మనసులో ఆలోచనను చేస్తుంది, బుద్ధిగా నిర్ణయాలను చేస్తుంది. అందువలన, ఈ ఒక్క అంతఃకరణమే సకల ఇంద్రియ వృత్తులతో సర్వాన్ని తెలుసుకొనుకొనే ఆత్మకు తెలియజేసే సాధనం. ఈ విధాన్నే కౌషీతకంలో 'ప్రకృష్టమైన జ్ఞానం చేత వాక్కును అధిష్టించి సకలమైన నామాలను పొందుతుంది..... చక్షువులను అధిష్టించి సకల రూపాలను పొందుతుంది' ['ప్రజ్ఞయా వాచం సమారుహ్య వాచా సర్వాణి నామాన్యాప్నోతి ..... ప్రజ్ఞయా చక్షుః సమారుహ్య చక్షుషా సర్వాణి రూపాణ్యాప్నోతి' (కౌ.ఉ. 3-6)] అనీ మరియు వాజసనేయంలో కూడా 'ఈ విధంగా మనసే చూస్తుంది, వింటుంది. బుద్ధిచే రూపాలను తెలుసుకొంటుంది.' ['మనసా హ్యేవ పశ్యతి మనసా శృణోతి హృదయేన హి రూపాణి విజానాతి' (బృ.ఉ. 1-5-3)] అనీ చెప్పారు. {బుద్ధి వాగింద్రియంగా, వాక్కు పదాలుగా పరిణమిస్తుంది. అధ్యారోపణం వల్ల ఆత్మ కూడా ఆయా రూపాలను పొందినట్లు అనిపిస్తుంది కాని వాస్తవానికి అది కేవలం వాటిని ప్రకాశింపచేసేది మాత్రమే. – స్వామి గంభీరానంద} అందువలన, బుద్ధి (హృదయం)-మనసు అన్నవి సకలమైన అనుభవాలను పొందేందుకు సాధనాలన్నది సుప్రసిద్ధమైన విషయం. 'ఏది ప్రాణమో అదియే ప్రజ్ఞ, ఏది ప్రజ్ఞయో అదియే ప్రాణం' ['యో వై ప్రాణః, సా ప్రజ్ఞా యా వై ప్రజ్ఞా స ప్రాణః' (కౌ.ఉ. 3-3)'] అని కౌషీతకి బ్రాహ్మణం చెప్పింది కాబట్టి, వీటి రెండింటిని (అంటే బుద్ధి-మనసు రెండింటిని) కలిగియున్నది ప్రాణమే. ప్రాణమనగా ఇంద్రియాల సముదాయ రూపమేనని ప్రాణ సంవాదం మొదలైన సందర్భాలలో (బృ.ఉ. 1-3, 4-1-7; ప్ర.ఉ. 2) చెప్పియున్నారు. అందువలన, ఏదైతే పాదముల ద్వారా ప్రవేశించిందో అది, అనుభవాలను పొందే దానికి అనుభవాలను అందించే సాధనరూపమై, గుణాలతో కూడియున్నందు చేత, ఆ అపరబ్రహ్మ ఆత్మగా ఉపాసించదగినది కాదు. ఇక చివరగా, అనుభవికి అనుభవాలను అందించే బుద్ధి-మనసుల రూపమైన సాధనాల యొక్క వ్యవహారాలు ఏవైతే చెప్పబడి ఉన్నాయో, ఆ అనుభవాలను పొందే అనుభవియైన (సాక్షియైన) ఆత్మయే మాకు ఉపాసించదగినది అనే నిశ్చయాన్ని వారు చేసుకొన్నారు. {బ్రహ్మము గుర్తించబడే విషయమూ కాదు మరియు గుణాలున్నదీ కాదు కనుక, దానిని ఒక వస్తువుగా అనుభవించడం సాధ్యంకాదు. అయితే, వస్తువుగా కాకుండా, మానసిక స్థితులకు సాక్షిగా మాత్రం దానిని అనుభవానికి తెచ్చుకోవచ్చు. - ఆనందగిరి}. ఆ అంతఃకరణమనే

ఉపాధిలో స్థితిని కలిగిన, ప్రజ్ఞానమే (జ్ఞాన ప్రకాశ రూపమైన చైతన్యమే) స్వరూపంగా కలిగిన బ్రహ్మముచేత సాక్షిమాత్రంగా అనుభవానికి తేవడం కోసం, ఏ అంతఃకరణ వృత్తులచే బాహ్య-అంతర విషయాలు గ్రహించబడుతున్నాయో, వాటిని చెప్తున్నారు. **సంజ్ఞానమ్** చేతనత్వం, ఎఱుక; **ఆజ్ఞానమ్** ఆజ్ఞాపత్వం, ఈశ్వరత్వం; **విజ్ఞానమ్** కళల పరిజ్ఞానమ్; **ప్రజ్ఞానమ్** ప్రజ్ఞత్వం, ప్రకృష్టమైన జ్ఞానం; **మేధా** గ్రంథ ధారణ సామర్థ్యం; **దృష్టిః** ఇంద్రియాల ద్వారా సకల విషయాలను గ్రహించడం; **ధృతిః** స్థైర్యం, దేహేంద్రియాల సామర్థ్యం సన్నగిల్లగా వాటిని ఉత్సాహపరచేది. 'ధృతిచేత శరీరం నిలబడుతుంది' ['ధృత్యాశరీరముద్వహంతి'] అని అన్నారు. **మతిః** మననం, ఆలోచించడం; **మనీషా** స్వతంత్రంగా ఆలోచించడం; **జూతిః** రోగాదుల వల్ల కలిగే మానసిక దౌర్బల్యం; **స్మృతిః** స్మరించడం; **సంకల్పః** తెలుపు-నలుపు వంటి వాటిలాగా రూపం మొదలైన వాటిని నిర్ధారణ చేయడం; **కృతుః** నిశ్చయానికి రావడం; **అసుః** ప్రాణం మొదలుగాగల జీవన క్రియల నిమిత్తమై వ్యవహరించడం; **కామః** అందుబాటులో లేని విషయాలను కావలనుకోవడం, అంటే కోరిక; **వశః** స్త్రీసాంగత్యం మొదలైనవాటి పట్ల అభిలాష; ఇటువంటివన్నీ అంతఃకరణం యొక్క వృత్తులు. ఈ సాధనాలన్నీ అనుభవాలను పొందే వాని కోసం అంటే అనుభవి కొరకు కాబట్టి, అటువంటి శుద్ధమైన చైతన్య స్వరూపమైన బ్రహ్మకు ఈ సంజ్ఞానం, ఆజ్ఞానం మొదలైనవన్నీ ఉపాధుల రూపంలో ఆ ఉపాధి నుండి జనించిన నామధేయాలే. **సర్వాణి ఏవ ఏతాని** సకలమైన ఇవన్నీయే **ప్రజ్ఞానస్య** శుద్ధ చైతన్యం యొక్క **నామధేయాని భవంతి** పేర్లే అవుతున్నాయి. అంతే కాని, స్వయంగా సాక్షాత్తుగా అవి చైతన్యం కాదు. ఈ విషయాన్నే 'ప్రాణక్రియలో ప్రాణమనే పేరు కలిగి ఉంటుంది' ['ప్రాణన్నేవ ప్రాణో నామ భవతి' (బృ.ఉ. 1-4-7)] వంటి శ్రుతి వాక్యాలు చెప్తున్నాయి.

ఏష బ్రహ్మైష ఇన్ద్ర ఏష ప్రజాపతిరేతే సర్వే దేవా ఇమాని చ పఞ్చ మహాభూతాని పృథివీ వాయురాకాశ ఆపో జ్యోతీగ్ంషీత్యేతానీమాని చ క్షుద్రమిశ్రాణీవ | బీజానీతరాణి చేతరాణి చాణ్డజాని చ జారుజాని చ స్వేదజాని చోద్భిజ్జాని చాశ్వా గావః పురుషా హస్తినో యత్కిఞ్చేదం ప్రాణి జఙ్గమం చ పతత్రి చ యచ్చ స్థావరమ్ | సర్వం తత్ప్రజ్ఞానేత్రం ప్రజ్ఞానే ప్రతిష్ఠితం ప్రజ్ఞానేత్రో లోకః ప్రజ్ఞా ప్రతిష్ఠా ప్రజ్ఞానం బ్రహ్మ || || 3.1.3 ||

ఇదియే (అపర) బ్రహ్మ. ఇదియే ఇంద్రుడు. ఇదియే ప్రజాపతి. ఇదియే సకల దేవతలు మరియు ఇదియే పంచ మహాభూతాలైన పృథివి, వాయువు, ఆకాశం, జలం, అగ్ని. ఇదియే మిగిలినవాటికి కారణరూపాలైన చిన్నవీ పెద్దవీ జీవులన్నీ. మరియు ఇతర అండజములు (గ్రుడ్డునుండి పుట్టేవి), జారుజములు (గర్భం నుండి పుట్టేవి), స్వేదజములు (నీటినుండి పుట్టేవి), ఉద్భిజములు (భూమినుండి పుట్టేవి). అంటే గుఱ్ఱములు, పశువులు, మానవులు, ఏనుగుల వంటి కదిలే లేదా ఎగిరే ప్రాణులు మరియు స్థావరములు (కదలని చెట్లు మొదలైనవి) అన్నీ. సకలమునకూ ఆ శుద్ధ చైతన్యమే మూల కారణం, సకలమూ ఆ శుద్ధ

చైతన్యమందే ప్రతిష్ఠితమై ఉన్నది, జగత్తు అంతా ఆ శుద్ధచైతన్యం చేతనే నియత్రించబడుతోంది, ఆ శుద్ధ చైతన్యమే (జగత్తునకు) ఆశ్రయం. ఆ శుద్ధ చైతన్యమే బ్రహ్మ.

శంకరుల భాష్యం

స ఏషః ప్రజ్ఞానరూప ఆత్మా బ్రహ్మ అపరం సర్వశరీరస్థః ప్రాణః ప్రజ్ఞాత్మా అంతఃకరణోపాధిష్వనుప్రవిష్టో జలభేదగతసూర్యప్రతిబింబవత్ హిరణ్యగర్భః ప్రాణః ప్రజ్ఞాత్మా . ఏష ఏవ ఇంద్రః గుణాత్ , దేవరాజో వా . ఏష ప్రజాపతిః యః ప్రథమజః శరీరీ ; యతో ముఖాదినిర్భేదద్వారేణాగ్న్యాదయో లోకపాలా జాతాః, స ప్రజాపతిరేష ఏవ . యేఽపి ఏతే అగ్న్యాదయః సర్వే దేవా ఏష ఏవ . ఇమాని చ సర్వశరీరోపాదానభూతాని పంచ పృథివ్యాదీని మహాభూతాని అన్నాన్నాదత్వలక్షణాని ఏతాని . కించ, ఇమాని చ క్షుద్రమిశ్రాణి క్షుద్రైరల్పకైర్మిశ్రాణి, ఇవశబ్దః అనర్థకః, సర్పాదీని . బీజాని కారణాని ఇతరాణి చేతరాణి చ ద్వైరాశ్యేన నిర్దిశ్యమానాని . కాని తాని ? ఉచ్యంతే — అండజాని పక్ష్యాదీని, జారుజాని జరాయుజాని మనుష్యాదీని, స్వేదజాని యూకాదీని, ఉద్భిజ్జాని చ వృక్షాదీని . అశ్వాః గావః పురుషాః హస్తినః అన్యచ్చ యత్కించేదం ప్రాణి . కిం తత్ ? జంగమం యచ్చలతి పద్భ్యాం గచ్ఛతి ; యచ్చ పతత్రి ఆకాశేన పతనశీలం ; యచ్చ స్థావరం అచలం ; సర్వం తత్ అశేషతః ప్రజ్ఞానేత్రం , ప్రజ్ఞప్తిః ప్రజ్ఞా, తచ్చ బ్రహ్మైవ, నీయతేఽనేనేతి నేత్రం , ప్రజ్ఞా నేత్రం యస్య తదిదం ప్రజ్ఞానేత్రం ; ప్రజ్ఞానే బ్రహ్మణ్యుత్పత్తిస్థితిలయకాలేషు ప్రతిష్ఠితం , ప్రజ్ఞాశ్రయమిత్యర్థః . ప్రజ్ఞానేత్రో లోకః పూర్వవత్ ; ప్రజ్ఞాచక్షుర్వా సర్వ ఏవ లోకః . ప్రజ్ఞా ప్రతిష్ఠా సర్వస్య జగతః . తస్మాత్ ప్రజ్ఞానం బ్రహ్మ . తదేతత్ప్రత్యస్తమితసర్వోపాధివిశేషం సత్ నిరంజనం నిర్మలం నిష్క్రియం శాంతం ఏకం అద్వయం 'నేతి నేతి' (బృ. ఉ. 3 . 9 . 26) ఇతి సర్వవిశేషాపోహసంవేద్యం సర్వశబ్దప్రత్యయాగోచరం తదత్యంతవిశుద్ధప్రజ్ఞోపాధిసంబంధేన సర్వజ్ఞమీశ్వరం సర్వసాధారణావ్యాకృతజగద్బీజప్రవర్తకం నియంతృత్వాదంతర్యామిసంజ్ఞం భవతి . తదేవ వ్యాకృతజగద్బీజభూతబుద్ధ్యాత్మాభిమానలక్షణం హిరణ్యగర్భసంజ్ఞం భవతి . తదేవ అంతరండోద్భూతప్రథమశరీరోపాధిమత్ విరాట్ప్రజాపతిసంజ్ఞం భవతి . తదుద్భూతాగ్న్యాద్యుపాధిమత్ దేవతాసంజ్ఞం భవతి . తథా విశేషశరీరోపాధిష్వపి బ్రహ్మాదిస్తంబపర్యంతేషు తత్తన్నామరూపలాభో బ్రహ్మణః . తదేవైకం సర్వోపాధిభేదభిన్నం సర్వైః ప్రాణిభిస్తార్కికైశ్చ సర్వప్రకారేణ జ్ఞాయతే వికల్ప్యతే చ అనేకధా . 'ఏతమేకే వదంత్యగ్నిం మనుమన్యే ప్రజాపతిం . ఇంద్రమేకేఽపరే ప్రాణమపరే బ్రహ్మ శాశ్వతం' (మను. 12 . 123) ఇత్యాద్యా స్మృతిః ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఏషః ఇది, అంటే శుద్ధ చైతన్యమే రూపంగా గల ఆత్మయే **బ్రహ్మ** అపర బ్రహ్మ, సకల దేహాలలోని ప్రాణం (క్రియాశక్తి కలిగినట్టిది) మరియు ఆత్మ చేతనల (జ్ఞానశక్తి కలిగినట్టిది) యొక్క సమిష్టిరూపమై వాటి అంతఃకరణాలనే పరిమిత ఉపాధులలో, వివిధ జలాలలో ప్రవేశించిన సూర్యుని ప్రతిబింబం లాగా, ప్రవేశించినట్టి హిరణ్యగర్భుడు అనబడే ప్రాణము మరియు ఆత్మచైతన్యం. **ఇదియే ఇన్ద్రః** ఇదియే ఇంద్రుడు, గుణాలను బట్టి ఇంద్రుడు అని అనబడిన వాడు. (ఈ ఇంద్రుని గురించి ఉపనిషత్తులోని 1-3-13 మరియు 1-3-14 మంత్రాలలో వివరంగా ప్రస్తావించబడింది). లేదా ఇంద్రుడు అనగా దేవతలకు ప్రభువు. **ఏషః ప్రజాపతిః** ఇదియే ప్రజాపతి మొదటగా దేహాన్ని కలిగిన విరాట్ స్వరూపం. దేని నుండి అగ్ని మొదలైన లోకపాలకులు ముఖం మొదలైన చీలికల ద్వారా జనించారో అదియే ఈ ప్రజాపతి. వీరు కూడా, అంటే ఈ అగ్ని మొదలైన సకల దేవతలు కూడా, ఇదియే (ఈ శుద్ధ చైతన్యమే). **చ** మరియు **ఇమాని పఞ్చ**

మహాభూతాని వేటిచేత సకల దేహాలు నిర్మించబడినాయో, అంటే అన్నము-అన్నాన్ని తినడం అనే లక్షణాలు కలిగిన పంచ మహాభూతాలైన **ఏతాని** ఈ **పృథివీ వాయుః ఆకాశః ఆపః జ్యోతీంష్** భూమి-వాయువు-ఆకాశం-నీరు-అగ్ని, **చ** మరియు **ఇమాని** ఈ **క్షుద్రమిశ్రాణి ఇవ** చిన్న చిన్న ప్రాణులతో కలిపి. ఇక్కడ **ఇవ** అన్న పదానికి అర్థం లేదు. **ఇతరాణి చ ఇతరాణి** ద్వయంగా (జంటగా) నిర్దేశించబడే ఇతరమైన వాటికి **బీజాని** ఇవి బీజములు (మిగిలినవాటికి కారణాలు). ఏమిటవో చెప్తున్నారు. **అణ్డజాని** గుడ్డునుండి పుట్టే పక్షులు, **జారుజాని** గర్భంనుండి పుట్టే మానవులు, **స్వేదజాని** తేమనుండి పుట్టే క్రిమికీటకాలు, **ఉద్భిజాని** భూమినుండి పుట్టే చెట్లు మొదలైనవి, **అశ్వాః** గుఱ్ఱములు, **గావః** పశువులు, **పురుషాః** మానవులు **హస్తినః** ఏనుగులు **యత్ కిమ్ చ ఇదమ్** మరియు జీవించే ప్రాణులేవైతే ఉన్నాయో అవన్నీ. ఏమిటవి ? **జఙ్గమమ్** కదిలేవి, కాళ్ళపై నడిచేవి, **చ పతత్రి** మరియు ఆకాశంలో ఎగిరేవి **యత్ చ స్థావరమ్** ఏవైతే కదలకుండా ఉన్నాయో అవి. **సర్వమ్ తత్** ఏవీ మిగలకుండా అవన్నీ **ప్రజ్ఞానేత్రమ్** చైతన్యం చేతనే ఏర్పడినవి. 'ప్రజ్ఞా' అనగా చైతన్యం అనగా అది బ్రహ్మయే, 'నేత్రమ్' అనగా మొత్తాన్ని నడిపించేది. అందువలన, నియంత్రించే చైతన్యమే 'ప్రజ్ఞానేత్రమ్'. **ప్రజ్ఞానే** ఉత్పత్తి-స్థితి-లయ కాలాలలో బ్రహ్మయందే **ప్రతిష్ఠితమ్** నిలిచియున్నది. అంటే చైతన్యమే ఆశ్రయం అని అభిప్రాయం. **ప్రజ్ఞానేత్రః లోకః** చైతన్యమే జగత్తును నియంత్రించేది అని పూర్వం చెప్పినట్లుగానే తీసుకోవాలి. లేదా లోకానికి చైతన్యమే కన్ను అని కూడా గ్రహించవచ్చు. **ప్రజ్ఞా ప్రతిష్ఠా** సకల జగత్తుకు చైతన్యమే ఆధారం. అందువలన, **ప్రజ్ఞానమ్ బ్రహ్మ** చైతన్యమే బ్రహ్మ.

సకలమైన ఉపాధి ప్రత్యేకతలను త్రోసిపుచ్చగా, ఎట్టి మాలిన్యంలేని, నిర్మలమైన, క్రియా రహితమైన, శాంతమైన, ఏకమైన, రెండవది లేనిదిగా మిగిలినది ఇదియే (చైతన్యమే బ్రహ్మయే). 'ఇది కాదు, ఇది కాదు' ['నేతి నేతి' (బృ.ఉ. 3-9-26)] అంటూ సమస్త విశిష్టతలను ఉపసంహరించగా తెలియబడుతూ, సకల వాక్కు రూపాలకూ గోచరం కానట్టిది ఆ చైతన్య బ్రహ్మయే. అదియే, ఆ చైతన్య బ్రహ్మయే, అత్యంత విశుద్ధమైన చైతన్యమనే ఉపాధితో సంబంధం కలిగి. సర్వ సాధారణంగా విస్తరించిన జగత్తునకు బీజంగా ప్రవర్తిల్లేది అయినందున సర్వజ్ఞత్వమూ మరియు జగత్తుకు అంతర్యామిగా ఉండి నియంత్రిస్తున్నందున ఈశ్వరత్వమూ కలిగినది అవుతోంది. అదియే, ఆ చైతన్య బ్రహ్మయే, వ్యాప్తిచెందిన జగత్తునకు బీజం వంటి బుద్ధి తానే అనే అభిమానం కలిగిన, హిరణ్యగర్భునిగా సూచించబడే తత్త్వం. అదియే, ఆ చైతన్య బ్రహ్మయే, లోపల అండరూపంగా మొట్టమొదటగా దేహమనే పరిమిత ఉపాధిని పొందిన విరాట్ ప్రజాపతిగా ఉన్నది. అదియే, ఆ చైతన్య బ్రహ్మయే, అగ్ని మొదలుగా గల ఉపాధులను పొందినదై దేవతలుగా ఏర్పడింది. ఆ విధంగా ఆ చైతన్య బ్రహ్మయే, బ్రహ్మము నుండి గడ్డిపోచ వరకూ వివిధమైన దేహ ఉపాధుల ద్వారా ఆయా నామరూపాలను పొందుతుంది. ఆ ఒక్కదానినే, సమస్త ఉపాధి భేదాలకు విభిన్నమైనదిగా, తార్కికులతో సహా సకల జీవులు అన్ని విధాలుగా కూడా ఆలోచన చేసి తెలుసుకొంటున్నారు. ఈ విషయాన్నే 'ఈ ఒక్క దానినే అగ్ని అనీ, మనువు అనీ, ప్రజాపతి అనీ అంటారు. కొందరు దీనినే ఇంద్రుడనీ, ప్రాణమనీ, అపర బ్రహ్మ అనీ, మరి ఇతరులు శాశ్వతమైన బ్రహ్మ అనీ అంటారు' ['ఏతమేకే వదంత్యగ్నిం మనుమన్యే ప్రజాపతిం. ఇంద్రమేకేఽపరే ప్రాణమపరే బ్రహ్మ శాశ్వతం' (మను. 12-123)] అని మనుస్మృతి ప్రకటిస్తోంది.

స ఏతేన ప్రజ్ఞేనాత్మనాస్మాల్లోకా దుత్క్రమ్యాముష్మిన్స్వర్గే లోకే సర్వాన్కామా నాప్త్వామృతః సమభవత్సమభవత్ | **|| 3.1.4 ||**

.. ఇతి పంచమః ఖండః ..

అతడు (వామదేవుడు) ఈ శుద్ధ చైతన్యమైన ఆత్మచే ఇహలోకాన్ని విడిచి పరమైన స్వర్గలోకాన్ని చేరి, సకల కోరికలు తీరినవాడై అమృతుడు అయ్యాడు, అయ్యాడు.

శంకరుల భాష్యం

స వామదేవోఽన్యో వా ఏవం యథోక్తం బ్రహ్మ వేద ప్రజ్ఞేనాత్మనా, యేనైవ ప్రజ్ఞేన ఆత్మనా పూర్వే విద్వాంసోఽమృతా అభూవన్ తథా అయమపి విద్వాన్ ఏతేనైవ ప్రజ్ఞేన ఆత్మనా అస్మాత్ లోకాత్ ఉత్క్రమ్యేత్యాది వ్యాఖ్యాతం . అస్మాల్లోకాదుత్క్రమ్య అముష్మిన్ స్వర్గే లోకే సర్వాన్కామాన్ ఆప్త్వా అమృతః సమభవత్సమభవదిత్యోమితి ..

.. ఇతి పంచమఖండభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

సః అతడు అంటే వామదేవుడు లేదా ఇతరులు ఎవరైనా, ఈ చెప్పిన విధంగా బ్రహ్మమును శుద్ధ చైతన్యంగా తెలుసుకొన్నవారు, పూర్వం విద్వాంసులు ఏ శుద్ధ చైతన్యమైన ఆత్మచేత అమృతులు అయ్యారో ఆ విధంగానే, ఈ విద్వాంసుడు కూడా **ఏతేన ఏవ ప్రజ్ఞేన ఆత్మనా** ఈ శుద్ధచైతన్యమైన ఆత్మతో తాదాత్మ్యత్వాన్ని పొందటం చేతనే **అస్మాత్ లోకాత్ ఉత్క్రమ్య** ఇహలోకంనుండి పైకిలేచి (ఇలా ఇహలోకం నుండి నిష్క్రమించే క్రమం 2-1-6వ మంత్రంలో చెప్పబడినట్లుగా గ్రహించాలి), **అముష్మిన్ స్వర్గే లోకే** పరమైన స్వర్గలోకంలో **సర్వాన్ కామాన్ ఆప్త్వా** సకల కోరికలు తీరినవాడై **అమృతః సమభవత్** అమృతుడు (మరణ రహితుడు) అయ్యాడు, **సమభవత్** (మరణ రహితుడు) అయ్యాడు.

.. ఇది శ్రీమత్ పరమహంసపరివ్రాజకాచార్యులైన శ్రీ గోవింద భగవత్పూజ్యపాదుల వారి శిష్యులైన శ్రీమత్ శంకరభగవత్పాదుల వారిచే చేయబడిన ఐతరేయోపనిషత్తు భాష్యానికి తెలుగు అనువాదం సమాప్తం ..

ఓమ్. వాఙ్మే మనసి ప్రతిష్ఠితా మనో మే వాచి ప్రతిష్ఠతమావిరావీర్మ ఏధి వేదస్య మ అణీస్థశ్రుతం మే మా ప్రహాసీరనేనాధీతేనాహోరాత్రాన్ సందధామ్యృతం వదిష్యామి సత్యం వదిష్యామి తన్మామవతు తద్వక్తారమవతు. అవతు మామవతు వక్తారమ్. అవతు వక్తారమ్.

.. ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ..

.. ఓం తత్ సత్ ..